## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME -25

### విషయసూచిక


**బైబిలు - దేవుని గ్రంథము**

బైబిలు నిజమా?...................... 10

బైబిల్ సారాంశము........... 14

పూర్వము వ్రాయబడినవన్నియు 20

**దేవుడు - దైవలక్షణములు**

దేవుడున్నాడు!... 26

దేవుడు సర్వాంతర్యామి, సర్వజ్ఞాని.... 28

నీవు దేవుని చేత పిలువబడ్డావా?....... 32

**క్రైస్తవ రుజువులు**

డిజైనా లేక ఏక్సిడెంటా?............ 34

తమతమజాతి ప్రకారము............ 35

**క్రైస్తవ్యము - రక్షణ**

సుంకరియైన మత్తయి 37

నిజక్రైస్తవ్యము యేమికాదు?............ 39

బిడ్డలను యేసు నొద్దకు తీసికొనిరండి........... 41

తాము చిరకాలము జీవించెదమన్నట్లు..........? 43

**క్రియలో క్రైస్తవ్యము**

మీ దేవుని సన్నిధిని కనబడుటకు ఇప్పుడే సిద్ధపడుడి 45

నేనున్నాను నన్నుపంపుము........ 46

సంతోషానికి సూత్రము............ 48

ఒక క్రొత్తజీవితము............ 51

విచిత్ర పరిస్థితులు........ 52
క్రీస్తుతో కూడ లేపబడినవారు....... 54
సీతి యావత్తు జరిగించుటకు 56
జీవితము విలువైనదా?...... 58
తమ్మును తాము అప్పగించుకొనిరి..... 60
నేను దీనిని చేసియుంటిని..... 62
సహోదరులు ఐక్యత కలిగి నివసించుట........ 65

సంఘము

అభివృద్ధిజెందుచున్న సంఘలక్షణములు....... 67
యేసుక్రీస్తు స్థాపించిన సంఘము.... 69
ఎఫెసులోని సంఘ పెద్దలకు హెచ్చరిక..... 71
ఆత్మీయ బలాఢ్యులు.... 73

క్రీస్తు బోధ :

అనుకూల సమయము.... 75
ఏదిమంచిదో మనమెట్లు చెప్పగలము?.... 76
రాజరికములో మనసోదరులు ......... 79

ప్రత్యేకాంశములు


మృతుడైన వాడు మాట్లాడుట........... 82
పూజ్యుడు................. 90

ప్రసంగ వేదిక :

యేసు నరావతారమెత్తిన దేవుడు.... 84

**Editorials:**

Nothing Else Matters 3
Do you Want Heaven the Easy Way? 5
Mechanics of Preaching 7



# Nothing Else Matters

**Byron Nicholes**
*Editor*

Speaking words of wisdom and truth is not limited to those who have acquired advanced degrees from the most prestigious universities of the world. Such words are not necessarily the product of the minds of folks who have achieved notable success in extremely difficult types of endeavors. Wise statemets are not even limited to mature adults --- occasionally we are amazed by the wisdom that comes forth from some who are very young, not yet even adolescents.

Now, let's narrow the field somewhat. Is it not true that even wise observations and assessments in the realm of religion are uttered at times by people who are not deep students of the Bible? Many of us have likely heard or read words of great religious significance from the mouth or pen of folks who are not even Christians, either by choice or through lack of biblical konwledge.

Please consider some words of great spiritual importance from one of these seemingly unlikely sources. In so doing, a little bit of background information is needed. One of the better-known names in missionary work is that of E. Stanley Jones. Mr. Jones was renowned for his efforts over many years to evangelize the Hindu nation of india. While not being able to endorse the doctrine that Jones preached, one can surely admire his commitment to do and teach that which he thought to be right. On one particular occasion Mr. Jones was teaching a group of Hindus about Jesus Christ. As Hindus, they had not had much, if any, exposure to the existence or purpose of Jesus. After hearing Mr. Jones Speak very favorably about Jesus and how that Jesus is the only means of salvation for mankind, one very perceptive Hindu man said to the preacher, "If what you are telling us about this Jesus is not true, it doesn't matter; but if what you are telling us is true, nothing else matters!

This unbeliever caught on in a hurry - he saw immediately that Jesus was either a fraud or was

fantastic. He could see that if Christianity is valid, everything else must be deemed as insignificant by comparison. He quickly realized that if Jesus really is the Savior, to not be with Him, or for Him, would be the same as being against Him, to be in opposition to Him (Matthew 12:30). This perceptive Hindu had no difficulty in understanding, the message from Jesus, " He who finds his life will lose it, and he who loses his life for my sake will find it" (Matthew 10:39). He could see that unless Jesus proved to be a counterfeit, His followers must put Him first; they must make the success of his mission in this world their greatest priority.


While it is not known whether Mr. Jones explicitly drew attention to and expounded upon the words of Jesus in John 14:6, the response from the man in the audience certainly would lend credence to the possibility that he heard the preacher place special emphasis on the assertion of Jesus, " I am the way, the truth, and the life. No one comes to the father except throught Me," To seriously contemplate that claim could indeed lead one to fervently respond with the affirmation that nothing else matters at all, if the claims about and by Jesus are based on fact, and are thus accurate.

We are Christ's church. It would appear that we whole-heartedly believe Jesus really is all that He claimed to be. As his individual follower we wear Christ's name, and as His collective followers, the church, we similarly acknowledge His ownership and headship in the name the church wears. However, the question confronts us, " Are we to the point spiritually that nothing else really matters when it comes to establishing and maintaining our priorities in life?".

Peter forcefully declared to a throng of Jews, " Therefore let all the house of Israel know assuredly that God has made this Jesus, whom you crucified, both Lord and Christ" (Acts 2:36). This profound assertion underscores for us the fact that since Jesus is the Lord, we then are but servants, being subject to His direction and will. Surely this knowledge should greatly impact our attitude and actions as His people.

We must be willing to acknowledge the fact that truth is truth, regardless of who says it. While it is not the prevailing practice of those who do not believe in God, or those whose lives are full of wickedness, to speak words of truth and wisdom, it still occurs from time to time. With this in mind, are we prepared to let a Hindu man, one who certainly is not a follower of Jesus Christ, teach us something that we should already know, be preaching, and be practicing?

The Lord's church should be declaring in word and in deed that "nothing else matters" in comparison with putting Jesus Christ first in all things.



# Do You Want Heaven the Easy Way?

***Jerry Bates***

Do you want Heaven the easy way? Most of us would readily answer "YES" to that question. We do want to reach Heaven one day, and we do not want to sacrifice much for it either. It is like the story of a brash, energetic young man eager to reach the top in the business world. He went to a well known millionaire businessman and asked him the first reason for his success. Without hesitation the businessman answered, " Hard work." After a lengthy pause the young man asked, "What is the second reason?"

Satan tried to lure Jesus with success the easy way. In Matthew 4, we read of the three temptations of Jesus. Those three temptation might be summarized by saying that Satan was offering Jesus instant success, instant glamour, and instant gratification at no cost. Jesus would not have to go to the cross to receive the praise and honor of men.

The disciples were also looking for the easy way. In Matthew 16:18, Jesus asked His disciples, "Who do men say that I, the Son of man, am?" Peter enthusiastically answered in verse 16, " you are the Christ, the son of the living God." Then Jesus changed the subject. In verse 21, we find that He began to tell His disciple that He must suffer many things and eventually be killed. Peter did not like that at all. He took Jesus to the side and rebuked Him. Imagine that! After boldly confessing that Jesus was the Son of God (which also meant that Jesus was Deity), Peter now thinks he can give God advice. He said, " Far be it from you, Lord; this shall not happen to You!" Jesus responded with some of the harshest words that we find Him ever speaking. " Get behind Me, Satan! You are an offense to me, for you are not mindful of things of God, but the things of men."

Jesus made it clear that the path to Heaven is not easy. Yes, Jesus paved the way; however, He never said that following that way would

be easy. In fact, he plainly declared that the opposite is true. He promised His apostles that the world would hate them (John 15:18-20). He assures us that as His followers we must expect to encounter opposition, just as the world has always opposed God's prophets. Jesus said in Matthew 16:24, " If anyone desires to come after me, let him deny himself, and take up his cross, and follow Me." Self-denial is not easy, and certainly taking up one's cross is not easy.

Yet, many churches are trying to give you Heaven the easy way. A friend of mine, David French, who is now a missionary in Zambia, asked me one day serveral months ago, " Is the church a cruise ship or is it a batleship?" Obviously, there is abig difference between the two. A cruise ship is designed for the pleasure of its passengers. It offers them beautiful surroundings, never-ending food and entertainment options, and makes few demands upon its customers. The passenger is certainly never required to sacrifice. The battleship is quite different. The battleship is made of hard, steel armor. The comfort and enjoyment of its crew are not hight on the list of priorities. Sacrifice is often required and expected if its mission of destroying the enemy is to be achieved.

Many churches are trying to be like a cruise ship. They offer beautiful buildings filled with all the comforts one could ever want. Little sacrifice and commitment are required. The worship services are designed to make you feel good about yourself, your life, and your relationship with God. The sermons are always very positive, with little or no mention of sin and self-denial. Condemnation of anyone's lifestyle or beliefs will certainly never be found. Love is the operative word.

We are in a spiritual battle with spiritual foes of darkness. We know that nations will never win a physical war with a navy composed of cruise ships, and the same is true spiritually, We will never be able to win our spiritual warfare in a cruise ship church. After suffering much in his life, Paul assured the young man Timothy, " you therefore must endure hardship as a good soldier of Jesus Christ" (2 Timothy 2:3). As much as we would like to believe it, there is no easy way to Heaven. We must be willing to suffer and sacrifice just as Christ has sacrificed even more for us. It may not be easy, but it will certainly be worth the effort. Paul by inspiration assures us of that fact (1 Corinthians 2:9; Romans 8:18). Do you believe it?

# The Mechanics of Preaching : Word Choice

***Louis Rushmore***



Words are the primary vehicle of communication. especially for preaching. " How then shall they call on him in whom they have not believed? and how shall they believe in him of whom they have not heard? and how shall they hear without a preacher?... so then faith cometh by hearing. and hearing by the word of God" (Romans 10:14,17). It is clear, though, that preaching involves more than simply reading Scripture; Philip's explanation of Isaiah 53 to the Ethipian treasurer obviously included words beyond reading Scripture, forasmuch as he evidently taught the treasurer about baptism (Acts 8:30-36). We must, therefore, choose carefully the unispired words that we combine with the inspired word of God as we preach and teach one another. Following are some suggestions concerning the mechanics of preaching, especially as it pertains to the choice of words for communicating the word of God to our fellow man.

### FIRST

**Choose language that is befitting the mention of God or holy things in the same breath.** Certainly, there is a way of expressing oneself in words that is vulgar and profane under any circumstances, the type of language that ought never to roll off of the tongue of a child of God (Ephesians 4:29; Colossians 3:8). Yet, other profane language is not dignified enought to be associated with conveying God's Word (e.g., slang or flippant references to God or holy things). Almighty God and His inspired Word deserve reverential treatment (Hebrews 12 :28). " God is greatly to be feared in the assembly of the saints. and to be had in reverence of all them that are about him" (Psalm 89:7).

### SECOND

**Choose language that does not run the risk of**



**relegating the Word of God to a level on par with fairy -tales and myth.** For instance, avoid using the word "story" to describe events in the Word of God (e.g., Bible stories, the story of the great flood, etc.), beacause though the word "story" can mean "narrative," "account" or "chronicle," the word "story" can also mean " fairytale", "yarn", "tale", and " legend". We should make word choices that do not run the risk of leading the hearers to associate the Word of God (or something within it) with the same category of literature from which we may have learned about Santa Claus, Little Red Riding Hood, the tortoise and the hare, the three pigs or Aesop's Fables. Some uninspired stories may teach admirable lessons and illustrate moral truths that we need to learn, but they cannot compare to the inspired Word of God.

THIRD

**Avoid punctuation preaching with words like " I think" or " I believe".** What any of us think or believe is inconsequential compared to what God throught His inspired word communicated to us. We need to tell those before whom we stand teaching the word of God what God thinks through what He has caused to be recorded in the Bible for mankind to embrace and practice. Emphasize, rather, book, chapter and verse or the occasions of " thus saith the Lord" that appear upon the pages of inspiration. " If any man speak. let him speak as the oracles of God; if any man minister. let him do it as of the

ability which God giveth: that God in all things may be glorified through Jesus Christ, to whom be praise and dominion for ever and ever. Amen" (1 Peter 4:11).

## FOURTH

**Choose words that best express the divine message with clarity and brevity.** Especially radio or television speakers and writers constricted by meager space limitations must make every word count, avoiding unnecessary words that do not add to but rather detract from the process of successful communication. The type of self-discipline a radio or television speaker or a writer limited to a maximum number of words must adopt would enhance the preparation and presentation of sermons and teaching lessons, too. Choose declarative statements that are calculated to have the greatest impact on the comprehension of one's auditors; avoid the frequent use of passive sentences and contractions.

## FIFTH

**The use of descriptive languages can clarify the words with which sermons convey God's message.** Short of being unnessarily wordy, a few carefully selected modifiers can enrich the transmission of a message by making it more interesting and painting word pictures (e.g., adjectives modify nouns and adverbs modify verbs). In addition, modifiers can concisely refine the definition of words. For instance, any of the adjectives " salt", ' stagnant", "fresh", "deep", etc. before the noun " water" define water in a way - and briefly- that without a modifier ( or more wordy descriptions) is not possible.

Words are the building blocks or communication from one person to another (as well as from God to mankind through the Bible). A careful selection of the words with which one conveys God's message to his fellow man contributes to comprehension. Comprehension or understanding must precede application of God's Word to one's life. Life eternal for any or us depends upon implementing the Word of God in one's life. " He that is of God heareth God's words....." (John 8:47). ".... It is written. Man shall not live by bread alone, but by every word that proceedeth out of the mouth of God' (Matthew 4:4), " Then Simon peter answered him. Lord, to whoom shall we go? thou hast the words of eternal life" (John 6:68).

# బైబిలు నిజమా?

## (Is the Bible True?)

- Geroge D. Hoff

"ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగా పలికిరి" (2 పేతురు 1:21).

**నేను బైబిలును నమ్ముదును**

బైబిలును విశ్వాసము వలన నేనంగీకరింతును. నేను మరణానంతరము జీవించుదునని అది బోధించుచున్నది. నేనొక శ్రేష్టమైన గృమమునకు వెళ్లదలచుకొంటిని, నాకంటె ముందు వెళ్ళిపోయిన మిత్రులను, బంధువులను కలిసికొనవలెనని నేననుకొనుచుంటిని. బైబిలు నిజమని నా చిన్న తనమునుండి నాకు బోధింపబడినది. గతంలో యున్న గొప్ప పురుషులు బైబిలును అంగీకరించిరి. దానిని నమ్మ కుండుటకంటే, నమ్ముటయే సులువు.

**నేను దేవుని నమ్ముదును**

నాస్తికత్వము నిరూపింప బడలేదు. దేవుడు లేడని తెలిసికొనుటకు ఒకడు సమస్తమును ఎరిగియుండవలెను. దేవుని యందు నమ్మిక యుంచుట చాల యోగ్యమైనది. దేవుడు లేడని నమ్ముట చాల అయోగ్యమైనది. ఆయన ఉనికిని గూర్చి ఈ విశ్వమే సాక్ష్యమిచ్చుచున్నది. ప్రతియిల్లును ఏదైనా ఒకనిచే నిర్మింపబడియున్నది. గడియారమును తయారు చేసిన జ్ఞాని అంటూ ఒకడున్నాడు. దేవుడు చేసిన వాటిని బట్టి దేవుని గూర్చి మన మెరుగుదుము. ఆకారమును. ప్రకృతిని మరియు ఒక పసిబిడ్డ ముఖమును ఒకసారి తిలకించి దేవుని పరికించుము. దీనియంతటి వెనుక ఒక గొప్ప నమూనాకారుడు ( Designer), సాంకేతిక విజ్ఞాన కోవిదుడు ఉన్నాడు. ఇట్టి విశ్వాసము లేకపోతే దీని గత్యంతరము ఏమిటి? నిరీక్షణ శూన్యము. జీవించుటకు గల లక్ష్యము సున్న. అది ఎంత భయంకరమైన నిర్జీవమైన దృశ్యమో!

దేవుని చూపించు, నేను నమ్ముదును అనిచెప్పుచు కొందరు వాదించుదురు. నీ మెదడు చూపించు, అప్పుడు నీకు కొంత మెదడున్నదని నమ్ముదును! గాలిని చూపించు అపుడు దానిని నమ్ముదును, మహాత్మగాంధిని చూపించు అప్పుడాయన జీవించాడని

నేను నమ్మెదను, మనము ప్రాణాల్ని గాక దాని ఫలములను చూచుచున్నాము. అట్లే నీ మెదడు యొక్కయు, గాలి యొక్కయు, గాంధి యొక్కయు పనిని మనము చూడగల్గుచున్నాము. దేవుడు చేసిన వాటిని బట్టి మనమాయనను చూడగల్గుదుము. ఆయన ఉనికిని గూర్చిన ఋజువులను ప్రతిచోట మనము చూచుచున్నాము.


కాలారంభము నుండి నిత్యత్వము వరకు బైబిలు మన మార్గదర్శియై యున్నది (కీర్త 119:105). అది ఎన్నడు నాశనము గావించబడదు (మత్తయి 24:35). ప్రతి సత్కార్యమునకు అది సంపూర్ణమైయున్నది (2 తిమో 3:16). అది దేవుని నుండి కలిగినది (హెబ్రీ 1:1,2). అది మానవుని ఆద్యంతము లను, అతని కృషిని, గమ్యమును బయలు పరచుచున్నది. మరో గ్రంథమేదియు వీటిని బయలు పరచలేదు. అది కాల పరీక్షలను జయించినది. వోల్‌టయర్, పేయిన్, ఇంగెరుసాల్ లాంటి వ్యక్తులు దానిని నాశనము చేయబూని విఫలులైరి.

బైబిలు 40 మంది లేఖకులచే 1600 సంవత్సరములలో వ్రాయ బడెను. అది ఒకే సంపుటియైనను దానిలో 39 పుస్తకములు గల పాత నిబంధన, 27 పుస్తకములు గల క్రొత్త నిబంధన యున్నది. దాని లేఖకులలో రాజులు, గొల్లలు, సైనికులు, జాలరులు, వ్యవసాయకులు కలరు. అది రాజ భవనములలోను, గొల్లల గుడారముల లోను, చెరసాల గదులలోను వ్రాయ బడెను. బైబిలు లేఖకులు అందున్న వ్యక్తుల మంచి చెడులను రెంటిని గూర్చి తెలియ చేసిరి. అబ్రహాము, నోవహు, దావీదు, మోషే, పేతురులాంటి వారిని గూర్చి ఉదాహరణగా ఆలోచించుము. ఆయావ్యక్తులలో ఎన్ని వ్యత్యాసము లున్నను బైబిలు అంతయు ఒకే గ్రంథమై యున్నది. దానిలో స్వవిరుద్ధ సంగతులేమీ లేవు.

దాని నైతిక ప్రభావము దేశ దేశాలకు ప్రబలియున్నది. నాగరికత వయనించవలసిన త్రోవను అది చూపించినది. మానవ స్వాతంత్ర్యము నకు మద్దతు ఈయబడినది. కృషియే గౌరవమనే సంగతి గుర్తించబడినది. కళా సాహిత్యములు, విద్య మొదలగునవి విస్తరించబడెను. దీనియంతటికిని తప్పక ఒక కారణముండ వలెను. అదేమంటే బైబిలు దేవుని నుండి కలిగెను!!!

బైబిలు రక్షణ సంకల్పమును బయలు పరచుచున్నది.

"మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానము కలిగెను. ఆదాము నందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింప బడుదురు" (1కొరింథీ 15:21-22). అది ఏదేను నుండి పరదైసు వరకు



చెప్పబడుచున్న కథ. అది కథలన్నిటి కంటే ప్రఖ్యాతి గాంచినట్టిది. అది మర్త్యుడగు మానవుడు ముందెన్నడు విననట్టి గొప్ప వర్తమానము. క్రీస్తురక్తము ఇమిడియున్న ఈ కథలో మానవుడు రక్షింపబడవలెనంటే విశ్వాస ముంచ వలెనని (యోహా 8:24), మారుమనస్సు పొందవలెనని (లూకా 13:3), క్రీస్తును ఒప్పుకొనవలెనని (రోమా 10 :10), మరియు బాప్తిస్మము పొందవలెనని బయలు పరచబడియున్నది. (అ.కా. 2:38)

## తీర్పుతీర్చు స్థాయి అది

"మరియు గొప్పవారేమి కొద్ది వారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని: అప్పుడు గ్రంథములు విప్పబడెను. మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంథముల యందు వ్రాయబడి యున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రక 20:11,12). ఆ దినమందు ఒక్కొక్కరి పేరు పిలువబడు చుండగా మనందరము అక్కడ యుందుము. ఇప్పుడు బైబిలులో ఏమి వ్రాయబడియున్నదో అప్పుడు కూడా అదే వ్రాయబడి యుండును. దాని పరిశుద్ధ ఆజ్ఞలయెడల మనకున్న భావమును బట్టి మనందరి నిత్యగమ్యము నిర్ణయించ బడును.

బైబిలు దాగలి వంటిది. గత సాయం సమయమున కంసాలవాని గుమ్మము దగ్గరనుండి వెళ్ళుచు వాని దాగలి నుండి వచ్చు ధ్వనిని వింటిని.

లోపలికి తొంగి చూచి అనేక సంవత్సర ముల కాలము నుండి వాడబడి అరిగిపోయిన సుత్తెలు నేలమీద పడి యుండుట చూచితిని. 'ఇన్ని సుత్తెలను పడగొట్టుటలకు నీవు ఎన్ని దాగళ్ళు (anvils) వినియోగించితివి? యని నేనతనిని అడిగితిని'. 'ఒకే ఒక్కటి! దాగలి సుత్తెలను అరుగగొట్టి పడగొట్టును కదా' యని అతడు ప్రశ్నించు చూపుతో జవాబిచ్చెను. అట్లే దేవుని వాక్యమనే దాగలిపై సందేహశీలురి దెబ్బలు తరములబడి పడుచునే చున్నవి. పడుచున్న దెబ్బల శబ్దము వినబడుచున్నను, దాగలికి హాని యేమియును కలుగలేదు. గాని సుత్తెలు పడిపోయెను అని నేనను కొంటిని".

బైబిలులో...

బైబిలులో దేవుని చిత్తము, మానవుని స్థితి, రక్షణ మార్గము, పాపుల నాశనము, విశ్వాసుల సంతోషము బయలు పరచబడి యున్నవి. దాని బోధ పరిశుద్ధ మైనది. ధర్మవిధులు బద్ధమైనవి. దాని చరిత్రలు యదార్థములు, దాని నిర్ణయములు స్థిరములు. జ్ఞానివగుటకు దానిని చదువుము, సురక్షితుడవగుటకు దానిని విశ్వసించుము. పరిశుద్ధుడ వగుటకు దానిని పాటించుము. నిన్ను నడిపించుటకు దానిలో వెలుగు, పోషించుటకు ఆహారము, సంతోష పెట్టుటకు ఆదరణము ఉన్నది. అది ప్రయాణీకుని మార్గదర్శి, యాత్రికుని దండము, నావికుని దిక్సూచి, సైనికుని ఖడ్గము, క్రైస్తవుని రాజశాసనము. దానిలో పరలోకము తెరువబడెను. నరక ద్వారములు కను పరచబడెను. క్రీస్తుదాని గొప్ప అంశము, మన మేలు దాని సంకల్పము మరియు దేవుని మహిమయే దాని ధ్యేయము. అది మన మనస్సులో నింపబడవలెను, హృదయమును ఏలవలెను. మన పాదములను నడిపించవలెను.

దానిని నెమ్మదిగా, జాగ్రత్తగా, ప్రార్థన పూర్వకముగా చదువుము. అది సంపదలగని, ఆత్మకు ఆరోగ్యము, ఆనంద నది. అది ఇక్కడ ఈ జీవితంలో నీకీయ బడినది. తీర్పులో తెరువబడును మరియు నిత్యము స్థిరముగా యుండును. దానిలో అత్యున్నతమైన బాధ్యత, అత్యుత్తమ పరిశ్రమకు ఫలితము ఇమిడియున్నవి. మరియు దాని విషయములను అలక్ష్యము చేయువాని నది ఖండించుచున్నది.


– జార్జి డిహాఫ్.



# బైబిల్ యొక్క సారాంశము

## (Summary of the Bible)

- Ronnie Gootam



బైబిల్ దేవుని వాక్యమై యున్నది. పరిశుద్ధ గ్రంధమై వున్నది. మన తెలుగుభాషలో బైబిల్ సాధారణంగా పాత నిబంధనలో 787 పేజీలు, క్రొత్త నిబంధనలో 242 పేజీలు కలవు. అన్నియు దేవుని మాటలే, దేవుని వాక్యము యొక్క సారాంశము ఏమిటి?

**1. మానవుడు దేవుని సృష్టి అయ్యి వున్నాడు**

ఆది. 1:1లో చూచినట్లయితే "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని చెప్పబడి వున్నది. అలాగే, ఆది 2:7లో "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని మనకు కనబడతాయి. ఈ రెండు వచనాలలో దేవుడు మానవుని చేసిన పద్ధతి తెలియబడుతుంది. అటువలనే రెండో సంగతి బైబిలును పరిశీలించి తెలుసుకుందాము. అది ఏమిటి అనగా?

**2. మానవుడు చేసిన పాపము, దాని వలన వచ్చిన అనుగ్రహము, దేవుని**

ఉగ్రత, మానవుని శాపము.

ఏ) మానవుడు చేసిన పాపము :

మనము ఆది 3:6లో మానవుడు చేసిన పాపము మనకు తెలియబడతాది "స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైన దియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను; అతడుకూడ తినెను".

బి) దేవుని అనుగ్రహము :

మానవుడు చేసిన పాపమునకు దేవునికి ఆగ్రహము కలిగి, పాపమునకు కారణం అయిన సర్పమును సాతానును శపించిన్నట్టు మనము చూడవచ్చును. ఆది 3:14-15 వచనాలలో "అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువులన్నిటిలోను నీవు శపించబడినదావై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకుదినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను". ఈ రెండు వచనాలను పరిశీలించినట్లయితే దేవుడు మానవుని ఎంతగా ప్రేమించెనో తెలుస్తుంది. దేవుడు మానవుని శపించక ముందు రక్షకుని వాగ్దానము చేసి యున్నారు.

సి) దేవుని ఉగ్రత :

తదుపరి దేవుడు ఆదాముహవ్వల కిచ్చిన శాపము మనకు కనబడుతుంది. అది, ఆది 3-16-19 " ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను. ఆయన ఆదాముతో నీవు నీ భార్య మాట విని తినినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడి యున్నది. ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును. పొలములోని పంట తిందువు. నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను".

**3. మానవాళి కొరకు రక్షకుడు పుట్టెను, ఇహలోకములో జీవించెను, మరణించెను, తిరిగి లేపబడలెను.**

దేవుడు ఆదికాండములో చేసినటు వంటి వాగ్దానమును పాతనిబంధనలో ఎన్నో ప్రవచనాలు ఇచ్చియున్నాడు. ముఖ్యముగా మనము బైబిల్‌లోని వాక్యములను చదువుకుంటే, రక్షకుడు పుట్టబోతున్న ప్రదేశము గురించి చేసిన ప్రవచనము చదువుకోవచ్చును. మీకా 5:2 వచనములో ఇలా చెప్పుతున్నారు: దేవుడు, "బేత్లెహేము ఎఫ్రాతా, యూదా

వారి కుటుంబములలో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను."

అటులనే మనము బైబిల్‌లో ఇంకా రక్షకుని గుర్తించడానికి చేసిన ప్రవచనములు చూసినప్పుడు దేవుడు ప్రవక్తయైన యెషయాకు తెలియజేసిన ప్రవచనములలో కొన్ని తెలియబడతాయి యెషయా 35:4-8లో "తత్తరిల్లు హృదయులతో ఇట్లనుడి, భయపడక ధైర్యముగా ఉండుడి, ప్రతిదండన చేయుటకై మీ దేవుడు వచ్చుచున్నాడు. ప్రతి దండనను దేవుడు చేయదగిన ప్రతీకారమును ఆయన చేయును. ఆయన వచ్చితానే మిమ్మును రక్షించును. గ్రుడ్డివారి కన్నులు తెరవబడును. చెవిటివారి చెవులు విప్పబడును కుంటివాడు దుప్పివలె గంతులు వేయును మూగవాని నాలుకపాడును. అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలుపారును ఎండ మావులు మడుగులను ఎండిన భూమిలో నీటి బుగ్గలు పుట్టును నక్కలు పండుకొనిన వాటి ఉనికిపట్టులో జమ్మును తుంగ గడ్డియు మేతయు పుట్టును. అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును. అది పరిశుద్ధమార్గ మనబడును. అది అపవిత్రులు పోకూడని మార్గము. అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును. మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు".

ఎ) రక్షకుని జననం :

మత్తయి వ్రాసిన సువార్త లో దావీదు వంశావళిలో వున్న మరియకు యేసుక్రీస్తు జన్మించాడు అని తెలుస్తుంది. ఇంకా మనము మత్తయి 2:1లో మనకు యేసుక్రీస్తు పుట్టిన ప్రదేశము బేత్లెహేము అని మనకు ఋజువు తెలుస్తుంది. ఆ వచనము మీకా 5:2లో చెప్పబడిన ప్రవచనం యొక్క ప్రతీఫలం అని తెలుసుకొనవచ్చును.

బి) రక్షకుని జీవనం :

అలా జన్మించిన యేసు పెరిగి పెద్దవాడాయెను. లూకా 2:52 "యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయందును మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను" యేసు ఎన్నో అద్భుతాలు చేసేను. యోహాను 21:25, "యేసు చేసిన కార్యములు అనేకములు కలవు. వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది". అపొస్తులుడైన పేతురు అపొ.కా 2:23లో చెప్పిన సంగతులు చూడవచ్చును. "ఇశ్రాయేలీయువారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను

సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను. ఇది మీరే యెరుగుదురు".

**సి) రక్షకుని మరణం :**

అలా జన్మించిన యేసుక్రీస్తు సిలువ మరణము పొందెను. అది మనకు అపొ.కా. 2:24లో చూస్తే తెలుసుకొన వచ్చును. "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించిచంపితిరి".

**డి) రక్షకుని పునరుత్థానము :**

అలా జీవించి, మరణించిన యేసు దైవ సంకల్పంచొప్పున తిరిగి లేపబడెను. అపొ.కా. 2:25 "మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను".

**4. రక్షణ మార్గము, దేవుని సంఘము ఏర్పాటు :**

యెషయా 35:8లో దేవుడు, ఇలా చెప్తున్నారు, "అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును. అది పరిశుద్ధ మార్గమనబడును. అది అపవిత్రులు పోకూడని మార్గము. అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును, మూఢు లైనను దానిలో నడుచుచు త్రోవను తప్పక యుందురు". ఈ వచనము బట్టి మనకు మానవుల రక్షణ కొరకు దేవుడు చేసిన నిత్య సంకల్పము తెలియబడు తుంది. దానిని బైబిల్ మాటలలో "పరిశుద్ధుల మార్గము" అనబడును. దానినే మనము రక్షణ మార్గము అని ప్రకటించుచూ వుంటాము. అది అయిదు సంగతులతో కూడినట్టిది.

**ఎ) సత్య సువార్త వినుట :**

రోమా 10:17లో అపొస్తులుడైన పౌలు ఇలా చెప్పియున్నాడు, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును". ఇది మనుష్యుల రక్షణ మార్గములో మొదటి మెట్టు అయ్యి వున్నది.

**బి) వాక్యమును విశ్వసించుట :**

అలావినిన దేవుని మాటలను విశ్వసించుట వలన రక్షణ మార్గములో రెండోవ మెట్టు చేరుకోగలము. హెబ్రీ 11:6లో ఇలా చెప్పబడెను. " విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను గదా".

**సి) మారుమనస్సు పొందుట :**

సత్యవాక్యమును విని దానిని విశ్వసించి మారుమనస్సు పొందవలెను. లూకా 13:3లో "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే

నశింతురు" అని చెప్పబడివున్నది. ఇది మూడవ మెట్టు అయ్యివున్నది.

**డి) నోటితో ఒప్పుకొనుట :**

రోమా 10:10 వచనములో అపొస్తులుడైన పౌలు రోమా సంఘస్థులకు రాస్తు ఈ విధముగా చెప్పియున్నాడు. "ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. తదుపరి నాలుగోవ మెట్టు తెలియబడుతుంది.

**ఇ) బాప్తిస్మము పొందుట – క్రీస్తు సంఘములో చేరుట :**

మార్కు 16:16లో "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్షవిధింపబడును." ఈ వచనము నుంచి మనకు బాప్తిస్మము యొక్క ఆవశ్యకత తెలియబడతాది. అటులనే మనము అపొ.కా 2:37-38లో చూచినప్పుడు, "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" అని తెలియబడుతుంది. అలాగే అపొ.కా 2:47 వచనములో బాప్తిస్మము పొందిన వారిని సంఘముతో చేర్చుకొన్నట్టు మనము చూడవచ్చును. "ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో (సంఘముతో) చేర్చుచుండెను". ఆ రోజే దేవుని సంఘము, క్రీస్తు సంఘము స్థాపించబడిన దినము. ఈ మెట్టు రక్షణ మార్గములో అయిదవది.

**ఎఫ్) అంతము వరకు నమ్మకముగా ఉండుట :**

సత్యసువార్త విని, నమ్మి, మారుమనస్సు పొంది, నోటితో ఒప్పుకొని, బాప్తిస్మము పొంది, దేవుడు ఏర్పాటు చేసిన పరిశుద్ధుల మార్గములో అనగా దేవుని సంఘములో చేర్చబడినవారు, ఆయన శిష్యుల ద్వారా అపొస్తులుల ద్వారా ఇచ్చిన క్రొత్త నిబంధన ప్రకారము అంతము వరకు నడుచుకొనవలయును. ప్రకటన 2:10లో మనకు యేసుక్రీస్తు చెప్పిన మాటలు చూడవచ్చును. మరణమువరకు నమ్మకముగా ఉండుట రక్షణమార్గములో ఆరవమెట్టు అయ్యున్నది.

**రక్షకుని రెండోవరాకడ, సృష్టి అంతము, ఆ తరువాత తీర్పుదినము :**

**ఎ) రెండోవ రాకడ గురించి వాగ్దానము**

అపొ 1:9-11వ వచనములలో లూకా వ్రాస్తూ ఈ వాక్యములు చెప్పెను. "ఈ మాటలు చెప్పివారు చూచుచుండగా

ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండగ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్లుచుండగా వారు ఆకాశము వైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించు కొనిన యిద్దరు మనుష్యుల వారి యొద్ద నిలిచి గలిలయ మనుష్యులారా మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొన బడిన యీ యేసే, ఏ రీతిగా పరలోక మునకు మీరు వెళ్లుట చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి." ఈ వచనము బట్టి మనకు క్రీస్తు రెండోసారి ఈ లోకమునకు రానున్నాడని మనకు తెలియబడుతుంది.

బి) సృష్టియొక్క అంతము:

ఆది 1:1లో దేవుడు సృష్టించిన భూమి ఆకాశములు క్రీస్తు వచ్చిన దినమున అగ్నిలో కాలిపోయి అంతము అగును. 2 పేతురు 3:7వ వచనములో అపోస్తులుడైన పేతురు ఈ మాటలు చెప్పెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్నికొరకు నిలువు చేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి." అలాగే 11వ వచనములో ఇలా చెప్పియున్నాడు, "ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమై పోవును, భూమియు దానిమీద నున్న కృత్యములు కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవు నట్టియు, పంచభూతములు మహా వేండ్రముతో కరిగిపోవు నట్టియు"

సి) తీర్పు దినము :

క్రీస్తు రెండవ రాకడతో సృష్టి అంతమై దేవుని తీర్పు మన మీద వచ్చును. ఆ దినము ఎప్పుడు వచ్చునో ఎవ్వరికి తెలియబడలేదు. 2 పేతురు 3:10వ వచనములో "అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును". మన ఇళ్ళలో పడబోయే దొంగ రహస్యముగా ఎలా వచ్చునో అటులనే దేవుడైన క్రీస్తు వచ్చును. ఇదియే మన బైబిల్ యొక్క సారాంశము. ఇందులో చెప్పినవి బాగుగా చదువుకొని మీరు సత్యమును గ్రహించుకొని దేవుని దీవెనలు పొందుడి. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

– రోనీ గూటం.



# "పూర్వము వ్రాయబడిన వన్నియు"
## (Every thing written in the Past)

- David Langford



క్రీస్తుసంఘం సభ్యులు క్రొత్త నిబంధన క్రైస్తవులమని చెప్పుకొనుటకద్దు. దీనిని బట్టి వారికి పాత నిబంధన అంతప్రాముఖ్యము కాదనే భావన కొందరికి కలుగును. యేసు ప్రభువు ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు రాలేదని చెప్పారు. (మత్తయి 5:17). పాతనిబంధన ప్రాముఖ్యమని యేసు పదేపదే బోధించారు. ఆయన ఆత్మీయ ఎదుగుదలలో పాతనిబంధన ఎంత ముఖ్యమైనదో ఆయన జీవితమే గొప్ప సాక్ష్యము.

పాతనిబంధన యొక్క ప్రాముఖ్య తను క్రొత్త నిబంధనలో మనము కనుగొందుము. అపొ. పౌలుIIతిమో 3:16లో ఇట్లు బోధించాడు "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17).

పౌలు క్లియర్‌గానే చెప్పాడు. ఆత్మీయాభివృద్ధికి లేఖనములు అత్యంత ప్రాముఖ్యము. అయితేమనకు క్లియర్ కానిదేమంటే అతడు చెప్పిన లేఖనము'ను మనము నేడు పాతనిబంధన యని

చెప్పుచున్నాము. పౌలు కాలములో క్రొత్త నిబంధన ఇంకా లిఖింప బడియుండ లేదు. అయితే అప్పటికింకా వ్రాయ బడుచు, సంగ్రహించబడలేని లేఖన ములు కూడా అతని మనస్సులో ఉండి యుండవచ్చును. గాని అతని కాలపు విశ్వాసులు 'లేఖనమును' గూర్చి విన్నప్పుడు, యూదుల లేఖనములగు ధర్మశాస్త్రము, ప్రవక్తలు, కీర్తనల గ్రంథాన్నే తలంచుకొనేవారు. నిజానికి క్రొత్త నిబంధనగా తదుపరి పరిచయము చేయబడిన లేఖనములలో ఎక్కువ పాతనిబంధనే యున్నది.

బైబిలు పండితులు అంచనాను బట్టి పాతనిబంధనలోని 340 లేఖన భాగములు క్రొత్తనిబంధనలో నేరుగా ఉపయోగించ బడ్డాయి. మరియు పాతనిబంధన సందర్భములు 2300 సార్లు క్రొత్త నిబంధనలో ఎత్తిచూప బడ్డాయి. మన ఆత్మీయ ఉద్బోధన కొరకు మనము పాతనిబంధనను చదువుమని పౌలు మనలను హెచ్చరించుచున్నాడు. "ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధకలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:1–4).

మార్కుతాను వ్రాసిన సువార్తను యెషయా సువార్తవలె ప్రారంభించాడు. (మార్కు 1:1–2). పౌలు రోమా 1:17లో హబక్కూకు మాటలను ఎత్తి వ్రాసాడు: 'నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును'' (హబక్కూకు 2:4). యెషయా చెప్పిన మాటలను అతడు ఫిలిప్పీ 2:10–11లో ఎత్తి వ్రాసాడు. "ప్రతివాని మోకాలు వంగును, ప్రతి నాలుక ఆయనను ఒప్పుకొనును'' (యెషయా 45:23). మరల యెషయా మాటలనే అతడు I కొరింథీ 2:9లో వాడాడు: "దేవుడు తన్ను ప్రేమించు వారికొరకు ఏవి సిద్ధపరచెనో అవికంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు. మనుష్య హృదయమునకు గోచరము కాలేదు." (యెషయా 64:4). తదుపరి అదే పత్రికలో అతడు హోషేయ 13:14 ను ఎత్తివ్రాస్తాడు "ఓ మరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? (I కొరింథి 15:55). I పేతురు 1:16లో పేతురు మోషే మాటలను ఎత్తివ్రాసాడు. ''నేను పరిశుద్ధుడనైయున్న ప్రకారము మీరును పరిశుద్ధులైయుండుడి" (లేవీ 11:44), యెషయా చెప్పిన మాటలను I పేతురు 1:24–25లో పేతురు ఉపయోగించాడు: "సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె యున్నది. గడ్డిఎండును దాని పువ్వును రాలును; అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును'' (యెషయా 40:6–8). యాకోబు సామెతల గ్రంథములోని మాటలను ఎత్తివ్రాసాడు. ''దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృపచూపును'' (యాకోబు 4:6;

సామెతలు 3:34). క్రొత్త నిబంధన క్రైస్తవులుగా యుండుటమంచిదే. అయితే పాతనిబంధనను ఎరుగనంతవరకు మనం సంపూర్తిగా క్రొత్త నిబంధన క్రైస్తవులముగా యుండలేము.

పాతనిబంధనను చదువుటకున్న ఒక ముఖ్యకారణం యేమంటే, మన ప్రభువైన యేసుక్రీస్తు పాతనిబంధన లేఖనములనే వినియోగించారు! యేసు పెరుగుచుండగా మరియ ఆయనకు నేర్పిన లేఖనములు అవియే. సమాజ మందిరములలో బోధింప బడుచుండగా యేసు వినిన లేఖనములు అవియే. ఆయన బోధకు రూపకల్పనచేసిన లేఖనములు అవియే. అందువలననే ఆయన ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు రాలేదని చెప్పను. మనం యేసు ధ్యానించిన లేఖనములను ధ్యానించడం అవసరం. మరియు యేసు ఏ లేఖనముల వలన నడిపింపబడి, శక్తినిపొందారో అదే లేఖనములు మనకును సహాయపడగలవు.

**శోధన జయించుటకు లేఖనము**

యేసుబాప్తిస్మముపొందిన వెంటనే ఆయన అరణ్యమునకు కొనిపోబడ్డారు. నలువది దినములు ఉపవాసముండి అత్యంత తీవ్రమైన ఆత్మీయ శిక్షణ నొందారు. అక్కడ తండ్రిని, ఆయన చిత్తాన్ని కనుగొన్నారు. నలువది దినములైన తరువాత అపవాది ఆయనను శోధించుటకు ఆయన దగ్గరకు వచ్చాడు. ఆగొప్ప ఆత్మీయ ఘర్షణ సమయములో యేసు పాతనిబంధన లేఖనములనుపయోగించి తగినశక్తిని, నడిపింపును పొందారు.

అపవాది ఆయనను ముమ్మారు శోధించాడు. ముమ్మారు ఆయన లేఖనములనుపయోగించి దానిని జయించారు. పాతనిబంధన లేఖనముల లోని సత్యములపై ఆయన ఆధారపడ్డారు. "నీవుదేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపింపుము" అని చెప్పుచు అపవాదిఆయనను శోధించు టకు మొదలుపెట్టాడు (మత్తయి 4:3). ఆ సమయమందు యేసు ఎంతో ఆకలితో యున్నారు. ఇక్కడ యేసుకే కాదు మనకు గొప్పశోధనయున్నది. ఆత్మీయ సంతృప్తి కంటే తక్షణభౌతిక సంతృప్తి ముఖ్యమనేశోధన గొప్పది.

అయితే సాతానుడు మానవుడైన యేసును మాత్రమేగాక మెస్సీయయైన యేసును శోధించుచున్నాడు. రాళ్లను రొట్టెలుగాచేసికొని తినుటలో యేసు యొక్క భౌతిక ఆకలి తీరడమేగాక, మానవజాతికి తక్షణమే రొట్టె అందించే ఆయన శక్తిని నిరూపించుమని అతడు శోధించాడు. ప్రజలకు కావలసినదేదో వారికియ్యివారు నిన్ను వెంబడిస్తారు! క్రైస్తవ మతంలో యిది నిత్యమువుండే శోధన. యేసునందు విశ్వాసముంచుము, నీవు ధనవంతు డవవుదువు, గొప్ప పేరు ప్రఖ్యాతులు కలవాడవగుదువు. అయితే

యేసు లేఖనముల నెరిగి యున్నందునను, అరణ్యములో ఇశ్రాయేలీయుల కథనము ఎరిగి యున్నందునను, మోషేవారికి చెప్పిన మాటలను ఎరిగి యున్నందునను యేసువానికి లేఖనముల ద్వారా జవాబిచ్చారు. "మనుష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడు గాని దేవుని నోటినుండి వచ్చు ప్రతిమాటవలన జీవించును!" (మత్తయి 4:4; ద్వితీ 8:1-5).

ఆహార విషయంలో సంభవించు కరువుకంటే ఘోరమైన కరువున్నదని యేసు ఎరుగును. అది వాక్యలేమివలన కలుగు క్షామము. "రాబోవుదినములలో దేశములో నేను క్షామము పుట్టింతును, అది అన్నపానములు లేకపోవుటచేత కలుగుక్షామము కాక యెహోవా మాటను వినకపోవుట వలన కలుగుక్షామముగా ఉండును; ఇదే యెహోవా వాక్కు" (ఆమోసు 8:11-12).

**రొట్టెవలన కడుపునిండును గాని ఆత్మకాదు.**

యేసు వాక్యము నెరుగును. రొట్టెవలన ఒకనికడుపు నిండితే ఆత్మ నిండదని ఆయన ఎరుగును. ఆయన ప్రవక్త చెప్పిన మాటలను వినుచు పెరిగారు: "దప్పిగొనినవారలారా, నీళ్ళ యొద్దకు రండి, రూకలు లేనివారలారా మీరు వచ్చి కొని భోజనము చేయుడి; రండి రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును, పాలనుకొనుడి. ఆహారము కాని దానికొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు? నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి మీ ప్రాణము సారమైన దానియందు సుఖింపనియ్యుడి" (యెషయా 53:1-3). యేసు మొదటి అరణ్యశోధనను జయించుటయే గాక, అసత్యములనే తన బోధతో నింపుట కాయన ఆరంభించారు. "కాబట్టి మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడి; అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6:33), క్షయమగు ఆహారము కొరకు గాక నిత్యజీవము నిచ్చు అక్షయమైన ఆహారముకొరకు కష్టపడుడి (యోహాను 6:27) యని ఆయన బోధించారు.

యేసును మొదటిశోధనలో ఓడించ లేకపోయినందున సాతానుడు రెండవశోధనను ఆయనపై ప్రయోగించాడు. "నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము. ఆయన నిన్ను గూర్చి తన దూతలకాజ్ఞాపించును ...అని వ్రాయబడియున్నదని చెప్పుచు దేవుని మాటలనే వాడు వినియోగించాడు. హవ్వ దగ్గర వినియోగించిన అస్త్రాన్నే ఇక్కడ కూడా వాడు వినియోగించాడు. మరల కీర్తన 91:11ను సాతానుడు ప్రభువుకు వల్లించాడు "ఆయన నిన్ను గూర్చితన దూతలకాజ్ఞాపించును. నీపాదమెప్పుడైన

రాతికి తగులకుండావారు నిన్ను చేతులతో ఎత్తి పట్టుకొందురు" (మత్తయి 4:5-6).

**అభ్యర్థించుదువా? ఆధారపడ్డావా?**

దేవుని శక్తినందు విశ్వాసముంచు వారి కిదొక గొప్పశోధన. దేవునిపై ఆధారపడే వారిగ యుండుటకంటే అభ్యర్థించుటే వారి లక్షణము. నిజమే, దేవుడు కీడునుండి మనలను తప్పించ గలరు, మనలను స్వస్థపరచ గలరు, తన కాపుదలను బట్టి మన అవుసరములను తీర్చగలరు. అదేరీతిగా మనం కోరినవన్నీ లేక కోరినవేమీ ఇయ్యకుండుటకు కూడా ఆయన నిశ్చయించుకొనగలరు.

**దేవునియందు నమ్మకముంచు, పరీక్షించకు**

యేసుసాతానుకు స్పందించిన దానినిబట్టి సాతాను యేమిచేయుటకు ప్రయత్నించుచున్నాడో అర్థము చేసికొన గలము. "నీదేవుడైన ప్రభువును శోధింప వలదు" అని యేసు చెప్పారు (మత్తయి 4:7). ద్వితీ 6:16ను ప్రభువు ఇక్కడ ఎత్తి చెప్పారు. ఇశ్రాయేలీయులు అరణ్యములలో యెహోవాను శోధిం చారు. త్రాగుటకు నీళ్ళివ్వకపోతే వారు మోషేమీదను దేవుని మీదను సణిగారు. "ఇదెందుకు? మమ్మును మా పిల్లలను మా పశువులను దప్పిచేత చంపుటకు ఐగుప్తులో నుండి ఇక్కడికి తీసికొని వచ్చితిరనిరి" (నిర్గమ 17:4). సంగతులు అనుకూలించనప్పుడు వారి విశ్వాసము గల్లంతైనది. దేవుడు వెంటనే వారిని ఆదుకొనకపోతే వారాయనను శంకిం చారు. యేసుకు లేఖనాలు తెలుసు. ఇశ్రాయేలీయుల నుండి గ్రహించిన సత్యములనాయన ఎరుగును.

యేసు లేఖనములను నమ్ముట ద్వారా, వాటిపై ఆధారపడుట ద్వారా ఈ శోధనను జయించారు. ఆ పాఠము లాయన తన శిష్యులకు బోధింపసాగారు. " వ్యభిచారులైన చెడ్డతరమువారు సూచక క్రియను అడగుచున్నారు" (మత్తయి 12:39). మన విశ్వాసము సూచక క్రియలమీద కాదుగాని దేవుని యందుంచాలని యేసు బోధించారు. యేసు మీరు నన్ను చూచి నమ్మితిరి. చూడకనమ్మిన వారుధన్యులని తన శిష్యులకుపదేశించారు. (యోహాను 20:29).

ఇక్కడ చాల ప్రాముఖ్యమైన నిశ్చయాన్ని మనం చేసికోవాలి. సాతాను మతమునా? లేక క్రీస్తుమార్గమునా? ప్రజలేమి కోరుచున్నారో దానిని మెస్సీయయైన యేసు ఇవ్వాలని సాతానుడు కోరాడు, వాళ్లెప్పుడు కోరుకొనినా దానిని వెంటనే, తక్షణమే ఇయ్యాలని వాడుకోరాడు, అయితే దేవుడేమైయున్నాడో దానిని బట్టియేగాని, ఆయన నుండి యేమిపొందగలమో అను దానిని బట్టి మనం దేవుని ప్రేమించాలని యేసు కోరుకొన్నారు.

ఇప్పుడు సాతానుడు ఏలాగైనా

యేసునుపై విజయం సాధించాలని పట్టుదల కలిగియున్నాడు. వాడాయనను మిగుల ఎత్తయిన యొక కొండమీదికి తోడు కొనిపోయి యీ లోక రాజ్యము లన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి, నీవుసాగిల పడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని చెప్పెను (మత్తయి 4:9). యిది సాతానుకు సాధ్యమే. అయితే మన నిర్ణయం యేమిటి? మనం ఎవరిని ఆరాధిస్తాము? మనకు ఏ రకమైన దేవుడు కావాలి, నిజానికి; నీవు అయితే దేవునికి లేకపోతే సాతానుకు సేవచేస్తావు.

యేసు ఎవరిని సేవిస్తారో అనుమానం యేమీలేదు. "యేసువానితో – సాతానా పొమ్ము, ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింప వలెను అని వ్రాయబడి యున్నదనెను" (మత్త 4:10). అపవాదిని జయించుటకు యేసు ప్రభువు లేఖనములను వినియోగించారు. లేఖనములను ఆయన బాగుగా ఎరిగియుండెను.

క్రొత్తనిబంధన క్రైస్తవులమయిన మనం పాతనిబంధన వలన మనకు యేమీ ప్రయోజనం లేదనుకొంటాము. అయితే ప్రవక్తల ద్వారా మాటలాడిన దేవుడే తన కుమారుడైన క్రీస్తుద్వారా మనతో మాటలాడుచున్నారని గ్రహింతము. ఆయనలో మార్పులేదు. రోషము గల పాత నిబంధన దేవుడు, ప్రేమగల క్రొత్త నిబంధన దేవుడు వేర్వేరుకాదు. పాతనిబంధన ధర్మశాస్త్రమును గూర్చి క్రొత్తనిబంధన కృపను గూర్చియున్నవి కాదు. మానవుడెల్లప్పుడు దేవుని కృపలోనే జీవించాడు, జీవిస్తాడు. దేవుని వాక్యము ఎల్లప్పుడు యేమిచేసెనో, అదే ఇప్పుడు చేస్తాది. మనకు పరిపూర్ణమార్గమును చూపిస్తాది. మనపాపమును ఎత్తి చూపిస్తాది. ఖండిస్తాది. కృపను ప్రదర్శిస్తాది.

"దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్షచేయుటకును ప్రయోజన కరమై యున్నది" యని అపొస్తలుడు చెప్పిన మాట సత్యము. సాతాను యొక్క దాడిని ఎదుర్కొనుటకు యేసుకు శక్తి అవసరమైనప్పుడు ఆయన లేఖనము లను, పాతనిబంధన లేఖనముల నుపయోగించారు. ఆ సత్యములే నేడు మనకు రొట్టెకంటె ప్రాముఖ్యము. నేడు మనము సాతాను యొక్క శోధనలను ఎదుర్కొనుటకు ప్రయత్నించుచుండగా లేఖనముల నుండి నేర్చుకొనిన గొప్ప సత్యములు మనకు శక్తిని చేకూర్చును.


"ఏలయనగా ఓర్పువలనను లేఖనముల వలన ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:4).

–డేవిడ్ లాంగ్‌ఫోర్డ్

# దేవుడున్నాడు!

## (God is!)

- Gary C. Hampton



"ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు'' (యోహాను 1:18). ఆయనను ఎవడు ముట్టుకొనలేదు. వాసన చూడలేదు. రుచి చూడలేదు. పాతనిబంధనలో కొందరాయన స్వరము విన్నారు గాని మనలో ఎవడు ఆయన మాటలాడుట వినలేదు. ఒక టెస్ట్‌ట్యూబ్‌లో పెట్టి దేవుని మనం పరీక్షించలేము, సూక్ష్మదర్శిని క్రింద ఆయన నుంచలేము. దేవుడున్నా డనుటకు మనం వేరే విధానాలను వినియోగించాలి.

దేవుని ఉనికిని గూర్చి గొప్ప రుజువు సృష్టిలోయున్నది: "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి; అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరచుచున్నది." (కీర్త 19:1). సృష్టి అంతటిలో ఒక గొప్ప నమూనా యున్నది. అది ఒకగొప్ప నమూనా (designer) కారుని చూచించు చున్నది. "ఏలయనగా ప్రతియిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును. సమస్తమును నిర్మించినవాడు దేవుడే" (హెబ్రీ 3:4). ప్రతిదాని యొక్క ఆకృతి, దాని పాత్ర

దేవుడున్నాడని మనకు బోధించుచున్నది. (యోబు 12: 7-10).

**జగత్సృష్టి శాస్త్రము (Cosmology) మరియు నమూనాను గూర్చిన వాదన రెండు ఒకదానితో యొకటి కలిసియున్నవి.**

మనము జీవించు ఈ విశ్వము ఉనికి కలిగియున్నది. మరియు యేమీలేకుండా యేమీరాదు అనేది దీనివాదన. గనుక ఈ విశ్వము వెనుక ఆదిశక్తి, దేవుడున్నారు! తెర్మో డైనమిక్స్‌లోని రెండవ సూత్రము ఉష్ణమునుండి శీతోష్ణమునకు పోవు ప్రక్రియ జరుగుచున్నదని చెప్పుచున్నది. దీనివలన ఈ విశ్వము నిత్యము వుండునదికాదని గ్రాహ్యమగుచున్నవి.

**మానవుని నైతిక తత్వము దానిని ప్రసాదించిన నైతిక అధిపతిని సూచించు చున్నది.** హిట్లరు యూదులను ఘోరముగా చంపుటను ప్రజలందరు ఖండించిరి. ఎందువలన? మానవుని అంతరంగ నైతికతత్వము అతనిచర్య అనైతికమని ఘోషించుట వలన. జంతువులకు అట్టి తత్వము లేదు. జంతువులకు మనస్సాక్షిలేదు. మిగతా జంతువులను చంపి అవి వాటిని తినును. వాటికి మనస్సాక్షి లేనందున ఒకవేళ మానవుని అవి చంపినను, నరహత్యనేరము వాటిపై మోపబడదు. సరిగదా అట్టి జంతువును కట్టి దాని చుట్టూమనం కంచె వేయుదుము. అయితే మానవుని చంపు ఇంకొక మానవుడు నేరస్థుడుగా ఎంచబడి తీర్పుతీర్చబడును. శిక్షవిధించబడును. ఏలయనగా నరహత్యనేరమని అత డెరుగును.

సందేహించు ఈయుగములో కూడ మానవుడు దేనినో ఒక దానిని ఆరాధింపగోరును. 'ఆదిమానవుడు' ఒక గొప్ప ఆత్మను ఆరాధించేవాడు. ఏథెన్సుపుర ప్రజలు రకరకాల దేవుండ్లను దేవతలను ఆరాధించేవారు. వారు రకరకాల బలిపీఠములను నిర్మించి చివరకు "తెలియబడని దేవునికి' కూడ ఒక దానిని నిర్మించారు (అపో.కా. 17:22, 23). దేవుని నారాధించాలనే ఈ కాంక్షమానవులలో సార్వజనికమైనది. మానవుని ఇంగిత జ్ఞానము, అంతరంగ స్వభావము ఎల్లప్పుడు పైనుండు దేవునివైపే చూచుచు యుండును. దేవుడంటే ఆయనకంటే పైనున్నవాడు, గొప్పవాడు ఇంకొకడులేడు. మానవుడు తన మనస్సులో ఈ గొప్పవానిని కొనియాడతాడు. ఆయనే దేవుడు! అందుకే "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని కీర్తన 14:1 చెప్పుచున్నది. బుద్ధిహీనుడు 'దేవుడు' అని చెప్పాలంటే, అతని మనస్సులో దేవుని గూర్చిన ఇంగితజ్ఞానముండాలి. దేవుడులేడని చెప్పుట కారంభించువాడు ఒక రకంగా దేవుడున్నాడని ఆరోపించుచున్నాడు!

-గేరీ హేంప్టన్

# దేవుడు సర్వాంతర్యామి, సర్వజ్ఞాని
## (God is Omnipresent and Omniscient)

- Joshua Gootam

గతంలో దేవుడు సర్వశక్తిమంతుడు అనే అంశాన్ని ధ్యానించాము. దేవుడు సర్వ శక్తిమంతుడే కాదు; ఆయన సర్వాంతర్యామి, సర్వజ్ఞాని యని కూడా బైబిలు బోధించుచున్నది. ఆయన ఒక స్థలానికి సమయానికి పరిమితమైన వాడుకాదు. దేవుడు సర్వాంతర్యామి అనగా ఆయన ఈ విశ్వమంతటిలోను ఒకే సమయమందు వ్యాపించి యున్నవాడు. ఆయన ఈ విశ్వానికి అతీతుడు. ఆయన అన్నిచోట్ల ఒకే సమయమందుండువాడు. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు (అపొ.కా. 17:27). ఆయన మనకెంత సమీపముగానున్నాడో, అదే సమయములో పశ్చిమార్ధ గోళములో యున్నవారికి అంతే సమీపముగానున్నాడు.

"నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడనుకానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా - నాకు కనబడకుండ రహస్య స్థలములో దాగగల వాడెవడైనను కలడా? నేను భూమ్యాకాశముల యందంతట నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు" అని ఆయన యిర్మీయా ప్రవక్త ద్వారా ప్రకటించెను. (యిర్మీయా 23:23-24). ఆయన పని చేయడానికి, లేక మన ప్రార్థనలు వినడానికి ఒకచోట నుండి మరొక చోటికి వెళ్లనవుసరము లేదు. సర్వసృష్టియంతటను ఆయన ఆవరించియున్నాడు. ఈ లోకంలో నీవెక్కడ యున్నను ఆయునకు సమీపముగానే యుంటావు. అందువలన దేవుని సాన్నిధ్యము పొందాలంటే తీర్థయాత్రలు వగయిరా చేయనవుసరం లేదు. గాని వినయము, విధేయత మారుమనస్సు ఉంటే ఆయన సన్నిధికి నీవున్నచోటనే చేరుకోగలవు.

### పరిమితి లేనివాడు

దేవుడు సర్వాంతర్యామి గనుక ఆయనను ఒక స్థలమునకు పరిమితము చేయలేము. కొందరు గుడులు, గోపురాలు కట్టి అందులో దేవుణ్ణి వుంచామను కొంటారు. అది అసంభవము. సొలొమోను మహారాజు యెరూషలేములో దేవాలయమును నిర్మించినను, దేవుణ్ణి దాంట్లో బంధించగలనను కోలేదు. సరిగదా, ఆ ఆలయాన్ని ప్రతిష్ట చేస్తూ "నిశ్చయముగా

దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు; ఆకాశ మహాకాశములు సయితము నిన్ను పట్టజాలవు; నేను కట్టించిన ఈ మందిరము ఏలాగు పట్టును? " అని ప్రార్థించాడు (1 రాజులు 8:27). దేవుడు ఆత్మ గనుక ఆయనను ఒక గుడికో లేక కొండకో పరిమితమే చేయలేమని యేసు ప్రభువు కూడా బోధించారు (యోహాను 8:24). ఆయన అన్నిచోట్ల ఒకే సమయమందున్నవాడు, సర్వాంతర్యామి!!

దేవుడు, ఈ విశ్వాన్నంతటికి పైగా యున్నవాడు. ఆయన సర్వోత్కృష్టమైన వాడు. ఆయన సర్వాంతర్యామి. దేవుడు ఈ విశ్వానికి పైగా యున్నవాడైనను, ఈ విశ్వం అంతటిలోను అంతర్భూతమైన వాడు (He is Immanant). ఎక్కడో దూరాన్నవుంటూ ఆయన ఈ విశ్వంలో అటు యిటు చలించడు. "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలోను ఉన్నాడు" (ఎఫెసీ 4:6).

దేవుడు ఈ విశ్వం అంతటిలోను వ్యాపించి యున్న వాడైనను, అంతగంభీరుడైనను మనలో, మనతో నివసించగలడు. "మహాఘనుడును, మహోన్నతుడును పరిశుద్ధుడును, నిత్యనివాసియు నైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు : నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములలో నివసించు వాడను, అయినను వినయము గలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును, నలిగినవారి ప్రాణముకు ఉజ్జీవింపజేయుటకును వినయముగల వారి యొద్దను, దీనమనస్సు గలవారి యొద్దను నివసించుచున్నాను" అని ఆయన యెషయా ద్వారా సెలవిచ్చారు (యెషయా 57:15). అందుకే దైవజనుడైన మోషే యిట్లు ప్రార్థించాడు : "ప్రభువా, తరతరముల నుండి మాకు నివాసస్థలము నీవే; పర్వతములు పుట్టకమునుపు భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" (కీర్తన 90:1-2). ఆయన నిత్యము వున్నవాడు, నిత్యము ఉండువాడు. కాలముతో నిమిత్తము లేనివాడు. ఆయన గతంలో యున్నవాడు, ప్రస్తుతము వున్నవాడు, భవిష్యత్తులో వుండువాడు, ఆయన ఉండుననువాడైయున్న దేవుడు. యెహోవా దేవుడు (నిర్గమ 3:14).

## ఆయన నుండి పారిపోలేము

దేవుడు సర్వాంతర్యామి యైనవాడు గనుక ఆయన నుండి పారిపోలేము, ఆయన నుండి దాగుకొనలేము. "నీ ఆత్మ యొద్ద నుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును? నేను ఆకాశమున కెక్కినను నీవు అక్కడను ఉన్నావు. నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.

నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్ర దిగంతములలో నివసించినను అక్కడను నీ చేయి నన్ను నడిపించును, నీ కుడిచేయి నన్ను పట్టుకొనును. అంధకారము నన్ను మరుగుచేయును నాకు కలుగు వెలుగు రాత్రివలె ఉండును అని నేననుకొనినయెడల చీకటియైనను నీకు చీకటి కాకపోవును. రాత్రి పగటివలె నీకు వెలుగుగా ఉండును. చీకటియు వెలుగును నీకు ఏకరీతిగా ఉన్నవి" యని దావీదు చెప్పాడు (కీర్తన 139:7-12).

దేవుడు సర్వాంతర్యామి యైనప్పుడు సహజంగా ఆయన సర్వజ్ఞానియే. ఆయన అందరికి దగ్గరగా ఉన్నవాడు, ఎవనికి దూరమైనవాడు కాదు గనుక ఆయన అందరిని అంతటిని ఎరిగినవాడు. ఆయన పరిపూర్ణ జ్ఞాని. దావీదు 139 కీర్తన ఆరంభములో ఇట్లు చెప్పుచున్నాడు : "యెహోవా నీవు నన్ను పరిశోధించి తెలిసికొనియున్నావు. నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును. నాకు తలంపు పుట్టక మునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను, నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు. నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు. యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసి యున్నది. వెనుకను ముందునునీవు నన్ను ఆవరించియున్నావు. నీ చేయి నా మీద ఉంచియున్నావు. ఇట్టి తెలివి నాకు మించినది. అది అగోచరము. అది నాకందదు" (కీర్తన 139:1-6).

దేవుడు ఈ విశ్వమంతటి లోను, నిత్యత్వములోను అన్నిచోట్ల యున్నవాడు. మనము ఆయనకు కనబడకుండా ఎక్కడా యుండ లేము. ఆయనకు తెలియకుండా యేమీ చేయలేము. ఏలయనగా ఆయనలేనిచోటు లేనేలేదు. ఆయన సమస్తమును ఎరిగినవాడు. తన్ను గూర్చి తానును ఎరిగివాడు. ఆయన సర్వజ్ఞాని.

మానవ జ్ఞానము అసంపూర్ణమైనది. దేనిని మనము పరిపూర్ణముగా గ్రహించినవారము కాము. మన జ్ఞానము పరిమితమైనది గనుక అపరిమిత జ్ఞానియైన దేవుని పూర్ణముగా గ్రహించుకొనలేము. ఈ లోకంలో జీవించిన మేధావులందరి జ్ఞానము కలిపి దేవుని జ్ఞానముతో సమానము కాజాలదు. "దేవుని వెర్రితనము మనుష్యుల జ్ఞానము కంటె జ్ఞానము కలది. దేవుని బలహీనత మనుష్యుల బలము కంటే బలమైనది" (I కొరింథీ 1:24) దేవుడు గతాన్ని గూర్చి, ప్రస్తుతాన్ని గూర్చి, భవిష్యత్తును గూర్చి పరిపూర్ణ. జ్ఞానము గలవాడు (అపొ.కా. 15:17). "ప్రభువా, నీవు సమస్తమును ఎరిగినవాడవు" అని పేతురు చెప్పాడు (యెహాను 21:17) "ఆయన భూమ్యంతరముల వరకు చూచుచున్నాడు. ఆకాశము క్రింది దాని

నంతటిని తెలిసి కొనుచున్నాడు" అని దేవుని గూర్చి యోబు పలికాడు (యోబు 28:24). ఆకాశ నక్షత్రములను గూర్చి చెబుతూ ప్రవక్తయైన యెషయా యిట్లు వ్రాసాడు: "మీ కన్నులు పైకెత్తి చూడుడి, వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్క చొప్పున వీటి సమూహములను బయలుదేర జేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడేగదా" (యెషయా 40:24). దేవుడు ఈ విశ్వాన్నంతటినీ ఎరిగినవాడు.

దేవుడు మానవుని గూర్చి సమస్త మును ఎరిగినవాడు, గతంలో జరిగిన దానిని ఆయన ఎరిగి యుండుటయే గాక, నాటి పరిస్థితులు వేరుగా యుంటే యేమి జరిగియుండేదో కూడ ఆయనకు తెలుసు. యేసు కాలము నాటి ప్రజలమధ్య చేయబడిన సూచక క్రియలు గనుక తూరు, సీదోను పట్టణములలో చేయబడిన యెడల, ఆ పట్టణములవారు మారు మనస్సు పొంది యుందురని ఆయన చెప్పారు. (మత్తయి 11:24). మానవునిలో యేమివున్నదో దేవుడెరు గును. "ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియులేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగాయున్నది" (హెబ్రీ 4:13). పరలోక తండ్రి సెలవులేకుండ ఒక్క పిచ్చుక యైనను నేలనుపడదని, మన తల వెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవని యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 10:29, 30). "మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియునని" కూడా ఆయన చెప్పారు (మత్తయి 6:8). ఆయన సర్వజ్ఞాని.

అద్వితీయ సత్యదేవుడైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 17:3). యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము (సామెతలు 1:7). "యెహోవా యందు భయభక్తులు గలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము, పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము" (సామె 9:10).

మనము దేవునికి దగ్గరగా జీవించుచున్న యెడల ఆయన జ్ఞానమే మనకు ఆదరణ. ఆయన నిన్ను, నన్ను, నీ అవుసరము లను, నా అవుసరములను ఎరిగినవాడు. మన ఆత్మలను రక్షించువాడు.

మనం యేసు ప్రభువు నందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందిన యెడల మనలను రక్షించి తన సంఘముతో చేర్చుకొనును, నిత్యజీవార్థమైన జ్ఞానమును ప్రసాదించును!!

– జాషువా గూటం

# నీవు దేవునిచేత పిలువబడ్డావా?

## (Are you called of God?)

**- Dennis Gulledge**



దేవుడు ఒకానొకప్పుడు ప్రజలను నేరుగా పిలిచేవారు (I సమూ 3:4-10; హెబ్రీ 11:8). వారిని దేవుడు పిలిచినట్లు ఆయన స్వరం విన్నాము అని నేటికిని కొందరు తలంతురు. దేవుడు ఇప్పుడును మాట్లాడుచున్నారు గాని ఆయన కుమారుని ద్వారా మాటలాడుచున్నారు (హెబ్రీ 1:1-2). దేవుడు ఇప్పుడును పిలుచుచున్నారు. గాని ఆయన సువార్త ద్వారా పిలుచుచున్నారు (2 థెస్స 2:14).

ప్రతి క్రైస్తవుడు దైవిక పిలుపును కలిగియున్నాడు (ఎఫెసీ 4:1-6). ఈ

పిలుపు నేరుగా దేవుడుగాని. పరిశుద్ధాత్ముడు గాని పిలిస్తే మన చెవులకు వినబడేదికాదు. కొందరు అట్లు తలంచుదురు గాని అది అట్లులేదు. దేవుని చిత్తాన్ని నేడుమనం క్రొత్త నిబంధన ద్వారా తెలిసికొనగలము (2 తిమో 3:16-17; హెబ్రీ 10:9). దేవుని చిత్తాన్ని మనకు బైబిలు తెలియజేయుచున్నప్పుడు, అదే మనకు దేవునిపిలుపు. అది బోధింపబడగా మనము వినినా (రోమా 10:17), మనకు మనవే చదువుకొనినా (యోహాను 20:30-31; ఎఫెసీ 3:3-4) అది మానవులను దేవుడు పిలిచే పిలుపయున్నది.

పిలుచుట అనేది లేఖనాల్లో నాలుగు ప్రాథమిక అభిప్రాయములతో కూడి యున్నది. మొదటిది ఒకనిని అతని పేరుతోపిలుచుట. మన ప్రభువు యేసు అని పిలువబడిరి (మత్తయి 1:21). పరిసయ్యు లయితే 'రబ్బీ' అని పిలువబడుటకు ఇష్టపడేవారు (మత్తయి 23:7). రెండవదిగా పౌలు అపొస్తలుడుగా యుండుటకు పిలువబడెను (రోమా 1:1). మూడవదిగా ఎవరినైనా ఆహ్వానించినప్పుడు వారిని పిలుస్తాము. (లూకా 7:36-39). నాల్గవదిగా చట్టప్రకారము పిలిచేపిలుపు (అపొ. కా. 4:18).


దేవుడు మనలను పిలుచుటలో యేమేమి ఇమిడి యున్నదో తెలిసికొంటే దేవుని పిలుపును గూర్చిన గందరగోళము మటుమాయమగును. మనకు వచ్చే పిలువు దేవుని నుండి వస్తాది (అపొ.కా. 2:38; హెబ్రీ 3:1). ఆయా శబ్ధాలు వినడం వేరు, దేవుని పిలుపు వేరు. రెండు ఒకటికాదు. మనకు వచ్చేది రక్షణ సంబంధమైన పిలుపు. ఆ రక్షణ క్రీస్తులోయున్నది. (2తిమో 1:9). దేవుని నుండి మనకు వచ్చే పిలుపు ఆయన సేవకొరకు మనలను ప్రత్యేక పరచునట్టిది (రోమా 1:7). ఆ పిలువు ఎల్లప్పుడు దేవుని లిఖితపూర్వక వాక్యము ద్వారానే వచ్చును (2 థెస్స 2:14). పిలువబడినవారు ఏదో ఒక దానిలో నుండి ఇంకొక దానిలోనికి పిలువ బడ్డారు (I పేతురు 2:9) "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము"... పిలువబడితిరి (I పేతురు 2:9)

- డెన్నిస్ గుల్లెడ్జ్



# డిజైనా లేక ఏక్సిడెంటా?
## (Design or Accident?)

- Thomas Baxley



విజ్ఞాన శాస్త్రము యొక్క అన్ని సూత్రములను గూర్చి ఆలోచించుము (బయెా జెనిసిన్, థెర్మోడైనమిక్స్ మొ॥గునవి) అవన్నీ ఏక్సిడెంటు వలన కలిగెనా? లేక సంకల్పించబడెనా? ఈ భూమిపై జీవము ఎట్ల ఉద్భవించినది? ఏక్సిడెంటు వలనా? లేకా జ్ఞానము వలననా? ఈ భూగ్రహము ఎట్లు ఉద్భవించినది? డిజైనా? ఏక్సిడెంటా? మానవులు లాజికల్‌గా ఆలోచించగలరు, జంతువులకు అదిలేదు, ఎందువలన? అది డిజైనా? ఏక్సిడెంటా? మానవజాతి భూమిపై వృక్ష జంతుజీవనముపై అధికారము కలిగియున్నారు. ఎందు వలన? అది డిజైనా? ఏక్సిడెంటా? వీటన్నిటిలో ఏ యేక్సిడెంటు జరుగలేదని తెలిసికొనుటకు ఎన్ని ఏక్సిడెంటులను మనం అంగీకరించాలి? నిజానికి ఇవన్నీ సర్వజ్ఞానిచే డిజైన్ చేయుబడినవే. సృష్టింపబడిన ఈ విశ్వము ఒకదానికి రుజువుగా యున్నది (రోమా 1:20). ఆయన దేవుడు!

ఈ విశ్వాన్ని గూర్చిన సంగతి వచ్చేసరికి అది జ్ఞానముతో సంకల్పించ బడింది లేదా ఒక ఏక్సిడెంటు వలన కలిగినది. ఈ రెండింటిలో ఏదా? యని నీవాలోచించుచుండగా దిగువ కొన్ని సంగతులను గమనించుము.

ఈభూమి సూర్యునికి 9 కోట్లు 30 లక్షలమైళ్ళ దూరములోయున్నది. అది అట్లు సంకల్పించబడిందా? లేక ఏక్సిడెంటా? భూమి దాని యిరుసుపై 23 డిగ్రీలు వంగియున్నది. అది డిజైనా? లేక ఏక్సిడెంటా? చంద్రుడైతే భూమికి 238000 మైళ్ల దూరములోయున్నాడు. అది డిజైనా? లేక ఏక్సిడెంటా? భూమిపై యున్న భూమ్యాకర్షణశక్తి సెకనుకు 9.8 మీటర్ల శక్తిగలదియై యున్నది. డిజైనా? ఏక్సిడెంటా?

- తామస్ బక్స్లి

# తమతమ జాతి ప్రకారము
## (After its kind)

**- David Everson**



ఆదికాండము మొదటి అధ్యాయము 11వ వచనములో దేవుడు ఆరిన నేలను కలుగుజేసిన తరువాత మొట్టమొదటిగా జీవముగల వాటిని సృజించుట కారంభించారు - చెట్లు, ఫలవృక్షములు గడ్డి మొదలగు వాటిని ఆయన సృజించారు. ఆయన సృజించిన జీవము గలవాటిలో మొక్కలు మొదలగువాటికి ఒక ఆజ్ఞ యిచ్చారు. నేటికిని అవి దానికి లోబడుచునే యున్నవి. "దేవుడు గడ్డిని విత్తనము లిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలవృక్షములను భూమి మొలిపించును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను" (ఆది కా 1:11). ఆయన యిచ్చిన ఈ యాజ్ఞ ఖచ్చితంగా సత్యమని మనకు తెలుసు. ప్రతిజీవరాశి దానికి లోబడు చున్నది. దేవుని డిజైన్‌లో యున్న విజ్ఞానమును పరిశీలించుదము.

దేవుడ నమస్తనంగతులను చేసినప్పుడు, వాటి ఆకారము, అవయవ ములు, పనిచేయు విధానము, వాటి జీవ కణములు మొదలగువన్నీ ఆయన యిచ్చిన బ్లూప్రింట్ (నమూనా) ప్రకారము ఉద్భవించును, చలించును, పనిచేయును. ఆ బ్లూప్రింట్‌నే మనము DNA (Deoxyribionucleic acid) అని మన మెరుగుదుము. ప్రతిజీవరాశి యొక్క రసాయన నిర్మాణమూలము ఒక్కటే, గాని వాటి నిర్మాణ పద్ధతి వేర్వేరుగా యుండును. ఈ శక్తివంతమైన నిర్మాణము పెద్ద పెద్ద వృక్షముల నుండి చిన్నగడ్డి మొక్కలకు, బ్రహ్మాండమైన తిమింగిలముల నుండి చిన్న పురుగు వరకు యున్న జీవరాసులన్నిటికీ హెచ్చరికలిచ్చును లేదా సూచనలిచ్చును. మానవుడు కూడ తన DNA చొప్పుననే నడుచుకొనును.

ఈ DNA యొక్క శక్తిని గూర్చి ఆలోచించునప్పుడు దీని సంగతిని గమనించుము! మానవుని సూక్ష్మజీవ కణములో యున్న DNA లోదాగియున్న సమాచారమునంతటినీ మనము డికోడ్‌చేసి, ప్రింట్‌చేసిన యెడల అవన్నీ

500 పేజీలుగల 1000 పుస్తకము లగును! అయినను ఇంత సమాచార మంతయు మడతలు పెట్టబడి మన కంటికి కనబడని సూక్ష్మ కణములోని న్యూక్లియస్‌లో భద్రపరచ బడియున్నది. అది దానికదే వృద్ధి చేసికొనగలదు, దానికదే పరీక్షించు కొనగలదు మరియు దానికదే కరెక్టు చేసికొనగలదు. దేవుడుదానిని నిర్మించిన రీతిగా పనిచేయునప్పుడు దాని సంబంధమైన నకళ్లను ఎక్కడా ఎవ్విధమైన మార్పు లేకుండా కోటాను కోట్లగా నిర్మించు కొనగలదు, నిజంగా మన దేవుడు ఆశ్చర్యకరుడు!

'దానిని జాతిప్రకారము' అను దానిని ఆలోచించుదాము. దేవుడు ఈ మాటలు పలుకుట ద్వారా ప్రతి జీవరాశికి తన ఉనికిని గూర్చిన గ్యారంటీ యిచ్చారు. మన చుట్టూ యున్న ప్రపంచాన్ని గమనించనప్పుడు మనము దానినే చూస్తుయున్నాము. ఏపిల్‌చెట్లు ఏపిల్ పండ్లు కాస్తాయి. కుక్కలు కుక్కలనే, ఎలుకలుఎలుకలనే కోతులు కోతులనే, ఉద్భవింపజేస్తాయి. మానవులు కూడా మానవులకే జననమిస్తారు. జీవశాస్త్ర వాస్తవములే జన్యుశాస్త్రమున కాధార ములు. చేపలు నల్లికట్లపాములకు గాని బల్లులకు గాని జననమిచ్చుట మనము చూడము. లేదా పెద్దజాతి బల్లులు పిల్లులకు జననమియ్యవు. కోతులు మానవులకు జననమియ్యవు. అది అట్లు ఎన్నడు జరుగదు.

అది అలాగుండగా నిర్దేవులును, నాస్తికులును దేవుని సృష్టిని గమనించి సృష్టి అంతయు దేవుడిచ్చిన క్రమబద్ధమైన ఆజ్ఞలను బట్టిగాక, దాని యిష్టము వచ్చినట్లే చలించుచున్నదని చెప్పుదురు. జీవరాశులలో దేవుడిచ్చిన DNA ను ఎవడును మార్చజాలడు. అది చాలశక్తివంతమైనది. పొరబాట్లు మార్పులు జరుగవు. DNA లో ఏమైనా మార్పులు చేయగలిగితే దానిని Mutation అనగా జీవకణ మార్పు అంటారు. జీవకణ మార్పు జరిగించునప్పుడు కొన్నిసార్లు మరణము సంభవించును. కొన్నిసార్లు కేన్సరు సంభవించును, లేదా కొన్ని అవయవములు పనిచేయుట మానును. అది సహాయకరమైన పనికాదు. అయినను నిర్దేవులు జీవనోత్పత్తి విషయములో వారు చెప్పు అసాధ్యమైన సంగతులను మనము నమ్మాలని కోరుదురు.

మన చుట్టూ యున్న సృష్టిని గమనించునప్పుడు, దేవుడిచ్చిన ఆజ్ఞ నేటికిని అమలు పరచబడుచున్నప్పుడు దేవుడే సృష్టికర్తయని మనం సవినయ ముగా అంగీకరించాలి. "నీకార్యములు ఆశ్చర్యములు. ఆ సంగతినాకు బాగుగాతెలిసే యున్నది". యని మనం దేవుని నిజముగా స్తుతించాలి (కీర్తన 139:14).

-డేవిడ్ ఎవర్‌సన్

# సుంకరియైన మత్తయి

## (And Mathew, the Tax Collector)

**- Neal Pollard**



అపొస్తలులలో 8వ వానిగ తన పేరును ఆలిస్టులో యుంచుకొనిన

మత్తయి మిగతా వారిని గూర్చిగాక తన్ను గూర్చి మాత్రము "సుంకరియైన మత్తయి' అని అతడు లిఖించుట ఆసక్తిదాయకము (మత్తయి 10:1–4). అతడు ఒకనిని ద్రోహియని. మరొకని వంశమును గూర్చిన వివరణను మనకు అందిస్తాడు. మరియు ప్రభువు రెండు జతల అన్నదమ్ములను కూడ పిలిచినట్లు చెబుతాడు. కొందరియింటి పేర్లు, కొందరి పెంపుడు పేర్లు (Nicknames) తెలియ జేస్తాడు. యాకోబు అల్ఫయి కుమారుడని చెబుతాడు. గాని తన పేరు తరువాత మాత్రమే తనవృత్తిని కూడ మత్తయి చెబుతాడు. ఆ అపొస్తలుల గుంపులో జాలరులున్నారని మనం ఎరుగుదుము. వారిలో కనీసం ఒకడు జాతీయవాదిగా గుర్తింపబడ్డాడు. బహుశా ఒకడు ఆర్థిక వ్యాపారంలో ఉండియుంటాడు. గాని విచిత్రం యేమిటంటే తన వృత్తిని గూర్చిమాత్రమే మత్తయి చెబుతాడు.

మత్తయి యిచ్చిన వివరణను బట్టి చూస్తే పన్నువసూలు చేసే సుంకరులు పాపులతో స్నేహం చేయుటలో యేమీ ఇబ్బంది పడేవారు కారు (మత్తయి 9:10–11). లూకా ఆ వృత్తిలోయున్న అవినీతిని అక్రమమును కొంత


తెలియజేస్తాడు (లూకా 19:1; 3:13). నిజానికి మత్తయి సుంకరులను, పాపులను, వేశ్యలను కలిపి ఒకే గుంపుగా చూపుతాడు (మత్తయి 11:19; 18:17). బహుశ పరిసయ్యులు, సద్దూకయ్యులు వీరందరినీ పాపుల గుంపులో చేర్చి మాటలాడు కొనేవారేమో. అయినను యేసు అతని పిలువకముందు తన వృత్తిని గూర్చిన వాస్తవములను మత్తయి మరుగుపరచడానికి యేమీ ప్రయత్నించ లేదు. నిజానికి తనవృత్తిని బట్టియే అతడు ప్రత్యేకింపబడ్డట్లు మనకు కనబరుస్తాడు.

తమపాప అపరాధముల వలన కొట్టుమిట్లాడు చున్నవారికి నిరీక్షణ నిచ్చుటకు అతడట్లు చేసాడా? యేసును వెంబడించడానికి అతడు దేనిని అధికమించాడో దానిన గూర్చియు యేసు యొక్క శక్తిని గూర్చియు వారికతడు ఇట్లు తెలియుజేసాడా? అపొస్తలుడుగా యుండుటకు పిలువబడి, యేసును గూర్చిన సువార్త గ్రంథము వ్రాయడానికి ఎంచుకొనబడిన తాను ఒకప్పుడు పాపినని తెలియజేయడానికి మత్తయి అతడు అట్లు చేసాడా? (రోమా 3:23). క్రీస్తులో సాధ్యమయ్యే ఏకత్వమును తెలియజేయడానికి అతడట్లు చేసాడా? అతనికి, జెలోతే అనబడిన సీమోనుకును మధ్య సంభాషణ ఏమైనా జరిగినదా? జెలోతే అనగా జాతీయ వాదియైన సీమోనును, సుంకరియైన మత్తయిని కలిసి ఇంటింటా సువార్త చేయగలిగారా? జాతీయువాదియైన వాడు, రోమా ప్రభుత్వానికి పన్నువసూలు చేసేవానిని సాధారణంగా సహించుట కష్టము.

అందరికీ విశదమయ్యేది ఒకటే - మత్తయి తానెవరో, ఎట్టివని చేసేవాడో తెలియజేసాడు. అయినను అతడు క్రీస్తులో ఏమయ్యాడో అది అందరికీ ప్రాముఖ్యము. క్రీస్తుపునరుత్థానుడై ఆరోహణుడైన తరువాత కూడా అతడు నమ్మకముగా సేవచేయుచుండెను (అపొ.కా. 1:13). క్రీస్తుసువార్తను మొదట్లో ప్రకటించుటలో అతనికొక గొప్ప పాత్రయుండెను (అపొ.కా. 2:14).

త్రాగుబోతులు, తిట్టిబోతులు, లంచగొండులు ఎవరైనా మారుమనస్సు పొంది క్రీస్తుకులోబడితే, క్రీస్తురాజ్యములో ప్రయోజనకరమైన పాత్రను వారు వహించగలరు. దాని జవాబు మనము ఎరిగియేయున్నాము. దానిని మనము నమ్మవలెనని ప్రభువు కోరుచున్నారు!


–నీల్‌పోలార్డ్



# నిజ క్రైస్తవ్యము యేమికాదు

## (What True Christianity is not)

**- Robert Brooks**



యేసు ప్రభువును వెంబడించువారి మతము క్రైస్తవ్యము. యేసు ప్రభువు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల పర్యవసానము క్రైస్తవ్యము.

అయితే యేసును వెంబడించువారమని చెప్పుకొనే కొందరు నిజానికి ఆయన బోధలను బట్టి నడుచుకోరు, ఆయన మాదిరినిబట్టి జీవించరు. యిది విచారకరము. సరిగదా క్రీస్తు మార్గమునకు భిన్నమైన రీతిగావారు ప్రవర్తించుదురు. అయితే క్రీస్తుకు మహిమ తెచ్చురీతిగా వారు జీవించుట యుక్తము.

నిజక్రైస్తవ్యమునకు, మతశాఖల క్రైస్తవ్యమునకు యున్న భేదమును ప్రజలు ఎరుగుదురు. క్రైస్తవులమని చెప్పుకొనే వారు క్రీస్తు బోధకు భిన్నముగా ప్రవర్తించి వార్తలలోనికెక్కినప్పుడు, సత్యము నెరుగని వారు క్రైస్తవులు అందరు అట్లే జీవిస్తారని తలస్తారు. అయితే నిజక్రైస్తవ్యము యేమి కాదో తెలియజెప్పుటకు ఈ వ్యాసమును వ్రాయుచున్నాను. సువార్తను తమ లాభ సాటికి ఆయుధముగా వినియోగించు వారికి, తమరాజకీయ మనుగడకు సువార్తను వినియోగించుకొనువారికి యిది ఒక జవాబు.

క్రైస్తవ్యమునకు ప్రభుత్వమునకు

యేమి పొందికలేదు. క్రైస్తవ్యము రాజకీయము కాదు; రాజ్యాధికారము కాంక్షించదు. ఎవరి మీదనైనను పెత్తనము చెలాయించదు. క్రీస్తు యొక్క బోధలు మనము వినయ విధేయతలు కలిగియుండాలని హెచ్చరించుచున్నవి. "ఘనత విషయములో ఒకనినొకడు గొప్పగా ఎంచుకొనుడి" యని వాక్యము మనలను హెచ్చరించుచున్నది (రోమా 12:10).

నిజక్రైస్తవ్యము ప్రజాప్రభుత్వమును గాని, ఏకఛత్రాధిపత్యమును గాని కోరుకొనదు. కమ్యూనిస్టుల దేశముల లోను క్రైస్తవ్యము మనుగడ సాధించును. నిజానికి కైసరులు పాలించు సమయ ములో క్రైస్తవ్యము ఆరంభమయ్యింది.

నిజక్రైస్తవ్యము దాని అనుచరులు స్వతంత్రులేమి, బానిసలేమియేమీ కోరుకొనదు. యేసు బానిసత్వమును నిర్మూలించలేదు, నిజవేం గాని యజమానులు తమ బానిసలను బాగుగా చూచుకొనవలెనని, బానిసలు తమ యజమానులకు మంచిగా పనిచేయాలని బోధించారు. (కొలస్స 3,4 అధ్యా)

ఒకడు ధనికుడైనా, పేద వాడైనా క్రైస్తవ్యము లెక్కచేయదు, యధార్థముగా సంపాదించిన ధనమును అది ఖండించదు. అయినను నిరుపేదయైన వాడు కూడా క్రైస్తవుడు కావచ్చును. లేదా గొప్పసంపన్న పరుడు కూడా క్రైస్తవుడు కావచ్చును. యాకోబు 2లో పేదలకు, సాదలకు కూడా యాకోబు వ్రాసాడు.

నిజక్రైస్తవ్యములో జాతిభేదము లేదు. ఒక జాతికంటె మరొక జాతిగొప్పదని అదిభావించదు, "ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని భేదములేదు. దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతీ 3:28).

క్రైస్తవ్యము వాగ్ధాటిని, ఆడంబర త్వమును ప్రదర్శించు నట్టిదికాదు. ఎదుటివానిని నోటిమాటల ద్వారా పడగొట్టడము దాని పనికాదు. క్రీస్తు స్థాపించిన, క్రొత్తనిబంధనలో యున్న మతము చెప్పినట్లు చేసేదే గాని చెప్పియు చేయనిదికాదు.

క్రైస్తవ్యము పైపై భక్తి ప్రదర్శించే భావోద్రేక మతముకాదు. ఆదివారమున పాటలుపాడుచు గంతులు వేసే మార్గము కాదు గాని సోమవారం అవసరంలో యున్నవానికి నీ సహాయ హస్తము అందించే మార్గము (లూకా 10:30-37).

క్రైస్తవ్యము యేమికాదో మనం గ్రహించగలిగితే అదేమిటో బహుశా దానిని బాగుగా తెలిసికొనగలము. నటించే వారి వలన గాక నిజక్రైస్తవుల వలన క్రీస్తు మార్గమును మనము మరింత విపులముగా తెలిసికొనగలము.

- రాబర్ట్‌బ్రూక్స్

# బిడ్డలను యేసునొద్దకు తీసికొని రండి

## (Bring Children to Jesus)

**- Jim Pollard**

చిన్నవారికి యేసు యొక్క స్పర్శ అవసరము. దేవుని రాజ్యమును అంగీకరించుట యెట్లో వారు మనకు నేర్పుదురు. యేసు క్రీస్తురాజైయున్నారు.

"తమ బిడ్డలను ముట్టుకొనవలెనని కొందరు యేసునొద్దకు వారిని తీసికొని వచ్చిరి. అయితే శిష్యులు వారిని తీసికొనివచ్చిన వారిని గద్దించిరి. యేసు అది చూచి కోపపడి - చిన్న బిడ్డలను నా యొద్దకు రానియ్యుడి, వారినాటంక పరచవద్దు; దేవుని రాజ్యము ఈలాటివారిదే, చిన్నబిడ్డల వలె దేవుని రాజ్యము నంగీకరింపని వాడు అందులో నెంతమాత్రము ప్రవేశింపబడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని చెప్పి ఆ బిడ్డలను ఎత్తికౌగలించుకొని వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను" (మార్కు 10:13-16).

ఆ బిడ్డల వయస్సెంతో మనకు చెప్పబడలేదు గాని వారు 12 ఏండ్ల కంటె చిన్న వారై యుండవచ్చును. యూదుల లెక్క ప్రకారము అది బాధ్యతాయుక్త వయస్సు. యేసు వారిని ముట్టుకొంటే యేమి జరుగునోవారి తలిదండ్రులు విన్నారు చూచారు, అనుభవించారు. ఆయన ముట్టుకొంటే కుష్ఠరోగి బాగుపడ్డాడు (మార్కు 1:41). వ్యాధులు బాగయ్యాయి (మార్కు 3:10); అనేకులు స్వస్థతనొందారు (మార్కు 6:56). మరియు మూగవారు మాట్లాడారు, చెవిటి వారు వినగల్గారు (మార్కు 7:32-37).

అయితే యేసుశిష్యులు ఈ చిన్నబిడ్డలను ఆయన దగ్గరకు రాకుండా ఆటంకపరిచారు. యేసునొద్దకు వారిని తీసికొని వచ్చినవారిని గద్దించారు. ఎందువలన? చిన్నబిడ్డలతో సమయం గడపడానికి యేసుకు వీలుకాదని బహుశా వారు తలంచారు.

కొన్నిసార్లు తలిదండ్రులు వారి సమయమే ప్రశస్తమైనదని యెంచి తమబిడ్డలనుయేసునొద్దకు తీసికొని రారు. బైబిలును వారికి బోధించరు. అయితే చిన్న వయస్సులోనే పిల్లలు ఎక్కువ నేర్చుకొంటారు; తద్వారా వారి మనసులలో సదాభిప్రాయము లేర్పడ తాయి. ఆయన శిష్యులు చిన్నవారిని ఆటకంకపరచడము యేసు చూచి ఆయన వారిపై కోప్పడ్డారు. నిజానికి కోపముతో మండిపడ్డారు. చిన్న బిడ్డలు ఆయన యొద్దకు తీసికొనిరాబడవలెనని యేసు కాంక్షించారు (మార్కు 10:14).

చిన్నబిడ్డలను యేసునొద్దకు తీసికొనిరావడమంటే వారిని సండే స్కూలుకు తీసికొని వచ్చుట మాత్రమే కాదు, లేదా ఆరాధనకు తీసికొని వచ్చుట కాదు, అట్లుచేయుట మంచిదే గాని నిజానికి వారు యేసును తెలిసికొనునట్లు చేయాలి. వారాయన మాటలలోని శక్తిని గ్రహించునట్లు చేయాలి. తద్వారా వారు యేసు యొక్క ప్రేమను, శక్తిని తెలిసికొనగలరు. గృహములో యిచ్చు బైబిలు శిక్షణ, ఉపదేశము వలన యిది సాధ్యమగును. అన్నిటికంటె ముఖ్యముగా తలిదండ్రులు, వృద్ధుల యొక్క జీవితము ద్వారా బిడ్డలు ఎంతోనేర్చుకొనగలరు. వారు చిన్న పిల్లల కండ్లయెదుట క్రీస్తు యొక్క జీవితాన్ని జీవిస్తే, బిడ్డలు సులభంగా వారిని అనుకరిస్తారు (ఎఫెసీ 6:1-4; ద్వితీ 6:6-9; సామె 22:6).

చిన్నబిడ్డలు మంచి మనస్సును ప్రదర్శిస్తారు. ప్రతివిషయానికి వారు ఇంకొకరిపై ఆధారపడియున్నామని వారు ఎరిగియుందురు. మొదట్లో వారికి తెలిసినదంతా యితరులపై సంపూర్తిగ ఆధారపడియున్నామనునదియే (మార్కు 10:15). వారు నమ్ముతారు, నిష్కల్మషులు, నిష్కపటులు, వినయ మనస్కులు, నేర్చుకొనడానికి ఆతురత గలవారు. పవిత్ర హృదయులు, ఆనందభరితులు. యివి యేసు శిష్యుల యొక్క గుణగణాలు. వారు యేసును రాజుగాను, వారి ఏకైక నిరీక్షణగాను చూచుదురు.

అయితే చిన్న బిడ్డలు యేసునుండి దూరపరచబడిన యెడల, ఆయన స్పర్శనుండి ఆటంక పరచబడినయెడల, వారిని ఈలోకము ముట్టుకొంటాది. తలిదండ్రుల అజ్ఞానము, నిర్లక్ష్యము వలన యిది సంభవిస్తాది. తలిదండ్రులు యేసును గూర్చి చిన్ననాడే వారికి బోధించకపోతే, ఆయన వాక్యమును నేర్పించకపోతే, సాతాను పనివారు అసూయ, ద్వేషము, అబద్ధములు, బూతులు, పోకిరిచేష్టలు మొదలగునవి వారికి నేర్పుదురు. గనుక ఇట్టి సంగతులు చిన్నవారు తమ తలిదండ్రుల నుండి నేర్చుకొనకుండా జాగ్రత్తపడాలి.

యేసు ఒకనిశితమైన హెచ్చరిక యిచ్చారు. చిన్నబిడ్డలవలె మనం ఆయన నంగీకరించకపోతే, వారిని సన్మార్గమున నడిపించలేకపోతే, మనం ఆయన ప్రజలముకాదు!

యేసు సంతోషదాయకమైన నిర్ధారణ మనకు యిచ్చారు. "ఆయన ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని, వారిమీద చేతులుంచి వారిని ఆశీర్వదించెను" (మార్కు 10:16). యేసును మన జీవితంలో రాజుగా అంగీకరించిన యెడల ఆయన స్పర్శ వలన మన పాపములు క్షమించబడును (అపొ.కా. 2:38), ఆయన ఆదరణ మనకు లభించును (అపొ.కా. 2:47) మరియు ఆయన మాత్రమే యియ్యగల రక్షణనొందుదుము (అపొ.కా. 4:12).

– జిమ్ పోలార్డ్

# తాము చిరకాలము జీవించెదమన్నట్లు కొందరు ఎందుకు జీవిస్తారు?

# (Why do people live as if they live Forever?)

**- Roger Leonard**

పై ప్రశ్నకు మనము యాకోబు 4: 13-17వచనాలలో జవాబును కనుగొనగలము." నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్ళి అక్కడ ఒక సంవత్సరముండి వ్యాపారము చేసి లాభము సంపాదింతుము రండని చెప్పుకొను వారలారా, రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపుకనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంట వారే, కనుక -ప్రభువు చిత్తమైతేమనము బ్రదికి యుండి ఇది అది చేతుమని చెప్పుకొనవలెను. ఇప్పుడైతే మీరు డంబములయందు అతిశయించు చున్నారు. ఇట్టి అతిశయమంతయు చెడ్డది. కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పావము కలుగును" (యాకోబు 4:13-17).

అంతప్రాముఖ్యము కాదనుకొనే సంగతులను గూర్చి మరచిపోవుట మానవుని లక్షణము . దేవుని యందు విశ్వాస ముంచువారు ఆయనను గూర్చి తలంచుట కద్దు. గాని ఆయనకు తమ జీవితంలో ముఖ్యస్థానము నిచ్చుటలోనే వారికి సమస్య. మనకేమైనా ఆపద సంభవించినా, మరణం సంభవించినా ఆ పని ఎంత త్వరితముగా చేయుదుమో కదా! గాని అను దినం ఆయనను స్మరించుటలోనే మనకున్న సమస్య అంతాను. మనం జ్ఞాపకముంచుకో వలసిన కొన్ని సంగతులను యాకోబు తెలియజేయుచున్నాడు:

**మొదటిగా**, రేపేమి సంభవించునో మనకు తెలియదు. మనం ఆలోచిస్తాము, సంకల్పిస్తాము, కలలుకంటాము, చురుకుగా పనిచేస్తాము. మనం చిరకాలము జీవించమని ఎరిగి యున్నను, చిరకాలము జీవించెద మన్నట్లు ప్రవర్తిస్తాము. యాకోబు ఈ వాస్తవాన్ని మనకు జ్ఞాపకము చేయుచున్నాడు.

**రెండవదిగా**, ఈ భూమిపై మనకున్న సమయం స్వల్పమే. జీవితం నిజానికి ఆవిరివంటిదే. అది అంతలో కనబడి అంతలోనే మాయమగును.

"నా జీవము వట్టి ఊపిరి యే" యని యోబు చెప్పాడు (యోబు 7:7). "మా ఆయుష్కాలము డెబ్బది సంవత్స రములు. అధిక బలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును. అయినను వాటి వైభవము ఆయాసమే,


దుఃఖమే. అది త్వరగా గతించును, మేము ఎగిరిపోదుము" అని కీర్తనా కారుడు వ్రాసాడు (కీర్తన 90:10).

**మూడవదిగా**, దేవుని జ్ఞాపక ముంచుకొనుటయే గాక, ఆయన చిత్తమును మనము ఎల్లవేళలా జరిగించుచు యుండాలని యాకోబు చెప్పాడు. మనలో అనేకులు వ్యాపారసంబంధమైన నిర్ణయములు గైకొనకపోవచ్చును, లేదా మన నివానస్థానములు మార్చుకొనక పోవచ్చును. అట్లు చేయుటకు నాకు ధనము వున్నదా? మార్పుచేస్తే నాకు ప్రయోజనకరమా? మార్పు చేస్తే అక్కడ నాకు అది యిది యిష్టమగునా; యని మనం ఆలోచిస్తాము. అయితే మన నిర్ణయాలన్నిటిలోను ప్రభువు చిత్తమును గూర్చి ఆలోచించాలని యాకోబు చెప్పుచున్నాడు. ఇంకొకమాటలో మన జీవితాలు సంపూర్తిగా దేవునిపై ఆధారపడియున్నాయని యాకోబు చెప్పుచున్నాడు. దేవుడు మన ప్రతి నిర్ణయాన్ని కంట్రోలు చేయునని యాకోబు చెప్పుటలేదు గాని, నిర్ణయాన్ని గైకొనేటప్పుడు దేవుని గూర్చి తలంచాలని అతడు చెప్పుచున్నాడు, మనం గమనించ వలసినదేమంటే కొందరు అదియిది చేయుదుమని గొప్ప చెప్పుకొందురు (16వ). అట్లు దంబముగా ప్రవర్తించుట, అతిశయించుట అంతాచెడ్డదని యాకోబు చెప్పుచున్నాడు. వారి నిర్ణయాలు మేలు కీడులకు పోరాటముగా యుండును.

నిజానికి ఈ భూమి మీద మన సమయం దేవుని చేతిలో యున్నది. అయితే ఆ సమయాన్ని ఎట్లు వినియోగించాలో అనేది మనచేతిలో యున్నది. దేవుడేమి కోరుచున్నాడో దానిని మనం తెలసికొనగలము. పాపయుక్తమైన ఎంపిక చేయకుందునట్లు దానిని మనం అట్లుచేయాలి.

కొందరు తమ బ్రతుకులో దేవుని బయట ఉంచుదురు గనుక వారు చిరకాలము జీవించెదమన్నట్లు బ్రతుకుతారు. గాని మనం అందరము మరణిస్తాము. ఈరోజో, రేపో, యుక్తవయస్సులోనే లేక వృద్ధాప్యములోనే తప్పక మరణిస్తాము. అప్పుడు మనం గైకొన్న నిర్ణయాలన్నీ పనిచేస్తాయి. గనుక మిత్రులారా, జ్ఞానముతో ఎంచుకొనండి, దేవుని చిత్తాన్ని ఎంచుకొనండి. ప్రభువు ఇప్పుడు వచ్చినా, లేక మరణం సంభవించినా మనం ఆయనను కలసికొనడానికి సిద్ధముగా యుండాలి. నీవు సిద్ధముగా యున్నావా? లేని యెడల సిద్ధపడుటకు ఇదే సమయము!

– రోజర్ లెనార్డ్



# "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి"

## (Prepare to meet God - Now)

**- Tim Childs**

మత బోధకులు అనేకులు వచ్చిపోయారు గాని వారందరి కంటే యేసు క్రీస్తు గొప్పవాడు. ఈభూమిపై చలించిన వారందరిలోను ఆయన మహాఘనుడు. ఆయన కాలమందలి శాస్త్రుల వలే గాక ఆయన గొప్ప అధికారముతో బోధించారు. ఏలయనగా ఆయన వర్తమానము నేరుగా తండ్రియైన దేవుని నుండి వచ్చినది. (యోహాను 7:16-18). దేవుని కుమారుని కంటె అధికమైన అధికారముతో దైవిక వర్తమానికుడెవడు బోధించలేదు.

తీర్పుదినమువచ్చినప్పుడు (అదితప్పక వస్తాది). యుక్తవయస్సు వచ్చిన ప్రతివానికి తీర్పు తీర్చబడును. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పుతీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును" అని యేసు క్రీస్తు చెప్పారు (యోహాను 12:48).

వయస్సు వచ్చిన వారు రక్షంప బడినవారు అలవాటుగా పాపములో జీవించినను, దేవుని కృపను పొందుదు రని చేయు బోధ ఏమైనను, అది దేవుని సింహాసనము నుండి వచ్చినదికాదు. మరణమైన తరువాత కూడా సిద్ధపడుటకు అదనపు తరుణము లీయబడునని చెప్పే బోధేమైనను అది పరలోకమునుండి కలిగిన బోధ కాదు. ఏలయనగా, "మనుష్యు లొక్కసారే మృతి పొందవలెనని నియమింప బడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27).

యేసు ప్రభువును నీ స్వంత రక్షకునిగా అంగీకరిస్తేచాలు, నీవు రక్షింపబడుదువు అని చెప్పేబోధ ఏదైనను అది తండ్రియైన దేవునినుండి కలిగినదికాదు. ఏలయనగా "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును, నమ్మనొల్లని వానికి శిక్ష విధించ బడును" (మార్కు 16:16). యేసు ప్రభువునందు విశ్వాసముంచితే చాలును. నీవు రక్షింపబడుదువని చెప్పేబోద తండ్రి నుండి కలిగినదిగాదు. గనుక "మీ దేవుని సన్నిధిని కనబడుటకు ఇప్పుడే సిద్ధపడుడి" (ఆమోసు 4:12).

- టిమ్ చైల్డ్స్

# " నేనున్నాను నన్ను పంపుము"

## (Here Iam, Send Me)

- Colin McKee

మనదేవుడు ప్రేమించు దేవుడై యున్నారు. తన ప్రేమను ఎల్లవేలళా ప్రజలకు తెలియజేయగోరు దేవుడు, పాతనిబంధన కాలములో ఆయన తన ప్రేమను తెలియజేయుటకు గోత్రకర్తల తోను ప్రవక్తలతోను నేరుగా సంప్రదించారు. మన కాలములో ఆయన తన లిఖిత పూర్వక వాక్యము ద్వారా మాటలాడు చున్నారు. ఆయన ప్రేమను గూర్చి. శాసనములను గూర్చి మనం ఇతరులకు తెలియజేయాలని కోరుచున్నారు.

ప్రవక్తయైన యెషయాకాలములో దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయుల కొక ప్రత్యేక వర్తమానము పంపగోరారు. ఆవర్తమానము నందించుటకు ఆయనకు ఒకరు కావలసియుండెను. గనుక "మేమెవరిని పంపుదుము? మా కొరకు ఎవడు పోవును?' అని ఆయనఅడుగగా, ''నేనున్నాను, నన్ను పంపుమని'' యెషయా జవాబిచ్చాడు (యెషయా 6:7-8). ఇతరులకు దేవుని చిత్తమును తెలియజేయుటకు తనవంతు పనిని చేయుటకు అతడు సిద్ధముగాయున్నాడు.

దేవుని రక్షణ వర్తమానము నేడు ప్రజలకు తెలియజేయబడాలి. ఆయన దాసులు ''నేనున్నాను, నన్ను పంపుమని"చెప్పాలి. తార్సువాడైన సౌలు దేవుని పిలుపును విన్నప్పుడు, "నేను ఈ ప్రజల వలనను అన్యజనులవలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను. వారుచీకటిలో నుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపునకును తిరిగి'' పాపక్షమాపణ పొందునట్లు నిన్ను వారియొద్దకు పంపెదనని ప్రభువు అతనితోచెప్పెను (అపొ.కా. 26:16-18). సౌలుతన క్రియలతో నేనున్నాను, నన్ను పంపుమని తెలియజేసాడు. మరియు తన శేషజీవితము నంతయు సువార్త ప్రకటించుటకు వినియోగించాడు. దేవుడు బాలుడైన సమూయేలును పిలిచినప్పుడు అతడు ప్రభువా, "నీ దాసుడు ఆలకించుచున్నాడు, ఆజ్ఞయిమ్మనెను" (I సమూ 3:10). ఇంకొక మాటలో ప్రభువా ఇశ్రాయేలీయులలో మీ పనిని చేయుటకు సిద్ధముగా యున్నాననెను.

"నేనున్నాను, నన్ను పంపుమని" మనం ఎందుకు చెప్పాలి? 1. మొదటిగా, సువార్తను ఇతరులతో పంచుకొనుటలో మన వంతుపనిని మనం చేయాలి. "మీరుసమస్త జనులను

నాకు శిష్యులనుగా చేయుడి" యని ఆయన యిచ్చిన ఆజ్ఞను మనం తీవ్రముగా పాటించాలి.

2. మనం ఆయన చిత్తాన్ని జరిగించుటకు వెళ్ళినప్పుడు దేవుడు సంతోషిస్తారు. కొలస్సయలోని క్రైస్తవులు "ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించిన వారునై ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు అన్ని విషయములలో ప్రభువును సంతోషపెట్టు నట్లు" నడుచుకొనవలెనని (కొలస్స 1:12) పౌలు వారికొరకు ప్రార్థించాడు.

3. ఆయనతో నిత్యము జీవించు నట్లు ఇతరులుకూడా ఆయన వర్తమాన ములు వినాలి. "మీరును సత్యవాక్య మును అనగా మీ రక్షణ సువార్తను విని క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడిరి" (ఎఫెసీ 1:13).

4. ఆయననామము మహిమపరచ బడ్డాది. "దేవుడు సత్యవంతుడని స్థాపించుటకును, అన్యజనులు ఆయన కనికరమును గూర్చి దేవుని మహిమ పరచుటకును క్రీస్తుసున్నతి గలవారికిని పరిచారకుడాయెను. అందువిషయమై ఈ హేతువు చేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును, నీ నామ సంకీర్తనము చేయుదు నని వ్రాయబడి యున్నది. మరియు అన్యజనులారా, ఆయన ప్రజలతో సంతోషించుడి అనియు మరియు సమస్త అన్యజనులా, ప్రభువును స్తుతించుడి, సకల ప్రజలు ఆయనను కొనియాడుదురు గాక అనియు చెప్పబడియున్నది" (రోమా 15:9-11).

5. ఆయన సంఘము అభివృద్ధి చెందును. హింసనొందుచున్న క్రైస్తవులు "సువార్త ప్రకటించుచు సంచారము చేసిరి" (అపొ.కా. 8:4). మరియు పౌలు క్రైస్తవుడైన తరువాత సంఘములు బలపడెను. "కావున యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధినొందును సమాధానము కలిగియుండెను" ప్రభువు నందు విస్తరించుచుండెను (అపొ.కా. 9:31).

"నేనున్నాను, నన్నుపంపుమను" మాటలకు యేసుక్రీస్తే ఒకగొప్ప ఉదాహరణగాయున్నారు: "నా యిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని" అని ఆయన చెప్పెను (యోహాను 6:38).

"నన్ను పంపిన వాడు నాకు తోడైయున్నాడు; ఆయనకిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును" అని ఆయన చెప్పెను (యోహాను 8:29). ఆయన ఆజ్ఞాపించిన సంగతులను చేయుచు ఆయనకు ప్రీతికరముగా సేవ చేయుదము.

– కోలిన్ మెక్‌గీ

# సంతోషానికి సూత్రము

## (The key to Happiness)

- Jerry Bates

ప్రతిదేశములోను యున్న ప్రతి మానవుడు సంతోషాన్ని కోరుకొంటాడు. నేను చూచిన ప్రతి సర్వేలోను మానవుని యొక్క ముఖ్య గమ్యము సంతోషమే యని గమనించాను. అందరు సంతోషాన్ని కోరుకొనినా, చాల తక్కువ మందియే నిజానికి దానిని సాధించుచున్నారు. అయినను చాలామంది సంతోష సమయాన్ని అనుభవిస్తారు, తాత్కాలిక ఆనందాన్ని ప్రసాదించే అనే సంగతులను చేస్తారు. పైకి ధన్యులుగా అగుపడ్తారు గాని అంతరంగికముగా అసంతృప్తితోను, నిరుత్సాహముతోను, నిస్పృహతోను నిండియుందురు. ప్రతివాడు ఆనందాన్ని వెదుకుచున్నా, ఈలోకం అంతా సంతోషం లేనివారితో నిండియున్నది. యిది ఎందువలన?

దీనిజవాబు చాలా సులభమే, ప్రజలు కాని ప్రదేశములోను, కాని విధములుగాను సంతోషాన్ని వెదుకు చున్నారు. ఈలోక ధనంతో సంతోషం కలుగునని చాలమంది తలస్తారు; అయితే శాశ్వతసంతోషాన్ని ఈలోక ధనం సంపాదించి పెట్టలేదు. పేరు ప్రఖ్యాతులు గల ధనవంతుల జీవితాన్ని ఒకసారి చూడుము. కావలసిన దంతా వారికున్నది. పేరు, ప్రఖ్యాతి, ధనం, వారు విలాసవంతమైన భవనము లలో నివసిస్తారు, విలువైన వస్త్రములను ధరింతురు, విలాసవంతమైన పార్టీలకు తరుచు వెళ్తారు. వారి జీవితం సుఖమయమన్నట్లగుపడ్తాది. గాని లోలోపల వారి జీవితాలు పైకి కనబడువిధంగా లేవని అంగీకరిస్తారు. వారు నిరుత్సాహవంతులై మాదక ద్రవ్యములకు, మత్తుపానీయములకు, మత్తుమందులకు బానిసలై యుందురు. చాలా మంది కుటుంబ సమస్యలు, పిల్లల సమస్యలు వివాహసమస్యలతో సతమత మవుతుయుంటారు. తురుచు వారు ఒక సమస్య నుండి ఇంకొక సమస్యకు వెళ్లుచు యుంటారు. గనుక, నిజానికి యిది సంతోషానికి సూత్రము కానేరదు.

అట్టి విలాసవంతమైన జీవితము వలన సంతోషం కలుగదని నీవంగీక రించవచ్చును. గనుక ఒక మోస్తరు ఆదాయము, జీవిత విధానంలో సంతోషం దొరకవచ్చునేమో! సుఖమయ మైన ఆదాయము వుంటే, అతడు సంతోషంతో జీవించగలడు. సమస్య యేమంటే మానవునికి ఎంతవున్నా, అతనికి ఇంకాకావాలి! అతని

ఆదాయము పెరిగే కొలదీ అతని అవుసరాలు, కోరికలు అధికమవుతాయి. ఒకని ఆదాయము హెచ్చయినా, తక్కువైనా సుఖమయమైన జీవితం కావాలంటే తాను సంపాదించే దానికంటే రెండురెట్లు ఎక్కువ కావాలని ఒక సర్వేలో తేల్చబడింది. గనుకనే అంతరంగిక సంతృప్తి, సంతోషము మనకు ఎన్నడు లభించనట్లే యగుపడుచున్నది.

యోహాను సువార్త 13వ అధ్యాయములో యేసు నిజమైన సంతోషానికి సూత్రము నిచ్చియున్నారు. అది మానవ తలంపులకు పూర్తిగా భిన్నమైనది. ప్రభురాత్రి భోజనమును మన ప్రభువు స్థాపించిన సందర్భము అది. తాను త్వరలో చనిపోబోవుచున్నాని ఆయన తన శిష్యులకు విపులీకరించారు. నిజానికి 24 గంటలలో అది జరుగుబోవు చున్నది. ఆయన మరణించును. వారు భోజనము చేయుచుండగా యేసు ఒక అనూహ్యమైన పనిచేసారు. ఆయన తనశిష్యుల పాదములు కడిగారు.

ఆ రోజులలో ప్రజలు చెప్పులు తొడిగేవారు, మట్టిరోడ్ల మీద నడుచుట వలన వారి పాదములు చాలా మురికిగా యుండేవి. గనుక విందుకు పిలిచిన వాడు అతిధుల పాదములను కడిగేవాడు. అదిచాలా న్యూనత గలపని. పిలిచిన వాడు ధనవంతుడైతే అతని బానిసలు అతిధుల పాదములను కడిగేవారు. ఈ సందర్భములో విందుయజమాని ఎవరులేదు. శిష్యులలో ఎవడును ఈ హీనమైన పనిచేయుటకు ముందుకు రాలేదు. తత్ఫలితముగా ఆ గది అంతయు గర్వహృదయములతోను, మురికి కాళ్లతోను నిండి యుండెను. యేసు లేచి వారందరు అనుసరింపతగిన మాదిరిని చూపించారు. రాజులకు రాజు అతి న్యూనత గలపని చేయుటకు మొదలు పెట్టారు. ఆయన వారి పాదములు కడిగారు.

యోహాను 13:17లో సంతోషము యొక్క సూత్రము మనకు కనబడును: "ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు". ధన్యత అనుపదము బాహ్యపరిస్థితులపై ఆధారపడని అంతరంగిక ఆనందమును వర్ణించు చున్నది. యితరులకు పరిచర్యచేయుటలో నిజమైన సంతోషము లభించునని యేసు మనకు బోధించుచున్నారు. యితరులకు సేవ చేయుట వలన సంతోషము కలుగునని మనము సాధారణంగా తలంచము. యితరులు మనకు సేవచేస్తే మనము సంతోషిస్తాము. గాని యేసు ఇట్లు చెప్పారు. "మీలో అందరికంటె గొప్పవాడు మీకు పరిచారకుడై యుండవలెను" (మత్తయి 23:11).

యిట్టి స్వభావము మనము ఎట్లు కలిగియుండగలము? దీనికంతటికి ఆధారము ప్రేమయే. ప్రేమవలన మనం చేయకూడని పనులు చేయగలము. "యేసు తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను" అని

యోహాను 13:1 చెప్పుచున్నది. అనగా ఆయన సంపూర్ణముగా, పరిమితి లేకుండా ప్రేమించెను. గనుక ఇట్టి పనులను ప్రేమవలన మాత్రమే మనము చేయగలము. తదుపరి యోహాను 13:3ను గమనించుము. సంగ్రహముగా యిట్టిమనస్సు కలిగియుండుటలో యేసు మూడు సంగతులు ఎరిగియుండెను. తానెవరో ఆయన ఎరిగియుండెను, ఆయన దేవుని కుమారుడు. ఆయన ఎక్కడనుండి వచ్చెనో ఎరిగియుండెను, ఆయన పరలోకమహిమలన్నిటిని యిష్ట పూర్వకముగా విడిచివచ్చెను. ఆయన ఎక్కడికి వెళ్లవలసి యున్నదో కూడా ఎరిగియుండెను. ఆయన తండ్రియైన దేవుని యొద్దకు తిరిగివెళ్లుచుండెను. క్రైస్తవులైన మనము కూడా ఈ మూడు సంగతులను ఎరిగియున్నాము. మనం ఒకప్పుడు పాపములోబడి నశించిపో యిన వారమని ఎరుగుదుము. మనం దేవుని బిడ్డలమని కూడా ఎరుగుదుము. మరియు క్రీస్తుతోడి వారసులమని కూడా మనం ఎరుగుదుము. గనుక ఈ లోకంలో గొప్పభద్రతగల వారమై యున్నాము. గొప్ప భద్రతగల వారే యితరులకు సేవచేయగల్గుదురు.

ఈ సంతోష సూత్రమును యితరులు కూడా ఎరిగియున్నారు. ఆల్బర్ట్ స్వెట్జర్ అనునతడు ప్రపంచ ప్రఖ్యాతగాంచిన సంగీతకారుడు వేదాంతి. తన 30వ యేట వైద్య కళాశాలలో ప్రవేశించి పట్టభద్రుడ య్యెను. అతడు ఆఫ్రికా వెళ్లి గేబాను ప్రాంతములో యున్న ప్రజలకు వైద్యసేవ లందించెను. 1952లో అతనికి నోబెల్ శాంతి బహుమానము లభించెను. ఆ ధనముతో ఆఫ్రికాలోని తన ఆసుపత్రిని అతడు విస్తరించెను. ఆఫ్రికా ఖండములో అడవులలో అనాగరిక ప్రజలమధ్య జీవిస్తూ అతడు అనేక కష్టనష్టముల కోర్చెను. అతడు మరణించకముందు ఇట్లు చెప్పెను: "నీ అదృష్టము ఎట్లుం డునో నాకు తెలియదు. గాని ఒకటి మాత్రము నేనెరుగుదును, మీలో పరిచర్య చేయుట ఎవరు వెదకి కనుగొందురో వారే సంతోషభరితు లగుదురు".

నీవు నిజముగా సంతోషముగా యున్నావా? దీని సూత్రము వినమ్రత గల పరిచర్యలో యున్నది. ఈ సూత్రము అందరు పాటించ వచ్చును. నీవెంత ధనవంతుడవైనను, ధనహీనుడవైనను సరే, ఎంత విద్యావంతుడవైనను విద్యలేని వాడవైనను సరే, ఏ దేశస్థుడవైనను సరే ఈ సూత్రమును నీవును పాటించ వచ్చును. దేవునికి యితరులకు ప్రేమవలన పరిచర్య చేయుటకు ఎవరు యిష్టపడుదురో అట్టి వారికి సంతోషము లభించును. ఒక సేవకుని వలె జీవిం చుము. అప్పుడు నీవు అంతరంగిక శాంతిని, సంతోషాన్ని, సంతృప్తిని పొందగలవు. అందరు కోరుకొనేది అదే. దేవుడట్లు వాగ్దానము చేసారు. నీవు దానిని నమ్ముదువా?

– జెర్రీ బేట్స్

# ఒక క్రొత్త జీవితము

## (A New Life)

**- Brent Smith**

పాపము వలన కలుగు గొప్ప అంధకారమును, వినాశనమును ఎరిగినవారు క్రీస్తులో యున్న క్రొత్త జీవిత ఆశీర్వాదములను గూర్చి కృతజ్ఞత కలిగి యుందురు. "ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించును" అని యేసు చెప్పెను (లూకా 7:47). వేశ్యయైనా, త్రాగుబోతు అయినా, జగడగొండియైనా, అబద్ధ మాడువాడైనా, దేవుని యొక్క ఆశ్చర్య కరమైన కృపనుండి ఎవడును దూరము గా లేడు. అట్టివాడు దేవుని దగ్గరకు వచ్చుటకు నిరాకరిస్తే తప్ప దేవుని కృప ఎంతపాపినైనా రక్షించ గలదు. " మీరు మీ పాపములచేతను అపరాధముల చేతను చచ్చినవారై యుండగా.... అని పౌలు ఎఫెసీయులకు వ్రాసాడు (ఎఫెసీ 2:1). చాలకాలము నుండి పాపములో జీవించుచున్నాము, మేము రక్షింపబడుట అసంభవము అని కొందరు తలుస్తారు. క్రీస్తును సిలువ వేయుము అని కేకలు పెట్టిన జనసమూహములోని వారు రక్షింప బడిగలిగితే, నీవు నేనుకూడా రక్షింపబడ గలము (అపొ.కా. 2:37).

మన జీవితం మరల ఆరంభించు కోవచ్చును. పాప అంధకార జీవితమును గూర్చినీవు విసుకు జెందలేదా? నీవు నీ జీవితాన్ని వెలుగులో జీవించ వచ్చును! దేవుడు నిన్ను తీసికొని, లేపి పరలోక మందు ఆయనతో కూడా కూర్చుండ బెట్టును (ఎఫెసీ 2:6). నీవు నీపాపముల నుండి తిరిగి, మారుమనస్సునొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందితే, ఆ నీటి సమాధినుండి నూతన జీవితము జీవించుటకు ఆయననిన్ను నడిపించును. క్రీస్తుతో నూతన జీవితం నీకు ఆరంభమగును (రోమా 6:7-8). ప్రజలుమారి మంచిగా జీవించగలరు. నీవు, నేనుకూడా మారగలము.


అది సులభంకాదు, గాని సాధ్యమే. పాప జీవితము కూడ సులభము కానేకాదు. దేవుని తట్టు తిరుగుటకు మనము నిశ్చయము చేసికొన్నప్పుడు, ఆయన మనకు సహాయము చేయును.

"దేవుని యొద్దకు రండి; అప్పుడా యన మీ యొద్దకు వచ్చును. పాపులారా మీ చేతులను శుభ్రము చేసికొనుడి; ద్విమనస్కులారా మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి, వ్యాకులపడుడి, దుఃఖపడుడి, యేడువుడి. మీ నవ్వు దుః ఖమునకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి. ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (యాకోబు 4:8-10).

-బ్రెంట్ స్మిత్

# విచిత్రమైన పరిసయ్యులు
## (Peculiar Pharisees)

- Keith Parkar



యూదులలో పరిసయ్యులు ఒక విచిత్రమైన గుంపు. భక్తిగలవారు గాని నీతిగలవారుకారు. సంప్రదాయ బద్ధులుగాని యదార్థవంతులుకారు. అహంభావము గలవారు గాని దుఃఖపడు వారుకారు. మత్తయి 23 చదువుము. వారి మతమును గూర్చి యేసు మనకు కొంత తెర విప్పుతారు. మొదటిగా వారేమి బోధించిరో దాన్ని అవలంబించ లేదు. "గనుక వారు మీతో చెప్పు వాటినన్నిటిని అనుసరించి గైకొనుడి, అయినను వారి క్రియల చొప్పున చేయకుడి, వారు చెప్పుదురే గాని చేయరు" అని యేసు వారిని గూర్చి

చెప్పారు (మత్తయి 23:3). వారు బోధించేది ఒకటి, చేసేది ఇంకొకటి, వారి మాటలతో వారినడక సరిపడలేదు. వింతైన పరిసయ్యులు!

రెండవదిగా వారిదంతా ఇతరులకు కనబడుటకు మాత్రమే జరిగించు మతము! "మనుష్యులకు కనబడు నిమిత్తము తమ పనులన్నియు చేయుదురు" (మత్త 23:5). వారు చేయునదంతా అభినందించబడాలని కోరుకొనేవారు, వారేమిచేసినా ప్రదర్శణ కొరకేచేసేవారు. వింతైన పరిసయ్యులు!

మూడవదిగా, వారికి ప్రాముఖ్య సంగతులు స్వల్పముగాను, స్వల్పమైనవి ప్రాముఖ్యముగానుతోచేది. ఈ తిరగ రాతలో వారు పట్టభద్రులు. వారు "పుదీనాలోను, సోపులోను, జీలకర్రలోను పదియవవంతు చెల్లించి ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను, అనగా న్యాయమును కనికరమును విడిచి పెట్టారు" (మత్తయి 23:23).

నాల్గవదిగా వారు వెలుపల శృంగారముగా అగుపడుదురు గాని లోపల అసహ్యమైనవారు. "వారు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుదురు గాని లోపల వేషధారణ తోను అక్రమముతోను నిండియున్నారు" (మత్తయి 23:28). వారి చేతులు శుభ్రమేగాని వారి హృదయము కాదు. వారికి గుండె మార్పు అవుసరము. ఈ విచిత్రమైన పరిసయ్యులు!


ఐదవదిగా వారు పారంపర్యా చారము లను నొక్కివక్కాణించేవారు గాని సత్యమును పాటించేవారుకాదు. "మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు" (మత్తయి 15:6). వారికి దేవుని సత్యవాక్యము. మానవుల పారంపర్యా చారము సమానము. సత్యము పారంపర్యాచారము ఒకదానితో ఒకటి కలిసి వారికి గడిచేవి ఈ వింత పరిసయ్యులకు!

కొన్ని ప్రశ్నలు : 1) "నీవు బోధించేది అనుసరించుచున్నావా? నీవు చెప్పినట్లు నడుచుచున్నావా? నడుచు చున్నట్లు చెప్పుచున్నావా? 2) నీ మతమంతా అందరికీ కనబడేటందు కేనా? దేవునికి నీవేమిచేయు చున్నను ప్రజలు తెలిసికొన గోరుచున్నావా? 3) నీకు స్వల్పమైనది ముఖ్యమా? ముఖ్య మైనవి స్వల్పమా? పెద్దసంగతులు చిన్నవిగాను చిన్నసంగతులు పెద్దవిగాను నీవు చేయుదువా? 4) నీవు పైకి అందముగాను, లోపల కుళ్లుతోను నిండియున్నావా? నీ చేతులున్నంత శుభ్రముగా నీ హృదయమున్నదా? 5) సత్యము కంటే పారంపర్యమును ఎక్కువ గౌరవింతువా? నీవు సత్యాన్వేషివా లేక పారంపర్యాచార అన్వేషివా? వింతైన పరిసయ్యులు! అంతకన్నా వింతైన క్రైస్తవులు!!

– కీత్ పార్కర్

# క్రీస్తుతోకూడ లేపబడిన వారు, దేవునిచే ఎంచుకొనబడిన వారు
## (Raised with Christ, Elect of God)

- Wayne Barrier



క్రీస్తుతో కూడ లేపబడిన వారి యొక్క గుణగుణాలను సింపుల్‌గా కొలస్స 3:1-17 వచనములు వర్ణించుచున్నవి. అట్టివారు దేవునిచే ఏర్పరచుకొనబడినవారు.

"మీరు క్రీస్తుతో కూడ లేపబడిన వారైతే పైనున్న వాటినే పెదకుడి. అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి యున్నారు. పైనున్నవాటి మీదనే గాని భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు.

"కావున భూమి మీదనున్నమీ అవయవములను అనగా జారత్వమును అపవిత్రతను కామతురతను దురాశను విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటి వలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును. పూర్వము వారిమధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి.

ఇప్పుడైతే మీరు కోపము ఆగ్రహము దుష్టత్వము, దూషణ మీనోటబూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి, ఒకనితోఒకడు అబద్ధ మాడకుడి, ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతోకూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించిన వానిపోలికె చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు. ఇట్టివారిలో గ్రీసు దేశస్థుడని యూదుడని భేదము లేదు. సున్నతిపొందుటయని, సున్నతి పొందకపోవుటయని భేదములేదు. పరదేశియని, సిథియునుడని, దాసుడని, స్వతంత్రుడని లేదుగాని క్రీస్తేసర్వమును అందరిలో ఉన్నవాడునైయున్నాడు.

కాగా, దేవుని చేత ఏర్పరచబడిన వారును పరిశుద్ధులును ప్రియులునైన వారికి తగినట్లు మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును వినయ మును సాత్వికమును దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి. ప్రభువు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును క్షమించుడి. క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి; అందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి. సంగీతములతోను కీర్తనల తోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనినొకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చిగానము చేయుచు. సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. మరియు మాటచేతగాని, క్రియచేతగాని మీరేమిచేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు సమస్తము ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:1-17).

క్రైస్తవ జీవితాన్ని గూర్చిచెప్పు వచనములు ఇవిమాత్రమేకాదు గాని అవి క్రైస్తవుని యొక్క దైనందిక జీవితాన్ని పలు విధములుగా ప్రస్తావించుచున్నవి. నేటి ఆధునికయుగంలో దేవుని వాక్యము కోరుచున్న అనేక సంగతులు మనకు కనబడవు. క్రైస్తవుల నూతన జీవిత విధానములో జీవించు నిమిత్తము ఈలోకములో నుండి పిలువబడినవారు. ఒకడు మానవ దృక్పథాన్ని బట్టి క్రైస్తవుడని పిలువబడవచ్చునుగాని ఈ లేఖనములలో వర్ణించబడిన అనేక సంగతులను అతడు ఉల్లంఘించు చుండవచ్చును. మనం దేవుడు కోరునట్లుగా నడుచుకొనుటకు శ్రద్ధగా దేవుని వాక్యమును పాటించవలెను. క్రీస్తుతోకూడ లేపబడి దేవునిచే ఏర్పరచ బడినవారమైతే అట్లు జీవించుటకు శ్రద్ధ కలిగియుండవలెను.

– వేయిన్ బేరియర్

# " నీతి యావత్తు జరిగించుటకు"
## (To Fulfill all Righteousness)

**- Russ McCullough**

లేఖనములు దైవావేశ పూరిత మైనవి (యోహాను 20:21-23; 2 తిమో 3:16). ప్రాముఖ్యము కాని లేఖన భాగములు యేమీ బైబిలు నందులేవు. గాని కొన్ని లేఖనములు మన దృష్టిని ఆకర్షించునట్లుండును. మత్తయి 3:15 అట్టిది : యోహాను దగ్గరకు బాప్తిస్మము పొందుటకు యేసురాగా అతడాయనను నివారింపజూచెను గాని "యేసు- ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగి యున్నదని అతనికి ఉత్తరమిచ్చెను".

మన దేవుడు ఎన్నడు మార్పు జెందని వాడు. అందువలన కాలమును బట్టి ఆయన మార్పు జెందడు. ఒకటి మాత్రమే దీనిని గుర్తించగలము. ఆయన ఏర్పాటుచేసిన రక్షణ సంకల్ప విషయంలో నీరు ఎల్లవేళలా ఇమిడియున్నది! మన పితరుడైన నోవహు, అతని కుటుంబము నీటి మూలముగా రక్షింపబడిరి (ఆదికా 7,8 అధ్యా; I పేతురు 3:18-22). ఇశ్రాయేలీయులను మోషే నీటి ద్వారా ఐగుప్తు బానిసత్వము నుండి రక్షించెను (నిర్గమ 14: I కొరింథీ 10:1-4), చివరిగా ఇప్పుడు రక్షింపబడగోరు వారందరు నీటి బాప్తిస్మము పొందవలసియున్నది (అపో.కా. 2:37-39; రోమా 6:1-7; కొలస్స 2:11-12, I పేతురు 3:21-22). దేవుడు తనకుమారుడైన యేసుక్రీస్తును యోహాను ద్వారా యోర్దాను నదిలో ముంచుటవలన నీటి బాప్తిస్మము యొక్క నిలకడ తత్వాన్ని బయలుపరిచారు. యేసు నీతియావత్తు జరిగించుటకు బాప్తిస్మము పొందారు!

మత్తయి 3:15 మనకు మూడు ప్రాముఖ్య సంగతులను ఘోషించు చున్నది. ఆదికాండము నుండి మలాకీ వరకు ప్రకటింపబడుచున్న దేవుని చిత్తాన్ని ఈ ఏకైక క్రియ మనకు సంపూర్ణముగా చూపించుచున్నది. రాబోవు రాజ్యములో యుండగోరు వారందరు చేయవలసిన మాదిరిని అది స్థిర పరచుచున్నది. కుమారుడైన యేసు త్రియేక దేవుని చిత్తానికి సంపూర్తిగా విధేయత చూపుటలో దేవుని యొక్క ఆమోదమును పొందెనను సంగతిని అదిమనకు అది తెలియజేయుచున్నది.

"నీతి యావత్తు జరిగించుట కొరకు" అను మాటలు ఏకైకమైనవి. అవి ఆశ్చర్యమైనవి. లేఖనాల్లో ఈ మాటలు

మరొకచోట ఎక్కడా కన్పించవు. రాబోవు రాజ్యప్రవేశమునకు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము అవసరమని అవి తెలియజేయుచున్నది. పాపక్షమాపణ కొరకు అనుమాటలు 23 సార్లు బైబిలునందు మన కనబడును. "నీతి యావత్తు జరిగించుటకు " అనగా to Fulfill, గ్రీకులో Pleeroo అని యున్నది. అంటే నింపుటకు, సంపూర్ణము చేయుటకు, పూర్తిగా యిచ్చుటకు, సంపూర్తిగా నింపుటకు అని యర్థము.

"నీతియావత్తు నెరవేర్చుటకు ఈలాగు కానిమ్మని" యేసుచెప్పుటలో పాత నిబంధన అంతయు సంగ్రహించ బడి ఈ ఒక్క క్రియలోనే, అనగా ఆయన పొందిన బాప్తిస్మములోనే యున్నదని యేసు యొక్క ఉద్దేశ్యమై యుండెను. ఇక్కడ ఆయన తన బహిరంగ పరిచర్య ప్రారంభించారు, నీటి బాప్తిస్మము యొక్క ఆవశ్యకతను ఇక్కడ ఆయన ఉద్ఘాటించారు. మానవావతారుడైన ఆయనకు ఇక్కడ తండ్రి యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు ఆశీస్సులు లభించెను. ఈ సంఘటన యొక్క ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయకూడదు.

యేసుప్రభువు యొక్క గమ్యము, కృషి అంతయు లేఖనములను నెరవేర్చుటయే (మత్తయి 5:17). ఆయన ధర్మశాస్త్రమును, ప్రవక్తల వచనములను, అనగా పాతనిబంధన నంతటిని నెరవేర్చుటకు వచ్చెను. పాతనిబంధనలో బయలు పరచబడిన దేవుని చిత్తమును క్రియారూపముగా ఆయన సంపూర్ణముగా నెరవేర్చుటకు వచ్చెను. ఆయనయందు దేవుని వాక్యము యొక్క సర్వసంపూర్ణత నెరవేరునట్లు ఆయన ఏతెంచెను. ఆయన దేవుని వాగ్దానమునకు నెరవేర్పుగా ఆయన విధేయత చూపించెను (మత్తయి 3:15) దేవుని వలన యేది నియమింపబడెనో, దానిని ఆయన అంగీకరించడానికి సంపూర్తిగా లోబడెను.

మానవుడు బాప్తిస్మమును అంగీకరించి దానికిలోబడాలి. ఏల యనగా పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెననునది దేవుని చిత్తము. అది దేవుని ఆజ్ఞ, దేవుని మాదిరియై యున్నది. యేసు యోహాను దగ్గర బాప్తిస్మము పొందుటలో ఆయన మనకు మాదిరిగా యున్నారు (మత్త : 3:10). దానిని క్రీస్తు అందరికీ ఆజ్ఞాపించెను (మార్కు 16:15-16), దానిని క్రీస్తు అపొస్తలులకు ఆజ్ఞాపించెను (మత్తయి 28:18-20), మరియు దానిని అపొస్తలులు కూడా ఆజ్ఞాపించిరి (అపొ.కా 2:38-41).

యొర్దానునదిలో యేసు యోహాను బాప్తిస్మము పొందిన మంచిమాదిరి వలన దేవునికిస్తోత్రము .

– రస్ మెకల్లో

# జీవితము విలువైనదా?

## (Is Life worth Living?)

- Roy Beaslay

జీవితము విలువైనదా? కొందరు కాదని నిశ్చయించుకొని తమకు తాముగా నాశనమును కొని తెచ్చు కొందురు. కానీ దేవుడు జీవితమనేది ఎంతో విలువైన దానిగా చెప్పుచున్నారు.

విలువైన జీవితాన్ని ఎవ్వరూ కలిగి యుండలేరు గానీ జీవితమును విలువైనదానిగా మార్చుకొనవచ్చును. జీవితాన్ని జీవించవలెనే గాని దుఃఖ కరముగా చేసికొనకూడదు. జీవించటం అనేది ఒక కళ. ఈ కళను క్షుణ్ణంగా అభ్యసించిన వారు చిత్రకారులకంటే, లేదా శిల్పకారులకంటే గొప్పవారుగా కనబడతారు. జీవించడానికి, ఏదో ఒక రకంగా బ్రతికి ఉండటానికి చాలా వ్యత్యాసము గలదు. నీ జీవితం అనేది కేవలం నీవు మలచుకొనే విధానం మీద ఆధారపడియున్నది. దేవుని వాక్యము సంతోషకరమైన మరియు జయకరమైన జీవితంలోని మర్మాన్ని తెలియజేస్తుంది. అది మనలో ప్రతి ఒక్కరు నేర్చుకొనదగిన కళ. కానీ దానిని నేర్చుకొనుటకు కొంత సమయాన్ని వెచ్చించి కృషిసల్పవలసి యుంటుంది.

### కృషిచేయాలి

సంతోషకరమైన జీవితానికి పనిచేయుట చాలా ముఖ్యము. ఏపని చేయకుండా సరదాగా కాలక్షేపము చేయువారు ఈ లోకములో మిక్కిలి దుఃఖపడువారుగా కన్పడుచున్నారు. బద్దకస్తుని మనస్సు దయ్యానికి నిలయమై యున్నది. బద్ధకమనేది అసంతృప్తిని, జీవితములో చేదును మిగిలుస్తుంది. అది ఒకని బాధలకు, కష్టాలకు గురి చేస్తుంది. మానవుడు పని చేయవలెనని దేవుని సంకల్పము. ఆయన ఆదామును, హవ్వను సృష్టించి ఏదేను వనములో పెట్టినపుడు ఆయన వారికి ఒక పనిని అప్పగించి యున్నారు. ఆయన ఈ తోటను బాగుచేసి శుభ్రము చేయమని వారిని ఆదేశించెను. పనిలో నిమగ్న మగుటచేత కలిగే సంతోషము, సంతృప్తిని గురించి ఆయనకు తెలియును.

### ప్రేమించాలి

ప్రేమ విలువైన జీవితాన్ని యిస్తుంది, జీవితములో కలిగే బాధలు ఒడుదుడుకుల నుండి చేదును తొలగించివేస్తుంది. ప్రేమలేని జీవితము అర్ధములేని జీవితము. మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రిక 13వ అధ్యాయము చదివినట్లయితే ప్రేమకు గల అర్థము తెలుస్తుంది. ప్రేమ సంతోషాన్ని కలుగజేస్తుంది. ప్రతి ఒక్కరు ప్రేమింపబడవలెనని కోరతారు గానీ యితరులను ఎట్లు ప్రేమింపగలరు? ప్రేమింపబడటానికి బదులుగా

ప్రేమించడం నేర్చుకొనవలెను. ప్రేమ వలన ఆనందము కలుగును.

పరులయందు ఆసక్తి కనబర చుము. అది జీవితాన్ని విలువైన దానిగా చేస్తుంది. ఈ లోకంలో "స్వార్థ చింతన" అనేది చాలా ఎక్కువ. మంచి సమర యుని కథ విన్న ఒక బాలుని ఆ కథలోని నీతిని గురించి అడిగినపుడు, అతడి సమాధానము ఈ విధముగానున్నది. నేను ఆ కథద్వారా నేర్చుకొన్న నీతి యేమిటంటే "నేను కష్టాలలో ఉండిన పుడు నా పొరుగువారు నాకు సహాయము చేయవలెను". ఆ బాలుడు అర్థముచేసి కొన్న రీతిలోనే మనముకూడ అర్థము చేసికొనుచున్నాము.

**ఇతరులయెడల ఆసక్తి కనబరచాలి**

పరులయందు నిజముగ ఆసక్తి కనబరుచుము. "నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు" అను దానిని నేర్చు కొనుము (మత్తయి 22:39). పొరుగువాని మంచిని కోరుము. అతడు అవసరములో నున్నపుడు ఆదుకొనుము. ఒకవేళ అతడు తప్పిపోయినట్లయితే క్రీస్తు నొద్దకు తోడ్కొనిరమ్ము. "పుచ్చుకొనుట కంటే యిచ్చుట ధన్యమని" గుర్తుంచు కొనుము.

జీవితం విలువైనది. మన మందర ము, భిన్నమైన తలాంతులను మరియు భిన్నమైన అర్హతలను కలిగియున్నాము. ప్రకృతి సిద్ధముగా మనకు కలుగని దానిని గురించి నిందించవద్దు. దానికి బదులుగా మనకు ఉన్నదానిని విశ్వా సము కలిగి ఉపయోగించు కొందాము. ఒక్క తలాంతు కలిగియున్నవాడు తృణీకరించ బడినాడు. దానికి కారణము అతని దగ్గర ఒక్క తలాంతు మాత్రమే ఉండుట వలన కాదుగాని అతడు దానిని ఉపయోగించ నందువల్ల తృణీకరించ బడినాడు. మనకున్న తలాంతులను మన యోగ్యతను బట్టి ఉపయోగించవలెను. నీలో ఏదైన లోపము ఉండవచ్చును. దానిని అంగీకరించుటకు నేర్చుకొనుము. అదే విధముగా నీలో దాగియున్న యితర యోగ్యతలను ఉపయోగించుట నేర్చు కొనుము.

జీవించడానికి నిన్నునీవు అర్హుడవుగ ఎంచుకొనుము. నీయంతట నీవు మాత్రమే జీవించవలెను. నిన్ను నీవు అభిమానించుకొనే విధముగ జీవిం చుము. నిన్నునీవు గౌరవించు కొనున ప్పుడు, యితరులు నిన్ను గౌరవిస్తారు. నిజాయితి కలిగి జీవించుము. నీ మనస్సాక్షి నిన్ను గద్దింపనియ్యకుము. గద్దించే మనసాక్షి కలిగియుంటే అది సంతోషమును నాశనము చేయును, వ్యక్తిత్వాన్ని దెబ్బతీయును. ఆరోగ్యమును పాడుచేయును మరియు అది నీ నిద్రను పాడుచేయును.

దినమంతా జీవించుము. జీవించ డానికి యిది ఒకటి మాత్రమే మార్గము. నిన్న అనునది గతము కావున నిన్న జీవించలేము. అదే విధముగా రేపు అన్నది భవిష్యత్ కావున రేపు జీవించ లేము.

– రోయ్ బీస్లే.

# తమ్మును తాము అప్పగించుకొనిరి!

## (They Devoted Themselves)

**- Tommy Hicks**

క్రీస్తు సంఘమునందు తమ్మును తాము అప్పగించుకొనిన వారు మనకు చాలామంది కనిపిస్తున్నారు. మత్తు మందులకు అప్పగించు కొన్నవారు లేక ఏ పాపమునైనను అభ్యసించువారు కాదు గాని, ఫొర్మునాతు, అకాయికు, స్తెఫను వంటి తమ్మును తాము అప్పగించు కొనినవారి అవసరము ఉన్నది. స్తెఫను యింటి వారిని గూర్చి అపోస్తలుడైన పౌలు యిట్లువ్రాసెను: "స్తెఫను యింటి వారు అకయయొక్క ప్రథమఫలమై యున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్యచేయుటకు తమ్మును తాము అప్పగించుకొనిరి" (1 కొరింథి 16:15). అప్పగించుకొనుట అనగా సమర్పించు కొనుట, లేక ఏదైన ఒక అలవాటుకు వశుడైపోవుట లేక లోబడుట అని నిర్వచింపవచ్చును. స్తెఫను యింటి వారు తమ్మును తాము పరిచర్యకు అప్పగించు కొని, తోటి పరిశుద్ధులకు వీలైనంత వరకు వారి అవసరములలో సహాయము చేసి, ఆతిధ్యము నిచ్చి, వారిని ప్రోత్స హించిరి. వారి పరిచర్యనుబట్టి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : "అట్టివారికి పనిలో సహాయము చేయుచు ప్రయాస పడుచుండు వారందరికిని మీరు విధేయులైయుండుడి. స్తెఫను, ఫొర్మునాతు అకాయికు అనువారు వచ్చినందున సంతోషపడుచున్నాను. మీరు లేని కొరత వీరు నాకు తీర్చి నా ఆత్మకును, మీ ఆత్మకును సుఖము కలుగజేసిరి. గనుక అట్టివారిని సన్మానించుడి" (1 కొరింథీ 16:16-18).

### సమర్పణ జీవితం

క్రైస్తవులందరు క్రీస్తునకు అప్పగించుకొనవలెను. నమ్మకమైన పరిశుద్ధులే నిజముగా యేసునకు సమర్పించుకొనినవారు, వారి జీవితము లను ఆయన వశములో ఉంచిరి; వారు వాడుకగా ప్రభువు అధీనమందుండి సేవచేయుచున్నారు. ప్రభువును ఆనంద పరచుట యందు వారు లీనమైపోయిరి. క్రీస్తునకు సమర్పించుకొనుచు ఉండుట అనగా ఆయనను మన ధ్యానమునకు కేంద్రమై, మన ఆరాధనామూర్తిగా చేసికొనుటయే. "మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు. అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీ 4:17, 18). అందువలన మనం "విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన

యేసువైపు చూచుచున్నాము" (హెబ్రీ 12:2). మనము యేసునకు సమర్పించు కొనినందు వలన మన జీవితములు ఆయన అధీనమందుంచియున్నాము. ఆయనకు లోబడుటలో మనలను మనము ఉపేక్షించు కొనవలెను (మార్కు 8:34). లోకము యొుక్క మూల పాఠముల విషయమై మృతినొంది (కొలస్స 2:20), సమాధి చేయబడి క్రీస్తుతో లేపబడుము (రోమా 6:3-5). అప్పుడు పౌలుతో యిట్లుచెప్పగలవు: "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాను క్రీస్తే నాయందు జీవించుచున్నాడు, నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2:20).

**విధేయత**

మనము యేసునకు అప్పగించు కొనుట అనగా ఆయన యొుక్క చిత్తమునకు విధేయులమై అలవాటుగా సేవ చేయుట, మనము విధేయతతో ఆయన చిత్తమునకు అప్పగించుకొంటేనే తప్ప మనము ఆయనను సేవించలేము. పౌలిట్లు చెప్పెను : "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించు కొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకేగాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?" (రోమా 6:16). క్రీస్తు యెడల మన పరిచర్య ఎడతెగనిదిగాను సంశయింపరానిదిగాను ఉండవలెను. మరియు అది చల్లగానైనను, నులివెచ్చగా నైనను ఉండవలదు (ప్రకటన 3:15, 16). మన దేవుని యెడలనున్న ప్రేమయే మనకు అపేక్ష పుట్టించును. "మరియు మన మాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయు చున్నాము గనుక మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరకును" (I యోహా 3:22). "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15). గనుక తప్పక మనము క్రీస్తునకు అప్పగింప బడవలెను. నిజానికి ఆయనకు అప్పగించుకొనుట అంటే ఏమిటో మనము తెలిసికొనవలెను. "మన మాయన యందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగి యున్నాము" (అపొ.కా. 17:28).

క్రీస్తునకు తమ్మును తాము అప్పగించుకొనిన వారు ధన్యులు. ఎందువలనంటే, ఆయన మన అవసర ములను తీర్చుట మాత్రమేగాక పుష్కలమైన ఆశీర్వాదములను కుమ్మరించును. జీవించు ప్రతివానికి క్రీస్తుయొుక్క అవసరమున్నది.

-టామీ హిక్స్.

# " నేను దీనిని చేసియుంటిని"

## ( I have done this)

**- Betty Choate**



పూర్వకాలమునుండి ప్రపంచములో గల సమస్యలను నేను చూడగా, "నేను పరలోకమునకు వెళ్లినప్పుడు, దేవునికి అవిధేయత చూపి తినకూడని పండ్లు తినుట వలన హవ్వ ఈ లోకము లోనికి తెచ్చిన తప్పిదములను నేను ఏవిధముగా అనుభవించినది ఆమెకు సరిగా తెలియచెప్పెదను" అని తలంచి తిని. ఆ విధమైన నేరారోపణను చేయుచున్న అనుభవము మనందరము కలిగిన వారమే. ప్రకృతిలో పడుశ్రమలు, రోగముల వలన కలుగు బాధలు, వృద్ధాప్యమువలన వచ్చు బాధలు, మరణము వలన వచ్చు నాశనము - ఇవన్నీ మొదటి పాపము యొక్క ఫలితములు.

కాని హవ్వనుగూర్చి దయతో ఆలోచించవలెననునది నా నిజమైన అపేక్ష. బహుశ ఆమె చాలా కాలము జీవించియుండవచ్చు. ఎందుకనగా ఆదాము మరణించినప్పటికి అతనికి 930 సం॥లు కనుక ఆమె చేసిన ఆ ఒక్క తప్పుడు నిర్ణయము వలన కలిగిన అనేక పర్యావసానములు

అనేక, అనేక సంవత్సరములు ఆమెలో ప్రతిబింబించి, యుండవచ్చు. క్షేమకరమైన ఆశ్రయమగు ఏదేను వనమునుండి వెళ్ళగొట్టబడి నపుడు, ఖడ్గజ్వాలలు గల దేవదూతలు వారి మార్గములో అడ్డుకొన్నపుడు ఆదాము చేతిలో చేయవేసి నిలబడి హవ్వ ఏ విధముగా బాధపడి యుండునో ఒకసారి ఆలోచింతము. అడవులు, పొలములు ముండ్ల తుప్పలతోను, గచ్చ పొదలతోను ఆవరింవబడి వాటినే ఉత్పత్తి చేయుచున్నపుడు హవ్వ తన హృదయ మందు ఏడ్చుచు "నేను భూమికి దీనిని చేసియుంటిని" అని తలంచవచ్చు.

క్రూరమైనవిగా, అపాయకర మైనవిగా మారిన జంతువుల నుండి భయముతో వారు పారిపోవునపుడు "నేను దీనిని చేసితిని" అని హవ్వ గుర్తించి యుండవచ్చు. పాపము వలన అర్పణలు అవసరమైనవి. ఆదాము అమాయకమైన, విశాల మైన కన్నులు గల గొర్రెలయొక్క ప్రాణమును తీయుటకు తన కత్తినెత్తినపుడు అతడు పడిన బాధను, విచారమును ఆమె చూచెను. ఆ గొర్రెయొక్క కంఠము నుండి ప్రవహించుచున్న ఎర్రని రక్తమువలె ఆమె కన్నీళ్లు ఎంత వెచ్చగా యుండియుండునో కదా! "నేను దీనిని చేసితిని" అని ఎంత గానో విలపించి యుండిఉండును కదా!

ఆదాము మొట్టమొదటి సారిగా రోగముతో యున్నపుడు, ఆమె హృదయమందు భయముతో ఆందోళన చెందుచూ అతని బాధను గమనించి యుండియుండును. ఆమె దినదినము అతని మంచము ప్రక్కనే యుండి కనిపెట్టుచు అతడు అనారోగ్యము నుండి విడుదల కావాలని, తిరిగి శక్తిని చేకూర్చుమని ప్రార్థించుచు, కన్నీరు విడుచుచూ, మిక్కిలి దుఃఖించుచు "నా ప్రియమైన ఆదాముకు నేను దీనిని చేసితిని" అని మిక్కిలి వ్యసనపడి యుండును.

కయీను, హేబెలులు పుట్టి, వారు పెద్దవారైనప్పుడు, అతని సహోదరునిపై కయీనుయొక్క ఈర్ష్యను ఆమె గమనించినపుడు ఆమె యొక్క విచారము కొనసాగుచునే యుండెడిది. ద్వేషముతో కూడిన ప్రతీమాట ఆమె హృదయమును కోతకు గురిచేయుగా "నేను దీనిని చేసితిని" అని గుర్తించినది.

హేబెలు తన స్వంత అన్నచే చంపబడి పొలములో పడియున్నపుడు, రక్తముతో తడిసిన అతని తలను మిక్కిలి వేదనతో ఊయలూగించి యుండెనేమో! ఎంతో కృంగిన హృదయముతో దేవుని వైపుకు తిరిగి "నేను దీనిని చేసితిని! నేను లోకములోనికి పాపమును తెచ్చితిని. నేను ప్రేమించిన ఈ కుమారునికి మొదట చావు ప్రాప్తించినది – నాకు కాదు, సాతానుమాట వినిన నాకు కాదు! దీనిని నేను చేసితిని", నేను "దీనిని చేసితిని" అని విలపించియుండి

యుండును. భయముతో వారు పారిపోవునపుడు "నేను దీనిని చేసితిని" అని హవ్వ గుర్తించి యుండవచ్చు.


నేను హవ్వను చూచునపుడు శాపగ్రస్తమైన మాట ఒక్కటి కూడ పలుకలేను, కొన్ని వందల సంవత్సరముల నుండి, ఆమె పాపము వలన గల్గిన నాశనములను చూస్తూ దినదినము తన్ను తాను శపించుకొని యుండియుండును.

ఒకవేళ హవ్వ అవిధేయత చూపకపోయినట్లయిన వేరొకరు ఆ విధముగా చేయుటద్వారా ఈ లోకములోనికి పాపమును దాని యొక్క పర్యవసానములు వరదవలె ప్రవేశించుటకు ద్వారము తెరువబడియుండును. కొందరు అబద్ధముగా బోధించునట్లుగాక, ఆదిమపాపము యొక్క అపరాధమును మనము కలిగియుండము కాని వ్యక్తిగతముగా దినదినము చేసిన పాపమును అనుభవింతుము. మన జీవితములో చేసిన ఆ పాపముల పర్యవసానములు, హవ్వ అనుభవించిన రీతిగా తుదకు మనలను నడిపించును.

అవును, సంవత్సరముల తరబడి సంవత్సరములు మన పాపము వలన లేక మన తప్పు నిర్ణయముల వలన కలిగిన పర్యవసానములతో మనము నివసించుచున్నాము. మనము నమ్మకస్తులము అయితే మన యొక్క సమస్యల కొరకు లేక మన పిల్లల జీవితములలో గల సమస్యల కొరకు ఎన్నిసార్లు దేవుని యెదుట ఒప్పుకొని, దుఃఖించియుండలేదు. "నేను దీనిని చేసితిని ఎందుకనగా దేవా నీ మార్గమును వెదుకలేదు. అన్నింటికంటే ఎక్కువగా దేవుని ప్రేమించాలి అని నా పిల్లలకు బోధించలేదు. నేను తప్పుడు నిర్ణయములను తీసికొంటిని కనుక ఈ సమస్యలన్ని అభివృద్ధి చెందినవి - నేను దీనిని చేసితిని'' అని ఎన్నిసార్లు మనం విలపించలేదు?

మనము హవ్వను చూచినప్పుడు ఆ రోజు ఆమె వేరుగా ప్రవర్తించి యుండవలసినదని తలంతుము. తద్వారా ఆమెయు, మానవ కోటి అంతయు ఇప్పుడు చెల్లించుచున్న భయంకర మూల్యమునుండి తప్పింపబడి యుండును. అయితే మన జీవితములను మనమే ఒకసారి స్పష్టముగా పరిశీలించి ఇప్పుడే చూచుకొనుట మంచిది.

- బెట్టీ ఛోట్



# సహోదరులు ఐక్యతకలిగి నివసించుట

## (How Pleasant to Dwell Together in Unity)

**- Demar Elam**



“సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు. ఎంత మనోహరము” అని కీర్తనకారుడు అలనాడెప్పుడో వ్రాసాడు. (కీర్తన 133:1). విలువ కట్టలేని అంశము ఐక్యత అని మనం చెప్పుకోవడం కద్దు. ప్రభువు ప్రజల మధ్యనున్న ఐక్యతను ఏ పురుషుడైనా, స్త్రీ అయినా భంగముచేయ నీయరాదు. ఎఫెసులోని పరిశుద్ధులకు పౌలు ఇట్లు హెచ్చరికలిచ్చాడు: “కాబట్టి సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగిన వారై ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతోకూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.” శరీరమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే (ఎఫెసీ 4:1-4).

ఐక్యతను కాపాడుకొనుటలో ప్రతివాని యొక్క వాస్తవికపాత్ర ఇమిడి యున్నది. క్రైస్తవ్యములో విభజనలు, సహోదరులలో విభజనలు దేవుని ఆత్మకు విరుద్ధమైనవని ఖండించబడినది. చీలికలు సంఘమును, సహోదరుల ఆత్మలను నాశనము చేయును. క్రీస్తు యొక్క నామము ధరించిన ప్రతివాడు కూడా ఐక్యతను గూర్చి ఎల్ల వేళలా ప్రార్థించాలి. ప్రయత్నించాలి. ఐక్యతను కాపాడుకొనడం అంటేమాటలు కాదు, చేష్టలుకావాలి. నీవు ఐక్యత కొరకు పనిచేయుచున్నావా? శాంతిని, సమాధానమును వెదకి కనుగొనుటకు క్రైస్తవులు నిర్విరామ కృషి చేయాలి.

సంఘములో విభజనలుపాపము. దేవుడు దానిని అసహ్యించుకొంటారు (సామెతలు 6:19). జగడములు పుట్టించుట కుటుంబములోను, సంఘములోను హేయమైనది. అబద్ధములు, కల్లబొల్లిమాటలు, వదంతులు కల్పించుట వలన జగడ ములు, చీలికలు ఉద్భవించును. నశించుచున్న వారిని క్రీస్తుకొరకు మనం సంపాదించాలంటే, శాంతి సమాధానము అత్యవసరము. ఐక్యతకు ముందు సమాధానము అవసరము. ''కావున యూదయ గలిలయ సమరయ దేశముల యందంతట సంఘము క్షేమాభివృద్ధి నొందుచు సమాధానము కలిగి యుండెను. మరియు ప్రభువునందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను'' (అపొ.కా. 9:31). సమాధానము యొక్క ప్రతిఫలముగా సంఘము క్షేమాభివృద్ధి నొందుచుండెను, శిష్యుల సంఖ్య విస్తరించుచుండెను. మరియు "విశ్వసించిన వారందరును ఏకహృదయమును ఏకాత్మయు గలవారైయుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగిన దంతయు వారికి సమిష్టిగా ఉండెను" (అపొ.కా. 4:32). అట్టిది నేడు మనం కలిగి యుండా లంటే "మనము సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమా 14:19).

అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడు, విభజనలు మొలకెత్తుటకు నేలనుసాగుచేయును. తద్వారా లోకములో అవిశ్వాసము అపనమ్మకము మరింత ప్రబలును. విభజనలు శరీరసంబంధమైనవి (I కొరింథీ 3:1-4). అది ఒకశరీరకార్యము (గలతీ 5:19,20).

"సమాధానపరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు" అని యేసు చెప్పారు (మత్తయి 5:9). క్రైస్తవులందరు ఐక్యతను కాపాడుకొనుట యందును, ప్రోత్సహించుట యందును తమ జీవితకాలాన్ని వెచ్చించాలి. స్థానికసంఘములో నీవు సమాధానకర్తవా? లేక చీలికలకు కారకుడవా?

దేవుని బిడ్డయైన ప్రతివాడు ఆత్మకలిగించు ఐక్యతను కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగి యుండాలి. విభజనలు కలహములు పుట్టించుటకు కారకుడవు కాకుండు నిమిత్తము నిన్ను నీవే జాగ్రత్తగా చూచుకొనుము. అన్నదమ్ములలో జగడములు పుట్టించు వానిని దేవుడు అసహ్యించుకొనును! (సామెతలు 6:19). అది హేయము!!

– డీమర్ ఈలమ్

# అభివృద్ధి చెందుచున్న సంఘలక్షణములు

## (Marks of a Growing Church)

- Ian McPherson

క్రీస్తుసంఘము ఆరంభమైన పెంతెకొస్తునాడు మూడువేల మంది బాప్తిస్మము పొందుట మనము చూడగలము. వారుసంఘముతో చేర్చబడిరి. నాటినుండి గొప్ప అభివృద్ధి జరుగుట మనము గమనించగలము. రెండు అధ్యాయముల తరువాత 5 వేలమంది సంఘముతో చేర్చబడుట మనము గమనించగలము (అపో.కా. 4:4). దీని తరువాత నాలుగు సందర్భములలో యెరూషలేములోని సంఘము వృద్ధియగుటమనము గమనించగలము (అపో.కా. 6:1,7, 7: (1: 9:31). యెరూషలేములోని ఆదిమ క్రీస్తుసంఘము ఎట్లు అభివృద్ధిజెందినదో అదే సూత్రములు నేటికిని వర్తించును (అపో.కా. 2:42-47).

**ఎడతెగక యుండిరి :** "వారు అపొస్తలుల బోధయందును, సహవాసము నందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థనచేయుటయందును ఎడతెగక యుండిరి" (అపో.కా. 2:42). క్రైస్తవులు దేవుని వాక్యజ్ఞానము నందు అభివృద్ధి జెందునట్లు వారు తరుచు కూడు కొనుచుండిరి. ఈ రీతిగా వారి ఒండొరుల సహవాసము బలపడెను. సంఘము కూడుకొనునప్పుడెల్లా సభ్యులందరు హాజరయ్యేవారు.

క్రికెట్‌మేచ్‌కు ఆటగాళ్లు మాత్రమే హాజరైతే ఆ ఆటయొక్క పరిస్థితి, క్రికెట్ క్లబ్ యొక్క పరిస్థితి దీనముగా యుండును. అదేరీతిగా సంఘసభ్యులు కూటములకు ఆరాధనకు హాజరు కాకపోతే సంఘము అభివృద్ధిజెందుట కష్టము.

**భయము కలిగియుండిరి :** "అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేకమహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను" (అపో.కా. 2:43). ప్రతి సభ్యుడు భయము కలిగి యుండకపోతే సంఘము అభివృద్ధి కాజాలదు. "పగ తీర్చుట నాపని, నేనే ప్రతిఫలమిత్తు ననియు మరియు ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుముగదా. జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:30-31). ఈ లోకస్థులకే తీర్పు తీర్చబడునని మనం తరుచు అనుకొంటాము. గాని ఈ వచనం అయితే ప్రభువు తన ప్రజలకు తీర్పుతీర్చునని చెప్పుచున్నది. ప్రభువు యొక్క ఉగ్రతను

బట్టి పౌలు బలమైన సువార్త చేయగలిగెను. "కావున మేము ప్రభువు విషయమైన భయమునెరిగి..." అని 2 కొరింథీ 5:11లో అతడు చెప్పుచున్నాడు. దేవుని గూర్చిన సరియైన భయము కలిగియున్నప్పుడు సంఘములు అభివృద్ధిజెందును.

**ఆదుకొనుచుండిరి :** "విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్థులను నమ్మి అందరికిని వారివారి అక్కరకొలది పంచిపెట్టిరి" (అపొ.కా. 2:44-45). సంఘము ఒక సంస్థకంటే గొప్పది. అది ఒక కుటుంబము! ఆదిమ యెరూషలేము సంఘములో ఒకరి నొకరిని గూర్చి ఎక్కువ ఆసక్తి కలిగియుండిరి. దాతృత్వము ఒక్కటి మాత్రమే సరిపోదు. గాని అదిలేకుండా సంఘము అభివృద్ధి జెందదు (I యోహాను 3:17; ప్రక 2:4; యాకోబు 6:10).

**ఐక్యత కలిగియుండిరి :** "మరియువారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచు ప్రజలందరివలన దయపొందిరి'' (అపొ.కా. 2:46). "సహోదరులు ఐక్యత కలిగినివసించుట ఎంతమేలు ఎంతమనోహరము" అని దావీదు మహారాజు వ్రాసాడు (కీర్తన 133:1). సహోదరులలో ఐక్యత లేనియెడల సంఘము అభివృద్ధి కాజాలదు.

**ప్రజాదరణ కలిగియుండిరి :** వారు "ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారముపుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ.కా. 2:47). సమాజమునకు వేరై సంఘము అభివృద్ధి జెందును. అది సమాజమునకు కనబడాలి (మత్తయి 5:13-14). యెరుషలేము క్రీస్తుసంఘము క్రీస్తుకొరకు ప్రత్యేకముగా జీవించుచున్న సంఘము (I పేతురు 2:9). క్రీస్తును సమాజమునకు చూపించుచుండిరి.

**సువార్తచేయు సంఘము :** అనుదినము రక్షణపొందుచున్నవారిని ప్రభువు వారితో చేర్చుచుండెను. సువార్తను ప్రకటించుచు సభ్యులు తీరిక లేకయుండిరి. వారికి హింస సంభవించినను, చెదరిపోయిన వారు వాక్యము ప్రకటించుచు, ఆత్మలను సంపాదించుచు సంచరించు చుండిరి (అపొ.కా. 8:4).

నాడు యెరూషలేము సంఘము వలె నేడు మనమును అభివృద్ధి జెందాలంటే వారివలెనే నేడు మనము ఉండాలి, పనిచేయాలి. సువార్త వినకుండా లక్షలాదిప్రజలు మరణించుచున్నారు.

**- ఇయన్ మెక్‌ఫర్సన్**

# యేసుక్రీస్తు స్థాపించిన సంఘము

## (The Church that Jesus Built)

**- Charles E. Burch**



యేసుక్రీస్తు స్థాపించిన సంఘము ప్రవచనాంశము. ప్రవక్తయైన యెషయా ఇట్లు చెప్పాడు: "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వతశిఖరమున స్థిరపరచ బడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలువెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబుదేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి. ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును, మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు" (యెషయా 2:2-3). ఈ ప్రవచనము నుండి మనమనేక సంగతులు నేర్చుకొనవచ్చును.

మొదటిగా అది అంత్యదినములలో జరుగును. అపొ.కా. రెండవ అధ్యాయములో జరిగిన, జరుగుచున్న సంఘటనలు అంత్యదినములు అని అపొ. పేతురు చెప్పాడు. అక్కడ సంఘము స్థాపించబడెను. రెండవదిగా యెషయా, యెహోవామందిరమును గూర్చిచెప్పాడు. I తిమోతి 3:15 నుండి యెహోవా దేవుని మందిరమే క్రీస్తు సంఘమని మనము గ్రహించగలము. మూడవదిగా అది యెరూషలేములో ఆరంభమగును. అపొ.కా. 2లో క్రీస్తుసంఘము యెరూషలేములో ఆరంభమైనట్లు మనము నేర్చుకొనగలము. గనుక యెషయా

నిజానికి క్రీస్తు సంఘమును గూర్చి ప్రవచించినట్లు గ్రహించగలము.

మన ప్రభువు సిలువ వేయబడక ముందు ఒక వాగ్దానము చేసారు. ఆయన సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు అని పేతురు. ఒప్పుకొనిన తరువాత (మత్తయి 16:16), యేసు, "ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని" ఆయన చెప్పెను (మత్తయి 16:18). మన ప్రభువుతన సంఘమును స్థాపింతునని ఇక్కడ వాగ్దానము చేసారు. "నేను నా సంఘమును కట్టుదును" అని చెప్పిన ఆయన మాటలను గమనించుము. నాసంఘము అని ఆయన చెప్పినప్పుడు అది ఆయన సంఘమని మనం ఎరుగుదుము. దానిని యేసు తన స్వరక్త మిచ్చి సంపాదించినట్లు అపొ.పౌలు చెప్పాడు (అపొ.కా. 20:28). గనుక ప్రభువు సంఘము ఆయనకే గాని మరెవనికిని చెందదని మన మెరుగుదుము. మరల "నా సంఘమును కట్టుదు నని" యేసు చెప్పిన మాటలను గమనించుము. సంఘములను కట్టుదును అని ఆయన చెప్పలేదు. ఈలోకములో ఆయన అనేక సంఘములను గాక ఒకే ఒక్క సంఘముండవలెనని ఉద్దేశించారు. అందువలననే ఆయన విశ్వాసులందరు ఏకమై యుండవలెనని ఆయన ప్రార్థించారు. "తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండ వలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను" (యోహాను 17:20-21).

క్రీస్తు సమాధినుండి తిరిగి లేచిన తరువాత "ఇహమందును పరమందును సమస్తాధికారము నాకియ్యబడియున్నది" యని చెప్పారు (మత్తయి 28:18). క్రీస్తుకు సమస్తాధికారము ఇయ్యబడి యుంటే, వేరే ఇంకొక సంఘమును స్థాపించుటకు ఎవరికీ ఏ అధికారము లేదు.


నేడున్న వేలకొలది మానవ కల్పిత సంఘములు దేవుని సంకల్పమునకు భిన్నముగా యున్నవి. అందరు ఏకమైయుండాలని ఆయన సంకల్పిస్తే, మానవ కల్పితసంస్థలు అందరినీ విడదీయుచున్నవి. కాలాంతమందు యేసు తన రాజ్యమైన సంఘమును తండ్రికి అప్పగించును. " అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తనతండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము వచ్చును" (I కొరింథీ 15:24). ఆయన తండ్రికి అప్పగించే సంఘములో నీవుందువా?

– చార్ల్సుబర్క్

# ఎఫెసులోని సంఘపెద్దలకు హెచ్చరిక

## (A Charge for the Ephesian Elders)

- Gary Hampton



పెంతెకొస్తునాటికి పౌలు యెరూషలేములో యుండగోరెను. గనుక ఎఫెసులోని క్రీస్తు సంఘపెద్దలు వచ్చి మిలేతులో అతని కలసికొనవలెనని వారికి వర్తమానము పంపెను. వారు రాగానే, అతడు ఆసియాలో పడిన శ్రమలను గూర్చి వారికి తెలియజేసాడు. తాను ప్రభువుకు వినయవిధేయతలతో

సేవజేసాడు. యూదులు అతని ప్రాణమును తీయజూచినా ప్రభువతని రక్షించారు. వారికి బహిరంగముగా వారి సమాజమందిరములలో సువార్త ప్రకటించాడు. ఇంటిలో సువార్తచాటాడు. తురన్నపాఠశాలలో నమ్మకముగా బోధించాడు. మారుమనస్సు, విశ్వాస ములను గూర్చి అతడు యూదులకు, గ్రీసుదేశస్థులకు కూడ ప్రకటించాడు.

యెరూషలేముకు వెళ్లితే బంధింప బడుదునని అతడు ఎరిగి యుండెను. ఆ పట్టణమునకు వెళ్లుచున్నానని అతడు సంఘపెద్దలకు తెలియజేసాడు. పౌలు యొక్క ముఖ్య ఆవేదన అతని భద్రత కాదుగాని, యేసు క్రీస్తు అతనికిచ్చిన బాధ్యతను నెరవేర్చుటయే. అది రాజ్యసువార్తచాటుటయే. మరియు వారిలో ఎవరును అతని ముఖమును మరల చూడరని అతడు తెలియజేసాడు. "కాబట్టి మీలో ఎవరినాశనము విషయమైనను నేను దోషిని కానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు" (అపొ.కా. 20:26-27).


ఆ సంఘపెద్దలు తమ స్వంత ఆత్మలను గూర్చియు, దేవుడు తమ కప్పగించిన సంఘ సభ్యుల ఆత్మలను గూర్చియు జాగ్రత్త వహించవలెనని పౌలువారిని హెచ్చరించాడు. ఏలయనగా వారు క్రీస్తుతన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘమునకు అధ్యక్షులుగా చేయబడ్డారు. వారు జాగ్రత్తగ యుండక పోతే అబద్ధబోధకులు పెద్దలలో నుండి సయితము తలయెత్తి సంఘ సభ్యులను పాడుచేయుదురు. తాను మూడు సంవత్సరములు రాత్రింబవళ్లు కన్నీరు విడుచుచు ప్రతిమనుష్యునికి మానక ఎట్లు బుద్ధిచెప్పెనో ఆ పెద్దలు జ్ఞాపకముంచు కొనవలెనని పౌలువారిని హెచ్చరించాడు.

వారు దేవునియందును ఆయన వాక్యమునందును నమ్మికయుంచాలని, దేవుడు వారు బలవంతులై నిత్య జీవమునకు వారసులుగా చేయునని అతడు హెచ్చరించాడు. తన నిమిత్తమును తనతోయున్న వారి నిమిత్తమును అతడు తన స్వంత చేతులతో కష్టపడి పనిచేసాడు. అతడు వారిధనమును యేమీ ఆశించలేదు. మరియు "పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము" అని ప్రభువైన యేసు చెప్పిన మాటలను వారు జ్ఞాపకము చేసికొనవలెనని చెప్పెను. "అతడీలాగు చెప్పిమోకాళ్లుని వారందరితో ప్రార్థన చేసి" కన్నీటితో వారి యొద్ద సెలవు పుచ్చుకొనెను" (అపొ.కా. 20:13-38).

– గేరీ హేంప్టన్

# ఆత్మీయ బలాఢ్యులు
## (Spiritual Giants)

**- Jerry Bates**



ఆత్మీయంగా బలాఢ్యులైన కొందరిని మనందరం ఎరిగియే యున్నాము. వారు సాధారణంగా చాలా సంవత్సరముల మట్టుకు ప్రభువుసేవ చేసి యుందురు. ప్రజాసేవ చేసి యుందురు మరియు సహోదరులలో ప్రేమగాంచిన వారైయుందురు. బైబిలులో అనేకులైన ఆత్మీయబలాఢ్యులను గూర్చి చెప్పబడినది. అట్టి వారిలో మనం సాధారణంగా అపొస్తలులను గూర్చి తలంచుదుము. అయితే బైబిలులో కొంతమంది యున్నారు. వారిని దేవుడు తప్పక ఆత్మీయంగా బలాఢ్యులని చెప్పును. గాని వారిని గూర్చిమనకు అంతగా తెలియదు, పెద్దగా చెప్పబడలేదు కూడ. అట్టివారిలో ఎపఫ్రొదితుఒకడు.

ఎపఫ్రొదితు పేరు బైబిలులో రెండుసార్లు మాత్రమే చెప్పబడియున్నది. ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రికలో అది వ్రాయబడియున్నది. (ఫిలిప్పీ 2:25;

4:8). క్రైస్తవులలో అనేకులకు అతని గూర్చి యేమీ తెలియదు. మనకు తెలిసినంత వరకు అతడు ప్రసంగాలు యేమీచేయలేదు, సంఘములను స్థాపించ లేదు అయినను అతడు దేవునికి, పౌలుకు ఎంత గొప్పసేవ చేసాడో! అతడు నాసహోదరుడు, జత పనివాడు, నాతోటి యోధుడు, మీ దూత, నా అవసరము నకు ఉపచరించినవాడు అని పౌలు అతని గూర్చి వర్ణించాడు (ఫిలిప్పీ 2:25). పౌలు చెరసాలలో యున్నను అతడు అతనికి పరిచర్యచేసాడు. క్రైస్తవుడైనం దుకు చెరసాలలో వేయబడిన వానికి పరిచర్య చేయడం అంటే ఆరోజులలో అది ప్రాణాలకు తెగించిన పనియే. అంటే నేను కూడా క్రైస్తవు డనేయని ప్రకటించుట అన్నమాట. నిజానికి అతడు క్రీస్తు కొరకు తన ప్రాణాన్ని సయితము లెక్కచేయలేదు. ఏలయనగా చెరసాలలోయున్న పౌలుకు పరిచర్య చేయుచు అతడు తీవ్రమైన రోగముతో బాధపడెను. అతడు దాని వలన చనిపోవుటకు సిద్ధముగా యుండెను (ఫిలిప్పీ 2:27). అయితే అతడు తన్నుగూర్చిగాక అతని రోగమును గూర్చిఫిలిప్పీయులు వినియున్నందున బాధపడెను. తననుగూర్చిగాక క్రీస్తు కొరకు దేనికైనా చేయుటకు సిద్ధపడిన వాడు ఎపఫ్రొదితు.




నీవు ఎపఫ్రొదితు వలెయున్నావా? నేటి సంఘమునకు అతని లాంటివారు కావలసియున్నది. అవసరమున్న పనిచేయుటకు స్త్రీలు, పురుషులు సంఘమునకు కావలెను. వారు గొప్ప పనులేమీ చేయకపోవచ్చును గాని వారు లేకుండా పౌలువలె గొప్ప పనులు సాధించుట అసాధ్యము. అనేక మంది నమ్మకమైన క్రైస్తవులు సహాయము చేయకపోతే ఒక మిషనెరీ పనిచేయలేదు. ప్రతి విజయవంతమైన బోధకుని వెనుక బలమైన క్రైస్తవయోధులున్నారు. ఎపఫ్రొదితు అట్టివారిలో ఒకడు. బహుశా నీవు కూడా వారిలో ఒకడ వేమో! తెరవెనుక నుండి పని చేయు వారందరు అభినందనీయులు (ఫిలిప్పీ 2:29).

– జెర్రీ బేట్స్

# అనుకూల సమయము

## (An Acceptable Time)

- Mark McHorter




"యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు. అనుకూల సమయమందు నేనునీ మొర ఆలకించి నీకు ఉత్తరమిచ్చితిని. రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని. బయలు వెళ్లుడి అని బంధింపబడిన వారితోను బయటికి రండి అని చీకటిలో ఉన్నవారితోను చెప్పుచు దేశమును చక్కపరచి పాడైన స్వాస్థ్యమును పంచిపెట్టుటకై నిన్నుకాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని" (యెషయా 49:8).

దేవుడు యేసుక్రీస్తును భూమిమీద నున్న ప్రజలకు ఒక నిబంధనగా యిచ్చారు. క్రీస్తుద్వారానే మనము రక్షణను గూర్చిన నిరీక్షణ కలిగి యున్నాము. క్రొత్తనిబంధనలో ఈయబడిన షరతులకులోబడుట ద్వారా ఆ నిబంధనలో మనము ప్రవేశింతుము. అనిబంధనలో ఈయబడిన షరతులను బట్టి నడుచుకొనుట ద్వారా దానిలోని వాగ్దానములను పొందగలము.

2 కొరింథీ 6:2లో ఇట్లు చెప్పబడియున్నది: "అనుకూల సమయ మందు నీ మొరనాలకించితిని; రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడు గదా! ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూల సమయము, ఇదిగో ఇదే రక్షణదినము". ప్రతిదినము రక్షణ దినముగా మనము జీవించాలి. అంటే ఆ నిబంధన నంగీకరించడానికి మనము వెనుదీయరాదు, దానికి లోబడడానికి ఆలస్యంచేయరాదు.

ఈ దినమే అనుకూల సమయము. నీవుదేవునికి లోబడుచుయున్నావా? నీవు బైబిలును చదువుచు యున్నావా? లేనియెడల ఇదిగో ఇప్పుడే ప్రారంభించు!!

- మార్క్ మెక్‌హోర్టర్

# ఏది మంచిదోమనమెట్లు చెప్పగలము?

## (How can we tell What is Right?)

- Albert Gardner



మనమొక యిల్లు నిర్మించునప్పుడు కొలత ప్రకారము ఆ పనిచేయుదుము. ఏదైనా వస్తువును కొన్నప్పుడు దాని బరువు చూచెదము. బేంక్‌బేలన్స్ చూచునప్పుడు మొత్తం అంతా కూడుదుము. సత్యం తెలిసికొందుము. అయితే మతసంబంధవిషయాల్లో మనం సత్యము నెట్లు కనుగొంటాము? ఓటు వేయుటవలనా? మన భావములను బట్టియా? అందరికీ ఆమోదమైన దనియా? అనేకులు ఒక దానిన నమ్మి ఆచరించుట వలన అది మంచిదవుతాదా? మిగతా విషయాలలో ఈ పద్ధతులు సరికాకపోతే మతసంబంధ విషయాల్లో మనం అట్లు ఎందుకు చేయాలి? ఈలోకం అంతటికంటె మన ఆత్మ విలువు ఎక్కువ. అయితే ఏది మంచిదో, ఏది సరియైనదో తెలిసికొనునట్లు దానిని స్థిరకొలబద్ధతో కొలవాలి.

**లిఖితపూర్వక వాక్యము ఆఖరి కొలబద్ధ**

మన ఆత్మరక్షణ విషయమై పరలోకం ఎంతో ఆసక్తికలిగియున్నది. అందువలన వాక్యము పరిశుద్ధాత్ముని ద్వారా మనకు లఖించి ఇయ్యబడియున్నది. లిఖిత పూర్వక వాక్యమునకు మానవులు కలుపుటగాని తీసి వేయుటగాని చేస్తే అది తీవ్రమైన ఉల్లంఘన అవుతాది. బైబిలు పరిశుద్ధాత్మావేశము వలన లఖించబడినందున అది ప్రత్యేకమైనది. యూదులను దేవుడిట్లు హెచ్చరించారు. "మీ దేవుడైన యెహోవా యిచ్చిన ఆజ్ఞలను మీకాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుట యందు నేను మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలోనుండి దేనిని

తీసివేయకూడదు" (ద్వితీ 4:2).

అపొ.పౌలు జీవనసూత్రమునిట్లు తెలిపాడు : "సహోదరులారా, మీరు మమ్మును చూచి లేఖనముల యందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింప కూడదని నేర్చుకొనుడి" (I కొరి 6:4). బైబిలుకు కలుపుట గాని, తీసివేయుట గానిచేయరాదనే మరొక హెచ్చరిక ప్రకటన గ్రంథము ఆఖరిలో తెలియజేయ బడినది (ప్రక 22:18-19).

**ఇది మనకు వర్తించు విధానము**

**ప్రభురాత్రి భోజనమును మనం ఎప్పుడు ఆచరింతుము?** పెక్కుమంది ఎప్పుడు ఆచరించుచున్నారు? అనునది ప్రశ్నకాదు. నేనెప్పుడు దానిని ఆచరించాలని కోరుచున్నాను? అనునది కూడా కాదు. బైబిలు మన అంతిమ మార్గదర్శిగా ఉపయోగించుచున్నాము గనుక, అది మనకు యేమి బోధించు చున్నది? "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడు చుండెను" (అపొ.కా. 20:7). ప్రభురాత్రి భోజనము నాచరించువిషయంలో అది ఆదివార మున జరిగించబడెను, జరిగించ వలయునని బైబిలు ఉపదేశించున్నది. ఆదిమ క్రీస్తుసంఘము ప్రతి ఆదివార మున దీనిని జరిగించినట్లు చరిత్ర కూడ నిర్ధారించుచున్నది.

**ఎవరు, ఎందుకు, ఎట్లు, ఎప్పుడు అనునవి బాప్తిస్మము విషయమైన ముఖ్యప్రశ్నలు** : మరల అనేకులు యేమి ఎట్లు చేయుచున్నారనునది మన ప్రశ్నకాదుగాని పరిశుద్ధలేఖనములు ఈ విషయాలను గూర్చి యేమి చెప్పు చున్నవి?

**ఎవరు?** వాక్యమును విని, విశ్వసించి, మారుమనస్సు పొంది క్రీస్తును ఒప్పుకొనడానికి సరిపడ వయస్సు గలవారు బాప్తిస్మమున కర్హులు. ఇంకొక మాటలో పాపము వలన అపరాధులము అని నమ్మువారు (అపొ.కా. 2:38); మార్కు 16:16; అపొ.కా. 17:30; రోమా 10:10).

**ఎందుకు?** రక్షింపబడుటకు, పాప క్షమాపణ పొందుటకు, తమ పాపములను కడుగుకొనుటకు (మార్కు16:16; I పేతురు 3:21; అపొ.కా. 22:16).

**ఎట్లు ?** నీటియొద్దకు వచ్చి, నీటిలో దిగి, ముంచబడుట ద్వారా, నీటిలో పాతిపెట్టబడుట ద్వారా; నీటి సమాధిలో నుండి తిరిగి లేచుట ద్వారా (అపొ.కా. 8:35-39; రోమా 6:3-5).

**ఆరాధన యొక్క నిజమైన కొలబద్ద యేది?** ప్రజలు ఆరాధన చేయవచ్చును గాని దానిని గూర్చి తెలియక పోవచ్చును. ఏథెన్సు పుర ప్రజలు అనేక విగ్రహములనారాధించు చుండిరి,

నిజానికి భక్తిపరులైయుండిరి గాని వారు తెలియని ఆరాధన చేయుచుండిరి. అపొ. పౌలు వారికిట్లు చెప్పాడు: "నేను సంచరించుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దానిమీద తెలియ బడని దేవునికి అని వ్రాయబడియున్నది. కాబట్టి తెలియక మీరు దేనియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచుర పరచుచున్నాను" (అపొ.కా. 17:23).

ప్రజలను భక్తిపరులనుగా చేయుటకు యేసు రాలేదు. అప్పటికే వారు భక్తిపరులైయుండిరి. ప్రజలను ఆరాధన చేయువారిగా తయారు చేయుటకు ఆయన రాలేదు. గాని వారి ఆరాధన సరియైన మార్గమున, సత్యప్రకారముండునట్లు నడిపించుటకు ఆయన వచ్చారు. యాకోబు బావి దగ్గరనున్న సమరయస్త్రీతో ఆయన "దేవుడు ఆత్మగనుక ఆయన నారాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని" చెప్పారు (యోహాను 4:24). నాటినుండి దేవునికి అంగీకార యోగ్యమైన ఆరాధనలో దిగువ సంగతులుండవలెను:

అది దేవునికిచేయు ఆరాధనయై యుండవలెను. మరియు అది సత్యవాక్య ప్రకారముండవలెను. వీటిలో యేదిలేక పోయినా ఆయారాధన వ్యర్థారాధన యగును. అది శూన్యము, పనికి రానిది (మత్తయి 15:9). కొలబద్ద వలె దానిని మనము మార్చలేము. గాని దేవుని వాక్య కొలబద్దతో మన ఆరాధనను పరీక్షించు కొనగలము.

విగ్రహముల సంగతియేమిటి? అవికాని ఆరాధన మూర్తులు. మనం దేవుని మాత్రమే ఆరాధించాలి. సరియైన ఆత్మలేకుండా ఆరాధించగలమా? ప్రజలు వినయ విధేయలతో ఆరాధించుటలో తరుచు విఫలులవుతారు. వారి ఆత్మ మంచిది కాదు. వారి ఆరాధన కూడ మంచిదికాదు.


దేవుని ఆరాధనలో నేను డ్రమ్ములను, కంజరీలను వాడవచ్చునా? చప్పట్లు కొట్టవచ్చునా? తదితర వాద్యములను వాడవచ్చునా? మన ఆరాధన అంగీకరింపబడాలంటే అది సత్యవాక్య ప్రకారముండాలి. క్రొత్త నిబంధన ఆరాధనలో పై సంగతులేమీ కనబడవు.

బైబిలు యేమిచెప్పుచున్నదో దాని ప్రకారము నడుచుకొనుట ఇక్కడున్న సమస్యకాదు. గాని ప్రజలు బైబిలుయేమి చెప్పుచున్నదో నాకు తెలుసు గాని ఈ ఆధునిక యుగంలో దానిని తు.చ. తప్పకుండా పాటించనక్కర్లేదు అని చెబుతారు. రక్షింపబడాలంటే మన అభిప్రాయములు కాదు, దేవుని మాటలే పనికి వచ్చేది!

– ఆల్బర్ట్ గార్డ్‌నర్

# రాజరికములో మన సోదరులు
## (Our Brothers in Royalty)

- Michael King



మంచివాదిరి నెలకొల్పే విషయంలో యేసు క్రీస్తు తరువాత యోసేపును మించిన వారెవరు ఉండరు. వీరిద్దరి జీవితములలోను అనేక పోలికలున్నాయి. యేసుక్రీస్తుకు ఛాయగా యోసేపున్నాడని అనేకులు చెబుతారు. వీరిద్దరికి అనేక సంగతులు సమానముగా జరిగాయి. అన్నిటికంటె ముఖ్యముగా వీరిద్దరు దురభిమానము చేత అప్పగింప బడ్డారు; అమ్మివేయబడ్డారు. వీరిద్దరు 'అసూయచేత అప్పగింపబడ్డారు' (మత్తయి 27:18; ఆదికా 37:1-10).

యోసేపుకు, యేసుక్రీస్తుకు సంభవించిన విపత్తులను గమనించుచు వాటిని వారిద్దరు ఏలాగున ఎదుర్కొన్నారో గమనించుము.

ఈ యిద్దరకు వ్యతిరేకముగా యితరులు పాపము చేసారు, ఇద్దరు ద్వేషించబడ్డారు. వారి స్వజనులే వారిని విసర్జించి వీరిద్దరిని అప్పగించారు. యిది చాల బాధకరమైన విషయము. ఈ యిద్దరు మనుష్యులు నిష్కల్మషులు, యదార్ధవంతులు, దయగలవారు అయినను వీరిని నాశనం చేయడానికి, పేరుపాడుచేయుడానికి యితరులు పూనుకొనాౢరు. అసూయవలన అతని సహోదరులు యోసేపును ద్వేషించినట్లు చెప్పబడింది (ఆదికా 37:4). యేసు ఏపాపము చేయలేదు. అయినను ఆయన విసర్జింపబడినవాడాయెను. (యెషయా 53:1-13). యోసేపు వలె యేసు కూడ తన స్వజనుల యొద్దకువచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరించలేదు. ఆనాటి మతనాయకులు సయితము ఆయనను అంగీకరించలేదు (యోహాను 1:11, మత్తయి 27:1).

ఈ యిద్దరు కూడ కొంత సొమ్ము కొరకు అమ్మివేయబడ్డారు. యోసేపు 20 వెండితులముల కొరకు ఐగుప్తుదేశ వర్తకులకు బానిసగా అమ్మివేయబడ్డాడు (ఆదికా 37:28). యేసునయితే ఇస్కరి యోతుయూదా ముప్పది వెండినాణెముల కొరకు అప్పగించేసాడు. ఆయన ప్రాణమున కతడు అంతవిలువ కట్టాడు (మత్త 27:3-7), అయితే యోసేపు, యేసుకూడ బానిసలుగా యున్నవారి విమోచకుల య్యారు. నీవు ఒకవేళ అమ్మబడితే నీ జీవితానికి ఎంత విలువ కట్టవచ్చును? అది సమంజసమైన విలువ యగునా?

యోసేపు యొక్క గొప్ప ప్రేమవలన యేసువలెయున్నాడు. అతడు తన సోదరులను క్షమించాడు. అర్హత లేకపోయినను వారి కుటుంబాల సంరక్షణకొరకు ఏర్పాట్లు చేసాడు (ఆదికా. 42). మానవజాతి ఇంకను పాపములో యుండగానే యేసు వారి యెడల తన ప్రేమను కనుబరచారు (రోమా 5:8). యేసు జాలి గల రక్షకుడు. తన మిత్రుడైన లాజరు యొక్క సమాధి దగ్గర ఆయన ఏడ్చారు (యోహాను 11:35, 36). ఈ యిద్దరు కూడ గొప్ప ఉత్కృష్టమైన ప్రేమను కనబరిచారు. "తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడునులేడు" (యోహాను 15:13). యేసు యెరూషలేమును గూర్చి అంగలార్చి తన దయను కనుబరిచారు (మత్తయి 23:37).

ప్రాణమును రక్షించుట కొరకు యోసేపు, యేసుకూడ పంపబడ్డారు గాని ఆ పనిచేయుటలో వారిద్దరు ద్వేషింప బడ్డారు. యేసు సిలువయొద్ద కాపలా యున్న శతాధిపతి చెప్పినట్లు "నిజముగా


ఈయన దేవునికుమారుడని" ఒకానొక దినమందు అనేకులు ఒప్పుకొనక తప్పదు (మత్తయి 27:54). యేసు తనప్రజలను రక్షించుననని సంకల్పించబడెను, ప్రవచింపబడెను (మత్తయి 1:21), తమ ప్రజలను రక్షించుటకు వీరిద్దరిని దేవుడు ఎంచుకొనినందున ఆ పనిని వేరే ఇంకొకని ద్వారా జరిగించబడదు (అపొ.కా. 4:12).

విపత్కర సంఘటనలు జరిగిన తరువాత కూడ యిద్దరు సజీవులుగా ప్రత్యక్షమయ్యారు. అనేక సంవత్సరముల తరువాత యోసేపుబ్రతికి యుండుట చూచి అతని సోదరులు విభ్రాంతి నొందారు (ఆదికా 45:3). ప్రకాశ మానమైన వస్త్రములు ధరించిన యిద్దరు మనుష్యులు యేసు సమాధి దగ్గర నిలుచుండి, ఆయన సమాధిని దర్శింపవచ్చిన వారితో "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు. ఆయన లేచియున్నాడు" అని చెప్పిరి (లూకా 24:5-6). " ఆ క్రీస్తుయేసు మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమో 1:10).

ఆపదలలో యున్నవారి యెడల దయచూపుటలో యోసేపు, యేసుకూడ గొప్పమాదిరియై యున్నారు. ఐగుప్తులో సంభవించిన గొప్ప కరువు నుండి ఐగుప్తుదేశమును, ఇశ్రాయేలీయులను కూడ రక్షించు నిమిత్తము దేవుడు యోసేపును గుర్తించెను (ఆదికా 45:6-7). పాపములో బడినశించుచున్న వారి నిమిత్తము యేసు తనప్రాణము నర్పించెను (రోమా 5:8-9). దరిద్రులను ధనవంతులను చేయుటకై ధనవంతుడైన యేసు దరిద్రుడాయెనని పౌలుకూడ తెలియజేసాడు (2 కొరింధీ 8:9). యోసేపు భౌతికావుసరములను తీర్చుటకు విమోచకుడైతే, యేసు నిత్యజీవితమును అనుగ్రహించుట కొరకు మనవిమోచకు డయ్యారు.

యేసు, యోసేపు కూడ తమకు కీడుచేసిన వారిని క్షమించారు. యోసేపు తన సోదరులను ముద్దు పెట్టుకొని వారిని క్షమించాడు (ఆదికా 45:15). సువార్తకు లోబడువారిని యేసుక్షమించారు, క్షమిస్తుయుంటారు. ఆయన వాక్యము విని మారుమనస్సు పొందిన వేలాది ప్రజలపాపములను బాప్తిస్మము ద్వారా ఆయన క్షమించారు, క్షమిస్తారు. (అపొ.కా. 2:38; 22:16 ; అపొ.కా. 10; 8:26) ఈ యిద్దరి గొప్ప లక్షణములను మనము నేడు అనుకరించిన మనకు మేలు!!

- మైకేల్ కింగ్



# మృతుడైన వాడు మాట్లాడుట

## (Dead Man Speaks)

**- Owen D. Olbricht**

చనిపోయినవాడు మాట్లాడునా? బైబిలు ఇద్దరు సోదరులను గూర్చి చెప్పుచున్నది (ఆది కా. 4:2-8), కయీను చేయకూడనిది చేసాడు. హేబెలు మంచిది చేసాడు. హేబేలు పూర్వకాలమందు చనిపోయినను విశ్వాసము ద్వారా నేటికిని మాట్లాడు చున్నాడు. "విశ్వాసమును బట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్టమైన బలిదేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమును బట్టి నీతిమంతుడని సాక్ష్యముపొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసము ద్వారా మాటలాడుచున్నాడు" (హెబ్రీ 11:4).

### హేబెలు యొక్క సాక్ష్యము

దేవుడు మనకేమి చెప్పుచున్నారో వినుము. దేవుని చిత్తప్రకారము చలించుట ద్వారా దేవుడు హేబెలు యొక్క అర్పణలను అంగీకరించెను (ఆదికా 4:4). మరియు అతడు నీతిమంతుడని సాక్ష్యమిచ్చును. హేబెలు యొక్క విశ్వాసము, నోవహు విశ్వాసము ఒకేలాగున్నవి. నోవహు దేవుడ తనికి అజ్ఞాపించినట్లు యావత్తు చేసెను (ఆదికా 6:22; హెబ్రీ 11:7).

మనస్వభావము ప్రాముఖ్యము. అయినను విశ్వాసమునుబట్టి మనం కరెక్టుగా చలించాలని ఆయన కోరుచున్నారు (యాకోబు 2:24).

అర్పణల విషయమై దేవుడు తన చిత్తాన్ని ధర్మశాస్త్రములో తెలియజేసారు. ఆయన హేబెలు అర్పణను ఎందువలన అంగీకరించారో దానిని బట్టి మనం అర్ధము చేసికొనగలము.

దేవుడు పశువులలో తొలిచూలు పిల్లను అర్పణగా కోరియున్నారు. అవి పరిశుద్ధమైనవి, ఆయనకు ప్రతిష్టింప బడినవి (నిర్గమ 18:17; లేవీ 27:26; ద్వితీ 15:19). దేవునికి చెందిన దానిని హేబెలు అర్పించాడు. అవి పాప పరిహారార్థ బలులు కావు.

అర్పించబడే పశువుల యొక్క క్రొవ్వు దహించబడాలని దేవుడు కోరారు. దానిని తినకూడదు (నిర్గమ 29:13; లేవీ 3:3-17; 7:25). హేబెలు అట్లు చేసాడు.

తొలిచూలు పిల్లలను, వాటి క్రొవ్వును అర్పించుటవలన హేబెలు యొక్క క్రియలు అతని నీతి మంతునిగా తీర్చిదిద్దాయి.

ధర్మశాస్త్రము ఇయ్యబడకముందు జంతువులు మాత్రమే బలులుగా చెప్పబడెను. అబ్రాహాము, నోవహు, ఇస్సాకు మొ॥గువారు జంతువులను బలిగా అర్పించారు (ఆదికా 22:7-13). మోషే మందలలోని పశువులను బలిగా కోరాడు (నిర్గమ 10:25-26) యోబు యొక్క మిత్రులు తమక్షమాపణార్థము జంతువులను తెచ్చిన యెడల అతడు వారి నిమిత్తము వాటిని చలి యర్పించునని దేవుడు వారితో చెప్పారు (యోబు 42:7-9)

## కయీను యొక్క సాక్ష్యము

కయీను యొక్క అర్పణలను దేవుడు అంగీకరించలేదు ఏలయనగా ధర్మశాస్త్రము కోరుచున్నట్లు అవి పంటలో ప్రతమ ఫలములుగాని (ఆదికా 4:3), ధర్మశాస్త్రము ఇయ్యబడకముందు అర్పణగా అర్పించబడిన జంతుబలిగాని కాదు (ద్వితీ 18:4; నిర్గమ 34:26).

కయీను తన తమ్ముడైన హేబెలును చంపెను. ఏలయనగా, "తన క్రియలు చెడ్డవియు తనసహోదరుని క్రియులు నీతిగలవియునైయుండెను" (I యోహాను 3:12). దేవుడు ఆజ్ఞాపింపని వేరొకటి చేయుటయు, దేవుడు కోరనిది ఇంకొకటి అర్పించుటయు చేయుటవలన కయీను దుష్కార్యము చేసెను. అందువలన అతడు దుష్టుడయ్యెను (I యోహా 3:8,12). దేవుడతనిని గాని అతని అర్పణలను గాని లక్ష్యపెట్టలేదు. పాపియు, పాపమును వేరు చేయబడదు.

## ఒకే ఒక్కభేదము

కయీను, హేబెలుల అర్పణలలో ఒకే ఒక్క భేదము కాననగును, దేవుడు న్నాడని వారిద్దరు నమ్మారు. ఆయన అర్పణను కోరియున్నారని వారెరుగుదురు. ఆయన మానవ బలిని కోరలేదు. గాని వారికి చెందిన దానిని విలువగల దానిని ఆయన కోరారు. అయితే తేడా యేమంటే, దేవుడు కోరినదానిని హేబెలును, కోరనిదానిని కయీనను అర్పించారు.

## మనకు హేబెలు వర్తమానము

తన అర్పణ ద్వారా, దేవుడు మనలను కోరునట్టిది తప్పక చేయాలని అతడు చెప్పుచున్నాడు. మన స్వంత అభిప్రాయముల మీద, కోరికల మీద నమ్మకమంచక దేవునివాక్యము నందు నమ్మిక కలిగియుండాలి (రోమా 10:17). అట్టివిశ్వాసము దేవుడు ఎంపిక చేసిన దానిని చేయుటలో సంతృప్తి జెందును.

విశ్వాసము ద్వారా దేవుడు కోరిన అర్పణను హేబెలు అర్పించాడు. అతనిమాదిరినే మనం అనుసరించాలని హేబెలు నేడు మనకు చెప్పుచున్నాడు. అట్లుచేస్తే దేవుడు మనలను లక్ష్యపెట్టుదురు.

-ఓవెన్ అల్బ్రిక్ట్

# యేసు నరావతారమెత్తకముందు దేవుడు

## (Jesus as Pre-Incarnate God)

- Louis Rushmore

పరిచయము :

1. యేసు ఈ లోకమున కరుదెంచక ముందు నుండే ఉండియుండెను. ఆయన మానవావతారిగ రాకముందు నుండే దేవుడైయుండెను, అట్లెరుగబడి యుండెను. కన్య మరియ గర్భమున ఉద్భవించక ముందు నుండే ఆయన యుండెను.

2. దైవత్వములోని రెండవమూర్తి ఈ లోకమున కవతరించకముందు యేసుక్రీస్తు పాత్రను కలిగియుండ లేదు. కైసరు ఔగుస్తుకుముందు మెస్సీయ, క్రీస్తు, దేవుని కుమారుడు, అద్వితీయ కుమారుడు అను పదములు లేవు. క్రైస్తవ యుగమునకు ముందు తండ్రి, కుమారుల సంబంధము పెద్దగా నిర్వచింపబడ లేదు గాని యోహాను 1:1లో యోహాను దానిని నిర్వచించాడు. అక్కడ దేవుడు, దేవుని వాక్యము అనే సంబంధము ఉచ్చరింపబడినది. ఈ సంబంధము తండ్రికుమారుల అత్యంత సన్నిహిత సంబంధమును వ్యక్తపరచు చున్నది. ఇద్దరు సర్వ సమానులే, సన్నిహితులే, మహిమాన్వి తులే (Alexander Compbell).

3. తండ్రితోను, పరిశుద్ధాత్మునితోను కలసిచేసిన సృష్టివలన క్రీస్తుయొక్క పూర్వపు ఉనికి ప్రశ్నింపతగని సత్యము (ఆదికా 1:26-27, కొలస్స 1:15-17).

4. యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికి లేఖనములలో కూడ బోధింపబడినది. "యేసుక్రీస్తును గూర్చిన పఠనము ఏదైనా ఆయన 33 సంవత్సరముల భూనివాసమే గాక, ఆయన నిత్య ఉనికి గూర్చికూడ యుండ వలెను. మన రక్షకుడు ఈ లోకమున కవతరించకముందు నిత్య ఉనికి కలిగియున్నారని బైబిలు విపులముగా బోధించుచున్నది" (Jackson).

5. గనుక పూర్వమునుండి యున్న దేవుడైన యేసును కనుగొనాలని ఈ పాఠము మిమ్మును ఆహ్వానించు చున్నది.

ప్రధానాంశము :

1. యేసుక్రీస్తు మొదటి నుండి ఉనికి కలిగియున్న వాడని పాతనిబంధన బోధించుచున్నది.

A. సృష్టిజరిగించుటలో తండ్రితోను, పరిశుద్ధాత్మునితోను కలిసి

దైవత్వములోని రెండవ వ్యక్తి పాలుపొందెను గనుక ఆయన పూర్వమునుండి యున్నవాడు.

1. దేవుడేలోకమును సృజించెను (ఆదికా 1:26–27; రోమా 1:20).
2. ఈలోకమును సృజించుటలో యేసుక్రీస్తు ముఖ్యపాత్రను వహించెను (I కొరింథీ 8:6; ఎఫెసీ 3:9; కొలస్స 1:15–17; యోహాను 1:1–3).

B పాతనిబంధన ప్రవచనములు యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని చాటుచున్నవి. మీకా 5:2లో ఇశ్రాయేలును ఏలబోవువాడు నీలో నుండివచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను'' అని చెప్పబడెను.

1. బేత్లెహేములో యేసు జన్మించునని మీకా ప్రవచించినప్పుడు ఆయన పురాతన కాలము నుండి శాశ్వత కాలము ప్రత్యక్షమగుచుండెనని చెప్పుటలో జాగ్రత్తవహించెను. ఆయన శాశ్వతకాలము ప్రత్యక్షమగుటయేగాక యూదయ బేత్లెహేములో ఒక శిశువుగా జన్మించునని చెప్పబడెను. ఆయన నిత్యత్వమును గూర్చి తెలియ జెప్పుటకు ఈమాటలు వినియోగింప బడెను.
2. పాతక్రొత్తనిబంధన ప్రవచనములను తరచి చూచిన దానియేలు 7:13–14 వచనములలో దేవుడు భూమిమీద నివాసముండుటకు ఏ తెంచిన విధానము గ్రహింపగును. కన్య గర్భము ద్వారా ఆయన ఈ లోకమున కుద్భవించెను (యెషయా 7:14; యోహాను 1:1–3, 14; గలతీ 4:4).
3. యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చిన ప్రవచనములను అపొ. పేతురు ఎత్తిచూపించెను (I పేతురు 1:10–11) ప్రవక్తలలో క్రీస్తుయొక్క ఆత్మ ఉండినందున, వారి కాలములో క్రీస్తు యుండెను. అది క్రీస్తు యొక్క దైవత్వమును రూఢిపరచుచున్నది.

II క్రొత్తనిబంధన లేఖనములు యేసు క్రీస్తు యొక్క పూర్వపుఉనికిని గూర్చి తెలియజేయుచున్నవి :

1. క్రీస్తుతానే తన పూర్వపు ఉనికిని గూర్చి వక్కాణించారు. ఆయన భూ సంబంధమైన ఆరంభము, తత్వము కంటె ఉన్నతుడు. "మీరు క్రిందవారు" అని తరుచు యూదులకు ఆయన ఉద్బోధించారు (యోహాను 8:23). "నేను పైనుండువాడను; మీరు ఈలోకసంబంధులు నేను ఈలోక సంబంధుడనుకాను" (యోహాను 17:16 పోల్చిచూడుము). అందు వలన మనుష్యకుమారుడైన ఆయన "పరలోకము నుండి దిగివచ్చినవాడు" (యోహాను 3:13). అదిఆయన నివాసము. ఇందును బట్టి ఆయన ఈ లోకమునకు రాకముందునుండే యున్నవాడు. ఆయన ఈ పూర్వపు

ఉనికి వివరముగా వక్కాణించబడి నది, "అలాగైతే మనుష్య కుమారుడు మునుపున్న చోటునకు ఎక్కుటమీరు చూచిన యెడల ఏమందురు?" (యోహాను 6:62). ఆయనపూర్వము నుండి మాత్రమే గాక నిత్యత్వము నుండి ఉనికి కలిగియుండెను. గనుక ఆయన ఇట్లు ప్రార్థించారు: "తండ్రీ లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరచుము" (యోహాను 17:5, 24). అందుకే "అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (యోహాను 8:57).

2. ఆయనపరలోక సంబంధినని చెప్పుచు యేసు తాను పైనుండి వచ్చిన వానినని తరుచు ఉద్ఘాటించారు. మరియు ఆయన చనిపోవకముందు తండ్రియొద్ద లోకము పుట్టకమునుపు తనకున్న మహిమను గూర్చి ప్రార్థించారు. "తండ్రీ, లోకము పుట్టకమునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరచుము" (యోహాను 17:5).

3. ఈలోకమును విడిచి తండ్రియొద్దకు తిరిగి వెళ్లుటలో ఆయన తండ్రి యొద్దకు వెళ్లకమునుపు ఈలోకములో యున్నారు. అది వాస్తవము. గనుక తండ్రియొద్ద నుండి ఈ లోకమునకు వచ్చుటలో ఆయన తండ్రితో కూడ పరలోకమందుండెను. యిది క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని నిర్ధారించు చున్నది. ఆయన కన్య మరియకు బేత్లెహేములో జన్మించక ముందు నుండే ఉండియుండెను. ఆయన ఎల్లప్పుడు ఉండెను. (Roy H. Lanier)

B. అపొస్తలుడైన యోహాను యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చియు, నరావతారమెత్తకముందు నుండే ఆయన ఉనికి కలిగియున్నారనియు బోధించెను :

1. క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చి చెప్పునదియోహాను సువార్త ఒక్కటి మాత్రమే యని అనేకులు తలంతురు. "యేసుక్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని గూర్చి తెలియజేయునది యోహాను సువార్తమాత్రమే" యని Winklar అనువాదు చెప్పాడు. "యోహాను సువార్త క్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని బోధించుచున్నది" (Christology).

2. యోహాను Logos అనుగ్రీకు పదమును ప్రత్యేకముగా ఉపయోగించాడు. అది క్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని చెప్పుచున్నది (యోహాను 1:1–3; 14).

3. అపొ. యోహాను యేసుప్రభువు బాప్తిస్మము పొందిన సందర్భములో బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పిన మాటలను రికార్డుచేసెను. అవి యేసు యొక్క పూర్వపు ఉనికిని సూచించు

చున్నవి : "నావెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె ముందటివాడానియు, నేను చెప్పిన వాడు ఈయనే అనియు ఎలుగెత్తి చెప్పెను" (యోహాను 1:15).

బాప్తిస్మ మిచ్చుయోహాను యేసుకంటె ఆరునెలలుముందుగా జన్మించెను గాని యేసు యోహాను కంటె ముందు నుండే యుండెను. ఆయన నిత్య వాక్యమై యుండెను. గనుక యేసుయొక్క నిత్యతత్వమును గూర్చి యోహాను ఇక్కడ వర్ణించెను (Mc Garvey) 4, I యోహాను 1:2లో యోహాను యేసు యొక్క పూర్వపు ఉనికిని ఆయన తదుపరి అవతారమును వక్కాణించాడు. ఆయన నరావతార మెత్తక ముందు తండ్రియొద్ద ఉండెను. నిత్యము ఉండియుండెను.

యేసు ప్రభువు దేవుడు అని చెప్పు ప్రతిలేఖన భాగము దైవత్వములోని మిగతా యిద్దరు మూర్తుల వలెనిత్యుడని తెలియజేయుచున్నది. యేసు శరీరాకారమును ధరించెననగా ఆయన పూర్వపు ఉనికిని, నిత్యతత్వ మును ఉద్ఘాటించుచున్నది. (యోహా 20:28; అపొ.కా. 20:28).

C. అపొ.పౌలు క్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని, పూర్వావతారమును గూర్చి తరుచుబోధించెను.

1. క్రీస్తు శరీరాకారముతో ఈ లోకము నకు రాకముందు భూ సంబంధ ప్రక్రియలో పాల్గొనెనని పౌలు బోధించెను (I కొరింథీ 10:4,9). క్రీస్తు ఇశ్రాయేలీయులను ఆత్మీయ ముగా బండవలె వెంబడించెనని I కొరింథీ 10:9లో చెప్పబడినది. ఇశ్రాయేలీయులను నిజానికి వెంబడించినది బండకాదు గాని క్రీస్తు. అదివారి అరణ్యయాత్రలో వెంబడించిన దేవునిదూత. మన పితరులు ఆయనకు లోబడనొల్లిరి (అపొ.కా. 7:38, 39).పౌలు చెప్పిన బండయేసుక్రీస్తే. బండలోనుండి అరణ్యములోమోషే నీళ్ళు రప్పించగా ఇశ్రాయేలీయులు ఆబండలోని నీళ్ళను నిజముగా త్రాగిరి (నిర్గమ 17:5). అయితే ఇక్కడ అంతకన్నా ఎక్కువ దృశ్యమగుచున్నది. ఆబండ క్రీస్తే. ఆబండ క్రీస్తుయొక్క సారూప్యము కాదు, ఆబండ క్రీస్తే. యిదిక్రీస్తు యొక్క పూర్వపు ఉనికి యొక్క రుజువైయున్నది.

2 కొరింథి 8:9 ని ఆలోచించుము : "మనప్రభువైన యేసు క్రీస్తుకృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రు డాయెను". యేసు ధనవంతునివలె పూర్వము ఉండియుండని యెడల

ఆయన ఎప్పుడు అట్లుండెను? భూమిమీద యున్నప్పుడు మాత్రము కాదు. ఆయన పశువుల పాకలో జన్మించెను, తనదికాని నావలో గలిలయ సముద్రములో సంచరించెను. ఒకనియొద్ద అడిగిపుచ్చుకొనిన ఆహారముతో వేలకొలది జన సమూహములకు ఆహారము నిచ్చెను, ఎరువు తెచ్చుకొనిన గాడిదపై యెరూషలేములో ప్రవేశించెను. వేరొకని మేడగదిలో తన పస్కా నాచరించెను చివరిగా వేరొకని సమాధిలో పాతిపెట్టబడెను. "నక్కలకు బొరియలును, ఆకాశ పక్షులకు నివాసములును కలవుగాని మనుష్య కుమారునికి తల వాల్చుకొనుట కైనను స్థలము లేదు" (లూకా 9:58).

**3. ఫిలిప్పీ 2:5-11** లేఖన భాగము యేసు యొక్క పూర్వపు ఉనికిని గూర్చి, నరావతానమును గూర్చి ప్రత్యక్షముగా చెప్పుచున్నది. ఈ లేఖనభాగములో అపొ.పౌలు యేసు యొక్క పూర్వపు ఉనికిని, నరావతార మును, పట్టాభిషేకమును గూర్చి చెబుతాడు. ఆయన దేవునితో సమానుడు, మనుష్య రూపము దాల్చాడు, అందరికంటె ఉన్నతునిగా హెచ్చింపబడ్డారు. అదే రీతిగా హెబ్రీ లేఖకుడు ఆయన ద్వారా ప్రపంచములు నిర్మించబడెను అనగా ఆయన పూర్వమునుండి యుండెను, పాపములకు శుద్ధీకరణము తానే చేసారు (రోమా 8:3) అనగా నరావతార మెత్తారు మరియు దేవుని కుడి పార్శ్వమును అశీనుడైయున్నారు (హెబ్రీ 1:2,3).

**III యేసుక్రీస్తుకు ఆపాదించబడిన ఇతరక్రియలకు ఆయనపూర్వపు ఉనికికి గల సంబంధము యేమిటి?**

A. యేసుక్రీస్తు ఈ లోకమున కవతరించక ముందు ఎట్టిపాత్ర కలిగియుండెను?

1. యేసు క్రీస్తు సృష్టిక్రియలో పాల్గొనెను (ఆదికా. 1:26-27; యోహాను 1:1-3; హెబ్రీ 1:2-3)

2. యేసుక్రీస్తు ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణించుచుండగా వారితో సంచరించెను ( I కొరింథీ 6:4,9).

ఇశ్రాయేలీయులందరు అరణ్యము గుండా ప్రయాణించుచున్నప్పుడు యేసుక్రీస్తు వారిని ఆత్మీయముగా తన నోటి మాటల ద్వారా సంరక్షించుచు వచ్చెను. (Applebury 183)

B. నరావతారమెత్తిన తరువాత యేసు ఎట్టి పాత్ర కలిగియుండెను?

1. యేసు నశించిన దానిని వెదకి రక్షించుటకు వచ్చెను (లూకా 19:10)

2. దీనిని ఆయన పరిచర్యద్వారా, సిలువమరణము, సమాధి, పునరుత్థానము, ఆరోహణము ద్వారా ఆయన సాధించెను (I కొరింథీ

15:3–4; మార్కు 16:19).

3. యేసు ఈలోక రక్షకుడాయెను (I యోహాను 4:14).

C. యేసు పరమున కారోహణమైన తరువాత ఆయనపాత్రయేమిటి?

1. యేసుక్రీస్తు మధ్యవర్తి, ఉత్తరవాది (I తిమో 2:5; హెబ్రీ 7:25)

2. యేసు మరల వచ్చి రక్షింపబడిన వారిని కొనిపోవును (యోహా 14:3).

3. ఆయన మరల వచ్చునప్పుడు అవిధేయులను శిక్షించును (హెబ్రీ 10:29–30; 2 థెస్స 1:7–9).

4. అన్నికాలములలో యున్న మానవ జాతి కంతటికిని యేసు క్రీస్తు తీర్పు తీర్చును (యోహాను 5:28–29).

ముగింపు :

యేసు ప్రభువు నిత్యత్వమునుండి దేవుడైయుండెను. శరీరావతారియై ననుకూడ ఆయన దేవుని స్వరూపము గలవాడై, దేవునితో యుండెను, దైవసమానుడైయుండెను, దేవుడై యుండెను (ఫిలిప్పీ 2:6; యోహాను 1:1–3). తండ్రితో సమాన మహిమను కలిగియుండెను (యోహాను 17:5), రక్షకునిగా యుండుటకు వీటిని త్యజించెను.

1. క్రీస్తు తన తండ్రియొక్క వర్తమానికునిగా లేకదూతగా, తండ్రిచేత పంపబడెను, పితరులకు ఆయన దర్శనమిచ్చినప్పుడు యెహోవా దూతగా పలుకబడెను.

2. క్రీస్తు ఈలోకమునకు వచ్చినప్పుడు దైవతత్వమును త్యజించి, తన పూర్వపు మహిమను కూడ విడిచి వచ్చెను (యోహాను 17:4–5; 2 కొరింధీ 8:9)

3. లేఖనముల యొక్క పరిరక్షకులును సొత్తుదారులైన యూదులు యేసు యొక్క పూర్వపు ఉనికిని వక్కాణించిరి

4. గనుక మరియు కుమారుడైన యేసుయొక్క దైవత్వాన్ని నిరాకరించు ఏ దృక్పథమైనను లోపభూయిష్టమైనదే.

ఆహ్వానము :

1. యేసు మొదట ఈలోకమునకు వచ్చినప్పుడు "దేవుడు తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" (యోహాను 3:17).

2. అయితే యేసు రెండవసారి వచ్చినప్పుడు ఆయన రక్షింపబడిన వారిని తనతో చేర్చుకొని, నశించిన వారిని శిక్షించును (హెబ్రీ 5:8–9; I థెస్స 4:13–18; 2 థెస్స 1:7–9).

3. యేసు మరల వచ్చినప్పుడు నిన్ను యేమిచేయును? (మార్కు 16:16; I యోహాను 1:9).

– లూయిస్ రష్మోర్

# పూజ్యుడు
## (Reverend)

- P.I. Sabbathi

ఈ లోకములో అధిక సంఖ్యాకులు ఇతరులచే ప్రశంసించబడాలని ఘన పరచబడాలని కాంక్షిస్తుంటారు. అందువలన క్రైస్తవ నాయకులమని ఆరోపించుకొనే కొందరు దర్పముతో కూడిన బిరుదులను (Adulatory Titles) ధరించుకొంటారు; మరి కొన్ని సంస్థలు ఇటువంటి బిరుదులను ఆర్భాటముగా ప్రదానం (Bestow) చేస్తుంటాయి. ఈ క్రైస్తవ బిరుదాంకితులకు దైవాత్మ ప్రేరణతో లిఖించబడిన బైబిలు ఏమి ఉపదేశిస్తున్నది? ఆధ్యాత్మిక విషయాల్లో ఉద్భవించే ప్రశ్నలకు కచ్చితమైన సమాధానం ఇచ్చే అధికారపూర్వకమైన ఏకైక ప్రామాణిక గ్రంథం - బైబిలు. నరుని దైవసమానునిగా చేసి (Deifying) 'రెవరెండ్' Reverend, Right Reverend, Most Reverend, Holy Reverend అనే బిరుదులను గూర్చి పరిశుద్ధ లేఖనాలు ఏమి ఉపదేశిస్తున్నాయో పరిశీలిద్దాం.

'రెవరెండ్' అనే ఆంగ్ల శబ్దం 'Reverendus' అను లేటిన్ పదం నుండి వచ్చింది. "Holy and reverend is His name" (Psalm 111:9) అని ASF, KJV, KJ21, AKJV, WBT, JUB, BRG వంటి ఆంగ్ల తర్జుమాలలో కన్పిస్తుంది. "ఆయన నామము పరిశుద్ధమైనది పూజింప దగినది" (కీర్తన 111:9). తెలుగు బైబిలు అనువాద ప్రకారం - 'రెవరెండ్' అంటే 'పూజింపదగినది' లేక 'పూజనీయుడు అని అర్థం. దీనికి హెబ్రీభాషలో 'యారే అను పదం వాడబడింది; ఈ పదానికి పూజార్హుడు (Worthy of worship), పూజ్యుడు (Deserved to be worshiped), భక్తిభావన కల్గించువాడు (awe-inspiring), భయంకరుడు (fearful, dreadful) అని నిర్వచనం. నరుడెవడును పూజ్యుడుకాడని, ఆరాధనకు అర్హుడుకాదని ప్రతి క్రైస్తవుని యొక్క ప్రగాఢ నమ్మకం. బైబిలు అధికారమునకు లోబడు క్రైస్తవులెవ్వరును ఈ సత్యమును కాదనజాలరు. గాని 'పూజార్హుడు' అనే దైవతుల్యునిగా భావింపజేయు 'రెవరెండ్' అను బిరుదును ధరించుకోడానికి అనేకులు సాహసమెందుకు చేస్తున్నారన్నదే ప్రశ్న! ఏ క్రైస్తవుడైనను ఇతరులచే 'రెవరెండ్' (పూజ్యుడు) అని పిలిపించుకోవటం లేదా సంబోధింటం కూడా శాపగ్రస్తమే!

"నీవు ఇతనితో సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు? అని

పరిశుద్ధుడు అడుగుచున్నాడు" (యెషయా 40:25). అపొస్తలుడైన పేతురు 'రెవరెండ్' అని పిలిపించుకొన్నాడా? అపొస్తలుడైన పౌలు 'రెవరెండ్' వలె ప్రవర్తించాడా? దేవుని దూతలు రెవరెండ్లా? ఈ క్రింది లేఖనాలను గమనించండి: "పేతురు లోపలికి రాగా కొర్నేలి అతనిని ఎదుర్కొని అతని పాదముల మీద పడి నమస్కారము చేసెను. అందుకు పేతురు నీవు లేచి నిలువుము, నేను కూడ నరుడనే అని చెప్పి అతని లేవనెత్తాడు'' (అపొ 10:25,26). "జనసమూహములు పౌలు చేసిన దానిని చూచి, లుకయోనియ భాషలో - దేవతలు మనుష్యరూపము దాల్చి మనయొద్దకు దిగి వచ్చి యున్నారని కేకలువేసి...పౌలు ముఖ్యప్రసంగి యైనందున అతనికి హెర్మే అనియు పేరుపెట్టిరి. పట్టణమునకు ఎదురుగా ఉన్న ద్యుపతి యొక్క పూజారి యెడ్లను పూదండలను ద్వారముల యొద్దకు తీసికొనివచ్చి సమూహముతో కలిసి, బలి అర్పింపవలెనని యుండెను. అపొస్తలులైన బర్నబాయు పౌలును ఈ సంగతి విని, తమ వస్త్రములు చింపుకొని సమూహములోనికి చొరబడి - అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేముకూడా మీ స్వభావమువంటి స్వభావముగల నరులమే. మీరు ఈ వ్యర్థమైనవాటిని విడిచిపెట్టి, ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవుని వైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము'' (అపొ 14:11-15). "యోహానను నేను ఈ సంగతులను వినినవాడను చూచిన వాడను; నేను వినిచూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూత పాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా, అతడు వద్దు సుమీ, నేను నీతోను, ప్రవక్తలైన నీ సహోదరులతోను, ఈ గ్రంథ మందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసుడను; దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను" (ప్రకటన 22:8,9). వారు తమకు తాము బలహీనులవైన జీవులమని ఆరోపించుకొన్నారు; వారికి సాగిలపడబోయిన వారిని నివారించారు. 'సాగిలపడుట' - పూజాభావాన్ని సూచి స్తుంది (నిర్గమ 20:3,4). ఏ నరుడైనను అపొస్తలుడైనను దేవదూతైనను 'పూజనీయుడు' (reverend) కాదు అని పై లేఖనాలు తేటగా బోధిస్తున్నాయి.

"మొర్దెకై వంగకయు నమస్కరింపకయు నుండుట (Bowed not, noreverence) హామాను చూచినప్పుడు బహుగా కోపగించి మొర్దెకై ప్రాణము మాత్రము తీయుట స్వల్పకార్యమని యెంచి, మొర్దెకై యొక్క జనులు ఎవరైనది తెలిసికొని, అహష్వేరోషు యొక్క రాజ్యమందంతట నుండు మొర్దెకై స్వజనులగు యూదుల నందరిని

సంహరించుటకు ఆలోచించెను" (ఎస్తేరు 3:5,6). ఈ హామాను వలెనే నేటి కాలములోని అనేక బోధకులు తమని 'పూజ్యుడు' (రెవరెండ్) అని మర్యాద పూర్వకముగా సంబోధించి ఘనపరచక పోతే మహోగ్రులైపోతారు. "వారు దేవుని యందు ఆసక్తిగలవారని వారిని గూర్చి సాక్ష్యమిచ్చు చున్నాను; అయినను వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు. ఏల యనగా వారు దేవుని నీతి నెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు" (రోమా 10:2,3). ఇది ఎంత భక్తిహీనమైన వైఖరి!

సత్యము కొరకై నిరసనను (expostulation) వ్యక్తపరచే విషయములో మనం - షద్రకు, మేషాకు, అబెద్నగో, దానియేలు, మరియు క్రీస్తును మాదిరిగా తీసుకోవాలి (దానియేలు 3:12). నెబుకద్నెజరు చక్రవర్తితో షద్రకు, మేషాకు అబెద్నగో ఇట్లన్నారు : "రాజా, నీ దేవతలను మేము పూజింప మనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము" (దానియేలు 3:18). దండన విధింపబడిన పిమ్మట, మండుచున్న వేడిమిగల అగ్నిగుండము నుండి ఆ ముగ్గురు తిరిగి వచ్చినపుడు అందరి సమక్షమున నెబుకద్నెజరు దేవుని ఘనపరిచాడు: "షద్రకు, మేషాకు, అబేద్నెగోయను వీరి దేవుడు పూజార్హుడు" (దానియేలు 3:28). "రాజు సముఖము నకు వచ్చి శాసన విషయమును బట్టి రాజా, ముప్పది దినములవరకు నీకు తప్ప మరి ఏ దేవునికైనను మానవుని కైనను ఎవడును ప్రార్థన చేయకూడదు; ఎవడైన చేసినయెడల వాడు సింహముల గుహలో పడద్రోయబడునని నీవు ఆజ్ఞ ఇయ్యలేదా? అని మనవి చేయగా, రాజు - మాదీయుల యొక్కయు పారసీకుల యొక్కయు పద్ధతిప్రకారము ఆ సంగతి స్థిరము; ఎవరును దాని రద్దుపరచ జాలరనెను. అందుకు వారు చెరపట్ట బడిన యూదులలోనున్న ఆ దానియేలు, నిన్నేగాని నీవు పుట్టించిన శాసనమునే గాని లక్ష్యపెట్టక, అనుదినవము ముమ్మారు ప్రార్థనచేయుచు వచ్చుచున్నా డనిరి'' (దానియేలు 6:12,13). తత్ఫలితముగా గుహలో వేయబడిన దానియేలును తీసిన తర్వాత రాజగు దర్యావేషు దేవుని మహిమపరిచాడు : ''నా సముఖమున నియమించిన దేమనగా నా రాజ్యములోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు ఆయన సముఖమున వణకుచుండ వలెను. ఆయనే జీవముగల దేవుడు, ఆయనే యుగయుగములుండువాడు... ఆయన ఆధిపత్యము తుదమట్టున కుండును" (దానియేలు 6:26). "మరల అపవాది మిగుల ఎత్తయిన ఒక కొండ మీదికి ఆయనను తోడుకొనిపోయి, ఈ లోక రాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి - నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన

యెడల వీటినన్నిటినీ నీ కిచ్చెదనని ఆయనతో చెప్పగా, యేసు వానితో - సాతానా, పొమ్ము; ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్న దనెను (మత్తయి 4:8-10). ఈ సంభాషణ యొక్క సారాంశమును బట్టి సాతానుడు కూడ పూజార్హుడు (reverend) కాడు, ఆరాధింపబడుటకు అసలే యోగ్యుడు కాడు.

"యెహోవాను నేను; ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను" (యెషయా 42:8). "యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి" (కీర్తన 29:2). అయితే నేటి మిథ్యాపూజార్హుల (pseudo-reverends), అబద్ధ రెవరెండ్ల (false reverends), సంగతి ఏమిటి? తమకుతామే పూజార్హులుగా ప్రకటించుకొనే ఇటువంటి వారిని గూర్చి లేఖనాలు ఏమని హెచ్చరిస్తున్నాయి? "మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేనే గాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికిపైగా వాడు తన్నుతానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి" (2 థెస్స 2:3,4). వ్యక్తిగత ప్రాధాన్యత ఘనతలకై తీవ్ర వాంఛగల మనస్తత్వం నుండి పుట్టినదే ఈ బిరుదల వ్యవహారం : "ప్రధానత్వము కోరుచున్న దియొత్రెఫే మమ్మును అంగీకరించుటలేదు" (3 యోహాను 1:3). ఈ దైవ వ్యతిరేక ధోరణిని లేఖనాలు ఖండిస్తున్నాయి.

ఈ ఉదాహరణలను గమనించండి: "అతడు తన రాజధానియగు బబులోనులోని నగరునందు సంచరించుచుండగా, రాజు - బబులోనను ఈ మహా విశాల పట్టణము నా బలాధికారమును నా ప్రభావఘనతను కనపరచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా అని తనలో తాననుకొనెను. రాజు నోట ఈ మాట యుండగా ఆకాశమునుండి యొక శబ్దము వచ్చెను, ఏదనగా రాజగు నెబుకద్నెజరూ, యిదే నీకు ప్రకటన నీ రాజ్యము నీయొద్దనుండి తొలగిపోయెను. తమయొద్ద నుండి మనుష్యులు నిన్ను తరిమెదరు; నీవు అడవి జంతువుల మధ్య నివాసము చేయుచు పశువులవలె గడ్డి మేసెదవు; సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపై అధికారి యైయుండి, తానెవనికి దాని అనుగ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్రహించునని నీవు తెలిసికొనువరకు ఏడు కాలములు నీకీలాగు జరుగునని చెప్పెను. ఆ గడియలోనే ఆలాగున

నెబుకద్నెజరునకు సంభవించెను; మానవులలో నుండి అతని తరిమిరి, అతడు పశువులవలె గడ్డిమేసెను, ఆకాశపు మంచు అతని దేహమును తడపగా అతని తలవెంట్రుకలు పక్షిరాజు రెక్కల ఈకెలవంటివియు అతని గోళ్ళు పక్షుల గోళ్లవంటివియు నాయెను" (దానియేలు 4:28-33). హృదయ మందు గర్వించిన చక్రవర్తికే ఇట్లయితే దైవనమానునిగా 'రెవరెండ్' అని పిలిపించుకొను వారి గతి ఏమౌతుంది?

"బెల్షస్సరూ, అతని కుమారుడవగు నీవు ఈ సంగతియంతయు ఎరిగి యుండియు, నీ మనస్సును అణచు కొనక, పరలోకమందున్న ప్రభువు మీద నిన్ను నీవే హెచ్చించుకొంటివి... నీ ప్రాణమును నీ సకల మార్గములును నీ దేవుని వశమున ఉన్నవో ఆయనను నీవు ఘనపరచలేదు.... ఆ రాత్రియందే కల్దీయుల రాజగు బెల్షస్సరు హతు డాయెను" (దానియేలు 5:22-30). దేవుని ఘనపరచుట ప్రతి మానవుని కర్తవ్యం.

"అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు ధూపపీఠము మీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవామీద ద్రోహము చేయుగా యాజకుడైన అజర్యాయు అతనితోకూడ ధైర్యవంతులైన యెహోవా యాజకులు ఎనుబది మందియు అతని వెంబడి లోపలికి పోయిరి. వారు రాజైన ఉజ్జియాను ఎదిరించి ఉజ్జియా, యెహోవాకు ధూపము వేయుట ధూపము వేయుటకై ప్రతిష్ఠింపబడిన అహరోను సంతతివారైన యాజకుల పనియేగాని నీ పనికాదు; పరిశుద్ధ స్థలములో నుండి బయటికి పొమ్ము, నీవు ద్రోహము చేసియున్నావు, దేవుడైన యెహోవా సన్నిధిని ఇది నీకు ఘనత కలుగజేయదని చెప్పగా ఉజ్జియా ధూపము వేయుటకు ధూపార్తిని చేత పట్టుకొని రౌద్రుడై, యాజకుల మీద కోపము చూపెను. యెహోవా మందిరములో ధూపపీఠము ప్రక్కనతడు ఉండగా యాజకులు చూచుచునే యున్న ప్పుడు అతని నొసట కుష్ఠరోగము పుట్టెను" (2 దిన 26:16-19). దేవునిపై తిరుగుబాటు ఘనత కలుగజేయలేదు. పైగా ఉజ్జియా శిక్షింపబడినాడు.

ఒక వ్యక్తి యొక్క గొప్పతన్నాన్ని మితిమీరి పొగడినా స్తుతించినా అతడు అత్యధికముగా అతిశయించి అహం కారిగా మారే అవకాశముంది: "నియమింపబడిన దినమందు హేరోదు రాజవస్త్రములు ధరించుకొని న్యాయ పీఠము మీద కూర్చుండి వారి యెదుట ఉపన్యాసము చేయగా, జనులు - ఇది దైవస్వరమే కాని మానవస్వరము కాదని కేకలువేసిరి. అతడు దేవుని మహిమపరచ నందున వెంటనే ప్రభువు దూత అతని

మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను" (అపొ 12:21-23). దేవుడు తమకు అనుగ్రహించిన ఔన్నత్యమును బట్టి దేవుని మహిమపరచనందున నెబుకద్నెజరు, బెల్షస్సరు, ఉజ్జియా, మరియు హేరోదు తక్షణమే శిక్షకు పాత్రులయ్యారు.

"మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి" (1 కొరింథి 10:31). "నీవు నరుని శ్రద్ధతో పట్టించుకొనుటకు వాడేపాటివాడు?" (కీర్తన 8:4). మనుష్యులను అమితముగా ప్రశంసించే అలవాటును మానకోవాలి. స్తుతికరమైన బిరుదులను (eulogistic titles) ప్రదానంచేయటాన్ని, కొందరిని ప్రత్యేక హోదాగల వారిగా అభిషేకించ టాన్ని (annoint) ప్రతిఘటించాలి అని ఎలీహు హెచ్చరిస్తున్నాడు: "మీరు దయచేసి వినుడి నేను ఎవరి యెడలను పక్షపాతినై యుండను. నేను ఎవరికిని ముఖస్తుతికై బిరుదులు పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేతకాదు. అట్లు చేసినయెడల నన్ను సృజించినవాడు నన్ను శీఘ్రముగా నిర్మూలము చేయును" (యోబు 32:21,22) సత్యానికి దైవభక్తికి తావియ్యక అనుచిత ప్రశంకు ఆత్మస్తుతికి అహాన్ని తృప్తిపరచే విధంగా ఆడంబరాలకు పోరాదు.

క్రీస్తు భూమి మీదు జీవిస్తున్న కాలములో "మంచివాడు" అని పిలిపించుకోటానికి కూడా ఆయన ఇష్టపడలేదు: "అందుకు యేసు – నేను సత్పురుషుడనని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు" (లూకా 18:19). "మీలో అలాగుండ కూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను" (మత్తయి 20:26,27). "మీలో అందరికంటె గొప్పవాడు మీకు పరిచారకుడై యుండవలెను. తన్నుతాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" (మత్తయి 23:11,12). ఈ ఆజ్ఞల సారాంశం – క్రైస్తవులు దర్పంతో ప్రవర్తించటాన్ని ఖండిస్తున్నాయి; మానవుడు 'పూజార్హుడు' కాడని ఉద్ఘాటిస్తున్నాయి; నరుని దేవునితో సమానునిగాజేసే అన్ని బిరుదులను నిషేధిస్తున్నాయి. గనుక 'రెవరెండ్' అను బిరుదును నీవు ధరించు కొన్నట్లయితే తక్షణమే దాన్ని త్యజించు; అది దేవునికి చెందినది. నీవు కేవలం మానవమాత్రుడవు, పూజనీయుడవు కాదు!

కొన్ని క్రైస్తవశాఖలు తమ సభ్యులను విశిష్టులు /యాజకవర్గం (clergy), సామాన్యవర్గం (laity) అని రెండుగా విభజించే బోధ క్రొత్త నిబంధనకు అజ్ఞాతమైనది; ఇదొక వింతైన ఆచారం. అబద్ధ సిద్ధాంతం,

క్రైస్తవులందరు సమానులు అని అనేక లేఖనాలు బోధిస్తున్నాయి. క్రొత్త నిబంధనలో క్రైస్తవునికి ఉన్న కొన్ని పర్యాయపదాలు :

1 శిష్యులు (మత్తయి 28:19; అపొ 6:7),

2 విశ్వాసులు (అపొ 5:14; 2 కొరింథీ 6:15),

3. యాజకులు (1 పేతురు 2:5,9; ప్రకటన 1:6; 5:10, 20:6),

4. పరిశుద్ధులు (రోమా 1:7),

5. స్నేహితులు (యోహాను 15:14, 15; ఫిలోమోను 1:1),

6. సైనికులు (2 తిమోతి 2:3),

7. ప్రభువును పోలి నడుచుకొనువారు (1 థెస్స 1:6; 1పేతురు 3:13),

8. విజేతలు (రోమా 8:37),

9. దేవుని పిల్లలు (గలతీ 3:26),

10 కుమారులు, కుమార్తెలు (2 కొరింథీ 6:18),

11. దేవుని జనులు(1 తిమోతి 6:11),

12, సోదరులు సోదరీలు (1 తిమోతి 5:1),

13. పరిశుద్ధ సోదరులు సోదరీలు (హెబ్రీ 3:1),

14, పరలోకపు పిలుపులో పాలివారు (హెబ్రీ 3:1),

15. దేవస్వభావమందు పాలివారు (2 పేతురు 1:4).

16. దేవుని తోటిపనివారు (1 కొరింథీ 3:9).

17. క్రీస్తు దాసులు (ఎఫెసీ 6:6).

18. పరదేశులు, యాత్రికులు (హెబ్రీ 11:13; 1 పేతురు 1:1, 2:11).

19. దేవుని ఆలయం, జీవంగల దేవుని ఆలయం

(1కొరింథీ 3:16, 17; 2 కొరింథీ 6:16).

క్రైస్తవులు తమ విశ్వాసములోను ఆలోచనలోను వాక్కులోను ప్రవర్తనలోను ప్రభావములోను పరిశుద్ధత కల్గిఉండాలి; 'పరిశుద్ధుడు' (saint) అనేది ఒక బిరుదుకాదు. అట్లనే ప్రతి క్రైస్తవుడు యాజకుడే (priest) అని లేఖనాలు బోధిస్తున్నాయి; ఇది కొందరు క్రైస్తవులకు యాజకవర్గమునకు మాత్రమే వర్తించు బిరుదుకాదు. దేవుడు అనుగ్రహించిన పదజాలం మానవులకు తృప్తినిచ్చుట లేదు. 'క్రైస్తవుడు' అను పదానికి వెనుకగాని ముందుగాని ఇంకేమియు తగిలించుకొనే అవసరం లేదు. 1 పేతురు 4:16 ఇట్లు అజ్ఞాపిస్తున్నది: "ఎవడైనను క్రైస్తవుడై నందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచ వలెను."నీవు క్రైస్తవునిగా మాత్రమే ఉండు; దాని కంటే ఎక్కువ అవసరం లేదు, తక్కువ కూడా కాదు, ఇంక ఏదికాదు!

-పి.ఐ. సబ్బతి